మహిళ... (ad)
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ : fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

17-1-2023 మంగళవారం సంపుటి : 28 సంచిక : 347, పేజీలు : 10+4 వెల : 6.50


వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించిన ప్రధాని 3లో

నేపాల్ విమాన ప్రమాదంలో 72 మంది సజీవదహనం 5లో



పండుగదీప కాంతుల్లో మెరిసిపోతున్న కొత్త సచివాలయ భవనం

# వచ్చే 17న ముహూర్తం

## సిఎం కెసిఆర్ పుట్టిన రోజున సచివాలయ కొత్త భవనం ప్రారంభం

### తుదిమెరుగులు దిద్దుకుంటున్న నూతన భవనం

**హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త:** తెలంగాణ సచివాలయ నూతన భవన ప్రారంభం తేదీ ఖరారైంది. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పుట్టిన రోజు ఫిబ్రవరి 17వ తేదీన సచివాలయ నూతన భవనానికి ప్రారంభోత్సవం చేయనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. దీంతో నూతన భవన నిర్మాణానికి సంబంధించి తుదిమెరుగులు దిద్దే కార్యక్రమం జరుగుతోంది. సచివాలయ ప్రాంగణం మొత్తం విస్తీర్ణం 26.98 ఎకరాలు కాగా, వాస్తు దోషాల కారణంగా దీర్ఘ చతురస్రాకారంలో 20 ఎకరాల్లో భవన నిర్మాణాన్ని చేపట్టారు. మొత్తం 9 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంతో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టేలా సచివాలయ నూతన భవన నిర్మాణం పనులు దాదాపు పూర్తి కావచ్చాయి. ఈ భవన నిర్మాణం పనులు 2020 జనవరి 4వ తేదీన ప్రారంభమయ్యాయి. ఈ భవన నిర్మాణం కోసం తొలుత 400 కోట్ల రూపాయల మేర వ్యయం అవుతుందని అంచనాలు వేయగా, తదుపరి దాన్ని 617 కోట్ల రూపాయలకు సవరించారు. భవనంలో ధారాళంగా వెలుతురు, గాలి వచ్చేలా విశాలమైన కారిడార్లతో నిర్మించారు. ముఖ్యమంత్రి కోసం ప్రత్యేక లిఫ్టు ఉండనుంది. భద్రతాపరమైన ఇబ్బందులు లేకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు, ఉన్నతాధికారులు, ఉద్యోగులు, సందర్శకులు ఇలా ఎవరికి వారికే వేర్వేరు ప్రవేశ ద్వారాలను ఏర్పాటు చేశారు. అలాగే వీరందరికీ వాహనాల కోసం లోపల 2.45 ఎకరాల్లో పార్కింగ్ వసతి కల్పిస్తున్నారు. భవనం వెలుపల హెలిప్యాడ్, విశాలమైన పచ్చిక బయళ్లు, ఫౌంటేన్లు ఏర్పాటు చేస్తున్నారు. గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు, 6 అంతస్తుల్లో సచివాలయ భవనాన్ని నిర్మించారు. దీని విస్తీర్ణం 7.88 లక్షల చదరపు అడుగులు. మధ్యలో భవనం పైన ఐదు అంతస్తుల మేర భారీ గుమ్మటాలతో కూడిన సెంట్రల్ టవర్స్ నిర్మిస్తున్నారు. అతిథుల కోసం నిర్మిస్తున్న ఈ పోర్టికో టవర్స్‌ను ఆర్నమెంటల్ డోమ్స్, కార్వింగ్స్‌తో ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నారు. భవనంపై మొత్తం 34 గుమ్మటాలు ఏర్పాటు చేశారు. తూర్పు, పశ్చిమ దిశల్లో భవనం మధ్యలో జాతీయ చిహ్నాలతో కూడి రెండు అతి పెద్ద గుమ్మటాలును ఉంచారు. 18 అడుగుల ఎత్తు, 5 టన్నుల బరువుతో కూడిన కాంస్య చిహ్నాలను ప్రత్యేకంగా తయారుచేయించారు. భవనం మధ్యలో భారీ పౌంటేయిన్‌ను ఏర్పాటు చేస్తున్నారు.

# 1% చేతిలో 40% సంపద

**50% చేతిలో 3 % మాత్రమే**

**కరోనా కాలంలో 121 శాతం పెరిగిన బిలియనీర్ల సంపద**

**ఆక్స్‌ఫామ్ ఇంటర్నేషనల్ నివేదిక**

**దావోస్, జనవరి 16:** భారత్‌లోని మొత్తం సంపదలో 40 శాతం కేవలం ఒక్కశాతం ధన వంతుల దగ్గరే ఉన్నదని ప్రముఖ హక్కుల సంస్థ ఆక్స్‌ఫామ్ ఇంటర్నేషనల్ వెల్లడించింది. అట్టడుగున ఉన్న 50 శాతం జనాభా వద్ద కేవలం 3 శాతం సంపద మాత్రమే ఉన్నదని పేర్కొంది. ఆక్స్‌ఫామ్ ఇంటర్నేషనల్‌లో సర్వైవల్ ఆఫ్ ది రిచెస్ట్ పేరుతో భారత్‌లోని ఆర్థిక అసమానతలపై సోమవారం ఈ నివేదికను విడుదల చేసింది. దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక వార్షిక సమావేశం సందర్భంగా ఆక్స్‌ఫామ్ ఈ నివేదికను వెల్లడించింది. భారత్‌లోని మొదటి 10మంది బిలియనీర్లపై 5 శాతం లేదా 100మందిపై 2.5 శాతం చొప్పున పన్ను విధిస్తే..బడి మానేసిన పిల్లలను తిరిగి పాఠశాలలకు తీసుకురావడానికి అవసరమైన డబ్బు ≫2





# 8వ నిజాం మీర్ బర్కత్ అలీఖాన్ కన్నుమూత

**హైదరాబాద్ (చార్మినార్), జనవరి 16 ప్రభాతవార్త:** హైదరాబాద్ సంస్థానం చివరి నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ బహదూర్ మనుమడు ఆజమ్ జా దుర్రె షెహవార్ వారి దంపతులు కుమారుడు నవాబ్ మీర్ బర్కత్ అలీఖాన్ వాలాషన్ ముకర్రం జా బహదూర్ టర్కీలోని ఇస్తాంబుల్‌లో జనవరి 14వ తేదీ రాత్రి 10.30 గంటల సమయంలో మరణించారు. నవాబ్ ముకర్రంజా బహదూర్ మృతి పట్ల పలువురు ప్రముఖులు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.ఆయన మరణ వార్త తెలియగానే జంట నగరాలలో విషాద ఛాయలు అలుము ఎనిమిదివ నిజాం మీర్ బర్కత్ అలీఖాన్ వాలాషన్ ముకర్రం జా బహదూర్1933లో జన్మించారు.1971 వరకు ప్రిన్స్ఆఫ్ హైదరాబాద్‌గా ఉన్న ముకర్రం జా బహదూర్ లండన్,డెహ్రాడూన్ ప్రాంతాలలో చదువుకున్నారు. హైదరాబాద్ ఏడవ,చివరి నిజాం మీర్ ≫2

# 'మహాసభ'కు రెడీ

**నేటి రాత్రికి రానున్న ముగ్గురు సిఎంలు**

**జాతీయస్థాయి వామపక్ష నేతలు రాక**

రేపటి ఖమ్మం సభ చరిత్రాత్మకం: మంత్రి హరీష్

100 ఎకరాల్లో 5 లక్షల మందికి ఏర్పాట్లు

యాదాద్రి దర్శనానంతరం ఖమ్మం చేరుకోనున్న నేతలు

ఖమ్మం కలెక్టరేట్ నుండే 'కంటి వెలుగు' ప్రారంభం




సోమవారం ఖమ్మంలో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి హరీష్ రావు

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం:** ఖమ్మం వేదికగా జరుగబోతున్న భారతీయ రాష్ట్ర సమితి తొలి బహిరంగ సభ చారిత్రాత్మకమైనదని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. దేశ రాజకీయాల్లో బీఆర్‌ఎస్ కీలక పాత్ర పోషించడానికి ఖమ్మంసభశంఖారావం అవుతుందని అభిప్రాయపడ్డారు. ఖమ్మంలో ఈ నెల 18న జరుగనున్న బీఆర్‌ఎస్ బహిరంగ సభ ఏర్పాట్ల వివరాలను సోమవారం మంత్రి హరీశ్‌రావు మీడియాకు వివరించారు. దేశ రాజకీయాలను ప్రభావితం చేయనున్న ఈ సభకు కేసీఆర్‌తో పాటు నాలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉత్తరప్రదేశ్ మాజీ సీఎం అఖిలేష్, సీపీఐ జాతీయ కార్యదర్శి డి రాజా, సీపీఎం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శులు తమ్మినేని వీరభద్రం, కూనంనేని సాంబశివరావులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ సభకు ఖమ్మం జిల్లాతో పాటు,వంద కిలోమీటర్ల పరిధిలో ఉన్న డోర్నకల్, మహబూబాబాద్, పాలకుర్తి, సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల నుంచి కూడా ప్రజలు తరలిరానున్నారని హరీశ్‌రావు వివరించారు. జన సమీకరణ కోసం నియోజకవర్గాల ఇన్‌చార్జిలను నియమించినట్లు తెలిపారు.18నజరుగనున్న భారీ బహిరంగ సభకు వంద ఎకరాల స్థలంలో ఏర్పాటు చేస్తున్నామని, 448 ఎకరాల్లో 20 పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేశామన్నారు. వెయ్యి మంది వాలంటీర్లు సభలో అందుబాటులో ఉంటారని తెలిపారు. సభకు ఐదు లక్షల మంది పైగా ప్రజలు హాజరుకానున్నారని, ఒక్క ఖమ్మం జిల్లా నుంచే 3లక్షలకు పైగా వస్తారని అంచనా వేస్తున్నామని సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల నుంచి పాలకుర్తి నుంచి అధిక సంఖ్యలో ప్రజలు తరలిరానున్నారని అన్నారు. సభకు వచ్చేందుకు ప్రజల నుంచి అపూర్వ స్పందన వస్తుందని కానీ వాహనాలు దొకరడం లేదని అన్నారు. పక్క రాష్ట్రాల నుంచి వాహనాలు తెప్పిస్తున్నామని తెలిపారు.ముఖ్యమంత్రులు, జాతీయ నేతలు 17న రాత్రికే హైదరాబాద్ చేరుకుంటారని, 18న ఉదయం ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్‌తో ముగ్గురు ముఖ్యమంత్రులు, జాతీయ నేతలు చర్చలు జరుపుతారన్నారు. అనంతరం యాదాద్రి దర్శనం చేసుకుని రెండు హెలికాప్టర్లలో ఖమ్మం చేరుకుంటారని తెలిపారు. నూతన కలెక్టరేట్ ప్రారంభం తర్వాత ఖమ్మం కలెక్టరేట్‌లో రెండవ విడత కంటి వెలుగు ప్రారంభిస్తారన్నారు. సభ మధ్యాహ్నం ≫2

# ముగ్గురిని చంపి.. తాను ఆత్మహత్యకు పాల్పడి..

**హైదరాబాద్ (తార్నాక), జనవరి 16 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ తార్నాకలో ధారుణం చోటు చేసుకుంది. కుటుంబ కలహాలతో కార్ల డిజైనర్ బ్యాంక్‌లో పనిచేసే తనభార్య, కూతురు, తల్లిని ధారుణంగా హత్యచేసి తాను ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషాదకర సంఘటన ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం జరిగింది. ఇన్స్‌పెక్టర్ ఎల్. రమేష్ నాయక్ కథనం ప్రకారం... చైన్నైకి చెందిన బీఎండబ్ల్యూ కారు షోరంలో డిజైన్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న వివిన్ ప్రతాప్ (40), ≫7



# ఈత సరదాకు నలుగురు బలి

**కోటపల్లి ప్రాజెక్టు వద్ద విషాదం**

మంత్రి సబితారెడ్డిదిగ్భ్రాంతి

**వికారాబాద్, జనవరి 16, ప్రభాతవార్త:** ఈత సరదా నలుగురి యువకుల ప్రాణాలను బలితీసుకుంది. కోటపల్లి ప్రాజెక్టులో ఈత కొట్టేందుకు యువకులు సరదా పడగా, అందులో ఇద్దరికి ఈత రాకపోవడంతో నీటమునిగారు. వారిని కాపాడే ప్రయత్నంలో మరో ఇద్దరు సైతం నీటిలో మునిగి మృతిచెందారు. ఈ సంఘటన వికారాబాద్ జిల్లా కోటపల్లి ప్రాజెక్టు వద్ద సోమవారం చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు, మృతుల కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. వికారాబాద్ జిల్లా పూడూరు మండలం మన్నెగూడ గ్రామానికి చెందిన బి.లోకేష్ (28), బి.జగదీష్(24), ≫2

# 9 రాష్ట్రాలపై బిజెపి గురి

**ఈ సంవత్సరం విజయాలే కీలకం**

**బలహీనంగా ఉన్న బూత్‌లపై ప్రత్యేక దృష్టి**

**బిజెపి జాతీయ కార్యవర్గ సమావేశాల్లో పార్టీ చీఫ్ నడ్డా**

**ప్రధాని మోడీ, పలువురు సిఎంలు, 350 మంది ప్రతినిధులు హాజరు**



బిజెపి జాతీయ కార్యవర్గ సమావేశాల్లో ప్రతినిధులకు అభివాదం చేస్తున్న నడ్డా

**న్యూఢిల్లీ, జనవరి 16:** దేశ రాజధాని ఢిల్లీలో బిజెపికార్యవర్గ సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. జెపి నడ్డా అధ్యక్షతన జరుగుతున్న సమావేశాలకు బిజెపి పాలిత 12 రాష్ట్రాల ముఖ్యమంత్రులతోపాటు, హోంమంత్రి అమిత్‌షా, రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌సహా 35మంది కేంద్ర మంత్రులు, 350మంది పార్టీ ప్రతినిధులు హాజరయ్యారు. ప్రధాని నరేంద్రమోడీ ఢిల్లీలో మెగా రోడ్‌షో నిర్వహించిన అనంతరం సమావేశాలకు హాజరయ్యారు. రోడ్‌షోలో బిజెపి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సమావేశంలో ప్రారంభోపన్యాసం చేసిన జెపి నడ్డా 2023 సంవత్సరం తమ పార్టీకి ఎంతో కీలకమన్నారు. ఈ ఏడాది జరగబోయే 9 రాష్ట్రాల ఎన్నికల్లో విజయఢంకా మ్రోగించాలని బిజెపి కార్యవర్గానికి ఆయన పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఎక్కడ బిజెపి ప్రభుత్వం లేదో అక్కడ ప్రజల హృదయాలను గెలుచుకునేలా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. బిజెపి ఇప్పటివరకూ 1,30,000 పోలింగ్ బూతులకు చేరుకున్నదని, బలహీనంగా ఉన్న 72 వేల పోలింగ్ బూతులపై దృష్టి సారించాలన్నారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన ప్రచారం వ్యూహంపైనా జెపి నడ్డా తన ప్రసంగంలో ప్రస్తావించారు. ప్రధాని మోడీ నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజల మధ్య విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన సూచించారు. ప్రధాని మోడీ హయాంలో దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం కోసం చేపట్టిన చర్యల వల్లే ప్రపంచంలో ఐదో ఆర్థిక వ్యవస్థగా భారత్ అభివృద్ధి చెందిందని నడ్డా గుర్తు చేశారు. మొబైల్ ఫోన్ల తయారీలో మనం రెండవ అతిపెద్ద దేశంగా అవతరించామని నడ్డా అన్నారు. ఆ తర్వాత ≫2



వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సదస్సులో మంత్రి కెటిఆర్

# రాష్ట్రానికి మరో ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ సంస్థ

**వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌లో తెలంగాణకు తొలి రోజే కీలక విజయం**

**దావోస్‌లో తెలంగాణ ప్రభుత్వంతో ప్రపంచ ఆర్థిక వేదిక ఒప్పందం**

**నాలుగో పారిశ్రామిక విప్లవానికి సంబంధించిన కేంద్రం హైదరాబాద్‌లో**

**హెల్త్‌కేర్, లైఫ్ సైన్సెస్ రంగాలపై ప్రధాన దృష్టి పెట్టనున్న కేంద్రం**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి16:** రాష్ట్రానికి మరో ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ సంస్థ రానుంది. వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్(ప్రపంచ ఆర్థిక వేదిక) వార్షిక సదస్సులో తొలిరోజే తెలంగాణకు కీలక విజయం లభించింది. ఇప్పటికే పలు పలు అంతర్జాతీయ సంస్థలక కేంద్రంగా విలసిల్లుతున్న హైదరాబాద్ నగరానికి మరో అంతర్జాతీయ సంస్థ వచ్చేందుకుమార్గం సుగమమైంది. వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌కు చెందిన సీ ఫర్ ఐఆర్(సెంటర్ ఫర్ ఫోర్త్ ఇండస్ట్రియల్ రివల్యూషన్)కు చెందిన సెంటర్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయనున్నారు. దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో దీనికి సంబంధించి ఒప్పందంపై వరల్డ్ ఎకనామిక్ పోరమ్ మేనేజింగ్ డైరెక్టర్ జెరేమీ జర్గన్స్, తెలంగాణ ప్రభుత్వ లైఫ్ సెన్సెస్ ఫౌండేషన్ సీఈవో శక్తి నాగప్పన్‌లు ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు,ఐటీ శాఖ ముఖ్యకార్యదర్శి జయేశ్ రంజన్, వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ అధ్యక్షుడు బోర్గ్ బ్రెండేతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు. జీవ శాస్త్రాలు(లైఫ్ సైన్సెస్),ఆరోగ్య సంరక్షణ అంశాలపై ఈ కేంద్రం అధ్యయనం చేస్తుంది. భారత దేశంలో సీ ఫర్ ఐఆర్ విభాగాన్ని ఏర్పాటు చేయడం ఇదేతొలిసారి. ప్రస్తుతం అమెరికా,బ్రిటన్ దేశాల్లో ఇలాంటి కేంద్రాలు ఉన్నాయి. ≫7

# 2 రోజుల్లో టీచర్ల బదలీలు, పదోన్నతులు

**ఉపాధ్యాయ సంఘాలతో మంత్రులు హరీష్ రావు, సబితా చర్చలు**

**9266 మందికి పదోన్నతులు**

**హర్షం ప్రకటించిన సంఘాలు**

**హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల అధ్వర్యంలో కొనసాగుతున్న పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం సంక్రాంతి కానుకను ప్రకటించింది. త్వరలోనే వారికి పదోన్నతులు, బదలీలు చేపట్టాలని నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను రెండు, మూడురోజుల్లో జారీ చేయనున్నట్టు ఉపాధ్యాయ సంఘాలతో మంత్రులు నిర్వహించిన సమావేశం అనంతరం విద్యా శాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి మీడియాకు తెలిపారు. రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు గత 7 సంవత్సరాలుగా పదోన్నతులు లేకపోవడం.. 5 సంవత్సరాలుగా బదలీలు లేకపోవడంతో ఉపాధ్యాయులు పదోన్నతులు, బదలీల కోసం ఎదురు చూస్తున్నారు. ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల కోసం వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, విద్యా శాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డిలు ఆదివారం ఉపాధ్యాయ సంఘాల నేతలతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో పీఆర్‌టీయూ టీఎస్, ఎస్‌టీయూ టీఎస్, టీఎస్ యూటీఎఫ్ నాయకత్వంలో కొనసాగుతున్న ఉపాధ్యాయ జేఏసీ నేతలతో మంత్రులు సమావేశం నిర్వహించారు. టీటీజేఏసీ, యూఎస్‌పీసీ, జాక్టో జేపసీ నేతలతో మంత్రులు సమావేశం నిర్వహించారు. టీటీజేఏసీ ప్రతినిధులు రాజభాను, రాజ గంగారెడ్డి, అబ్దుల్లా, రాఘవరెడ్డి, షకీల్ అహ్మద్, యూఎస్‌పీసీ తరపున చావ రవి, జంగయ్య, వై అశోక్ కుమార్, ఎం రవీందర్, ఎన్ యాదగిరి, ఎన్ హరికిషన్, బి కొండయ్య, లక్ష్మారెడ్డి, మాణిక్‌రెడ్డి, జాక్టో తరపున జి సదానందం గౌడ్, పర్వత రెడ్డి, చక్రవర్తుల శ్రీనివాస్, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ≫7



మంత్రులు హరీష్‌రావు, సబితలకు వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయ సంఘ నేతలు

మేడ్చల్ కలెక్టరేట్‌లో ఓ గిరిజన రైతు ఆత్మహత్యాయత్నం 7లో



న్యూఢిల్లీలో సోమవారం జరిగిన ఆందోళనలో ప్లకార్డును ప్రదర్శిస్తున్న ఢిల్లీ సీఎం కేజ్రీవాల్

# 8వ నిజాం మీర్ బర్కత్ అలీఖాన్ కన్నుమూత

ఉస్మాన్ అలీ ఖాన్ 1954వ సంవత్సరం జూన్ నెల 14వ తేదీన మనుమడు ప్రిన్స్ ముకర్రం జాను తన వారసుడిగా ప్రకటించారు. 1954 నుంచి 1971 వరకు ముకర్రం జా హైదరాబాద్‌కు ఎనిమిదవ రాజుగా గుర్తింపు పొందారు. కాగా 1971లో అప్పటి కేంద్ర ప్రభుత్వం దేశంలోని అన్ని సంస్థానాలను రద్దు చేసిన విషయం విదితమే. కాగా టర్కీ నుంచి జనవరి నెల 17వ తేదీన ముకర్రం జా బహదూర్ పార్థివ దేహాన్ని హైదరాబాద్ నగరానికి కుటుంబ సభ్యులు తీసుకురానున్నారు. ప్రజల సందర్శనార్థం ముకర్రం జా భౌతిక కాయాన్ని దార్పురాజ్ సమీపంలోని చారిత్రక చౌమహల్లా ప్యాలెస్‌లో ఉంచనున్నారు. 18వ తేదీన మక్కా మసీదు ఆవరణలో ఉన్న ఆసఫ్ జాహి సమాధుల వద్ద ముకర్రం జా బహదూర్ కోరిక మేరకు తండ్రి సమాధి ప్రక్కనే ముకర్రం జా పార్థివ దేహాన్ని ఖననం చేయనున్నారు. చివరి నిజాం ము కర్రం జా బహదూర్ కుటుంబ సభ్యులు, నిజాం ట్రస్ట్ ప్రతినిధులు కలిసి ముకర్రం జా అంత్యక్రియలు ఏర్పాట్లపై సోమవారం మధ్యాహ్నం చౌమహల్లా ప్యాలెస్‌లో సమా వేశమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు ఎకె ఖాన్, దక్షిణ మండలం డిసిపి సాయి చైతన్యతో పాటు పలువురు పోలీస్ అధికారులు చారిత్రక చౌమహల్లా ప్యాలెస్‌తో పాటు మక్కా మసీదులో ఆవరణలో ఉన్న ఆసఫ్ జాహి సమాధులను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారులు ఎ.కె.ఖాన్ మాట్లాడుతూ ము కర్రం జా బహదూర్ అంత్యక్రియలు ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో జరుగుతాయని తెలిపారు. ముకర్రం జా బహదూర్ పార్థి వ దేహం నగరానికి చేరుకున్న తర్వాత ఈ విషయమై కుటుంబ సభ్యులతో మాట్లాడుతా మని, ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ లాంఛనాలతో అంత్య క్రియలు జరపాలని నిర్ణయం తీసుకున్నారని ఆయన తెలియజేశారు. బుధవారం ఉదయం ఎనిమిది నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు చౌ మహల్లా ప్యాలెస్‌లో ముకర్రం జా భౌతిక దేహాన్ని ప్రజల సందర్శనార్థం ఉంచనున్నామని ఎ.కె.ఖాన్ వెల్లడించారు.

**సీఎం కెసిఆర్ సంతాపం**

హైదరాబాద్ సంస్థానం చివరి నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ బహదూర్ మనుమడు ఆజమ్ జా దుర్రె షెహవార్ వారి దంపతులు కుమారుడు నవాబ్ మీర్ బర్కత్ అలీ ఖాన్ వాలాషన్ ము కర్రం జా బహదూర్ మరణం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ తమ ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. నిజాం వారసుడుగా, పేద ప్రజల కోసం విద్య, వైద్య రంగాలలో ముకర్రమ్ ఝా చేసిన సామాజిక గుర్తుగా వారి అంత్య క్రియలను అత్యున్నతి స్థాయి అధికారిక లాంఛనాలతో నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని ఆదేశించారు.


తమిళనాడులోని మధురైలో సోమవారం జరిగిన జల్లుకట్టు పోటీల దృశ్యం

# బిజెపి గురి

ప్రతినిధులనుద్దేశిస్తూ ప్రసంగించిన పార్టీ సీనియర్ నేత రవిశంకర్ ప్రసాద్.. బలహీనమైన బూతులను గుర్తించి, వాటిని బలోపేతం చేయాలని ప్రధాని మోదీ ఆదేశించారని గుర్తు చేశారు. అందుకు సంబంధించి నడ్డా ఇప్పటికే వివరించారని ఆయన పేర్కొన్నారు. రెండురోజు ల పాటు జరిగే జాతీయ కార్యవర్గ సమావేశాల్లో ప్రధానంగా ఆరు అంశాలపై చర్చించి తీర్మానాలు చేయనున్నారు. 2023లో జరిగే 9 రాష్ట్రాల ఎన్నికలతో పాటు 2024లో జరిగే లోక్‌సభ ఎన్నికలకు కూడా ఈ సమావేశాల్లోనే మెగా ప్రణాళికను సిద్ధం చేస్తారు. పార్టీ నిర్మాణా నికి సంబంధించిన అంశాలతోపాటు ఆర్థిక, రాజకీయ అంశాలపై ఈ సమావేశాల్లో చర్చించను న్నారు. జి 20 సదస్సుకు భారత్ నేతృత్వం వహించడం లాంటి అంశాలతోపాటు, మోదీ హయాంలో కేంద్ర ప్రభుత్వం అనుసరించిన ఆర్థిక విధానాలు, ప్రపంచమంతా కోవిడ్ మహ మ్మారితో ఆందోళన చెందుతున్నవేళ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన చర్యల గురించి ప్రజలకు గుర్తు చేస్తూ ప్రచారం నిర్వహిం చేలా కార్యకర్తలకు తర్ఫీదునివ్వడంపైనా కార్యవర్గం చర్చించనుంది. ప్రతి రాష్ట్రం నుంచి ఈ సమావేశానికి ప్రతినిధులు వస్తుండటంతో దేశంలో స్థూలంగా పార్టీ పరిస్థితిపై ఓ అంచనాకు రానున్నారు. తద్వారా 2024 ఎన్నికల్లో మరో సారి అధికారంలోకి రావడానికి తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించనున్నారు.

# 1% చేతిలో 40% సంపద

సమకూరుతుందని నివేదికలో పేర్కొన్నారు. 2017..2021 మధ్య బిలియనీర్ గౌతమ్ అదానీకి పెరిగిన సంపదపై ఒకసారి విధించే పన్నుతో రూ.1.79 లక్షల కోట్లు సమకూరుతుంది. ఆ డబ్బుతో దేశంలోని ప్రాథమిక పాఠశాలల్లో అవసరమైన 50 లక్షలమంది ఉపాధ్యాయులకు యేడాదిపాటు వేతనాలివ్వడానికి సరిపోతుంది. భారత్‌లోని బిలియనీర్లపై ఒకసారి రెండుశాతం పన్ను విధిస్తే రూ.40,423 కోట్ల ఆదాయం వస్తుంది. ఆ డబ్బుతో దేశంలో పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న పిల్లలందరికీ మూడేళ్లపాటు పోషకాహారం అందించవచ్చునని నివేదిక పేర్కొన్నది. దేశంలోని మొదటి 10మంది సంపన్నులపై ఒకసారి 5% పన్ను విధిస్తే రూ.1.37 లక్షల కోట్లు సమకూరుతుంది. ఇది 2022..23 బడ్జెట్‌లో ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖకు కేటాయించిన రూ.86,200 కోట్లు, ఆయుష్ మంత్రిత్వశాఖకు కేటాయించిన రూ.3050 కోట్ల నిధుల కంటే 1.5 రెట్లు అధికమని నివేదిక తెలిపింది. లింగ అసమానతల విషయానికొస్తే..ఒక పురుష కార్మికుడు సంపాదించే ప్రతి రూపాయికీ, మహిళా కార్మికురాలు కేవలం 63 పైసలు మాత్రమే పొందుతున్నారు. దేశంలో 2020 వరకు బిలియనీర్ల సంఖ్య 102 కాగా, 2022 నాటికి 166కు చేరింది. కరోనా సంక్షోభం ప్రారంభమైననాటి నుంచి 2022 నవంబర్ వరకు దేశంలో బిలియనీర్ల సంపద 121 శాతం పెరిగింది. రోజుకు సగటున రూ.3608 కోట్లు లెక్కన పెరిగింది. 2018లో ఆకలితో అలమటించే పేదల సంఖ్య 19 కోట్లు ఉండగా, 2022 వరకెల్లా 35 కోట్లకు పెరిగింది.

# 'మహాసభ'కు రెడీ

2గంటల నుంచి ఐదు గంటల వరకు జరుగుతుందన్నారు. కళాకారులకు ప్రత్యేక వేదిక ఉంటుందని, రసమయి బాలకిషన్ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు. కేంద్రంలో బీజేపీ, విచ్ఛిన్నకర, వేర్పాటువాద ధోరణులతో ప్రజలు విసిగిపోయిన వేళ ఖమ్మం వేదికగా జరుగుతున్న బహిరంగ సభ యావత్ జాతికి దిశా నిర్దేశం చేస్తుందని హరీశ్‌రావు విశ్వాసం వ్యక్తం చేశారు. వివిధ రాష్ట్రాలు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నాయని, ప్రజలు తెలంగాణ లాగానే తమ రాష్ట్రాల్లో కూడా రైతు బంధు అమలు చేయాలని, కోతలు లేని కరెంట్ ఇవ్వాలని కోరుతున్న విషయాన్ని గుర్తు చేశారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ కావాలని అంటున్నారని తెలిపారు. పక్కన ఉన్న కర్ణాటక, మహారాష్ట్రలోని కొన్ని గ్రామాల ప్రజలు తమను తెలంగాణ రాష్ట్రంలో కలపాలని డిమాండ్ చేస్తున్నారని ఇది మన రాష్ట్ర ప్రజా రంజక పాలనకు నిదర్శనమని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపీలు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, కందాల ఉపేందర్‌రెడ్డి, పెద్ది సుదర్శన్‌రెడ్డి, రాములు నాయక్, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, తాతా మధు, పాడి కౌశిక్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నేత తుమ్మల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఈత సరదాకు నలుగురు బలి

బి.వెంకటేశ్(25), ఎ.రాజేష్(24)లు కుటుంబ సభ్యులతో కలిసి కోటపల్లి ప్రాజెక్టుకు విహార యాత్రకు వెళ్లారు. ప్రాజెక్టు వద్ద కుటుంబ సభ్యులతో కాసేపు సరదాగా గడిపారు. అనంతరం లోకేష్, జగదీష్, వెంకటేశ్, రాజేష్‌లు ఈత కొట్టేందుకు ప్రాజెక్టు నీళ్లలోకి దిగారు. ఇందులో ఇద్దరికి ఈత రాకపోవడంతో నీటిలో మునిగిపోయారు. ఇది గమనించిన మరో ఇద్దరు వారిని కాపాడే ప్రయత్నం చేయడంతో వారు సైతం నీళ్లలో మునిగిపోయారు. దీంతో నలుగు యువకులు నీటిలో మునిగిపోయి మృతిచెందారు. విషయం తెలుసుకున్న ధారూరు పోలీసులు గజ ఈతగాళ్ల సాయంతో మృతదేహాలను వెలికి తీశారు. శవాలను పోస్టుమార్టం నిమిత్తం వికారాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆసుపత్రి వద్ద మృతుల కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.

మృతి చెందిన యువకులు ఒకే కుటుంబానికి చెందిన వారు కావడంతో మన్నెగూడ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, బీసీ కమీషన్ సభ్యులు ఎస్.శుభప్రద్‌పటేల్ ఆసుపత్రికి చేరుకుని మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి, జిల్లా ఎస్పీ కి ఫోన్‌లో సంభాషించి యువకుల మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పరంగా మృతుల కుటుంబాలను ఆదుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ మేరకు ధారూరు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## వారం - వర్జ్యం

**17-1-2023 మంగళవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం పుష్య మాసం, కృష్ణ పక్షం, కార్తె ఉత్తరాషాఢ
దశమి మ.12-50; విశాఖ మ.02-18
వర్జ్యం రా.10-25 ల 11-57
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** శుభ వార్తలు వింటారు. అకారణంగా మానసిక ఆందోళన చెందుతారు.

**వృషభం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ప్రముఖులతో పరిచయం.

**మిథునం:** పెట్టుబడులు లాభిస్తాయి. ముఖ్యమైన నిర్ణయం వాయిదా వేస్తారు.

**కర్కాటకం:** కుటుంబ ఖర్చులు అధికం. వృథా కాలక్షేపం చేస్తారు.

**సింహం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. వృత్తి వ్యాపారులకు లాభదాయకం.

**కన్య:** గృహ రుణాలు తీరుస్తారు. ఆకస్మిక ప్రయాణం లాభిస్తుంది. వాహన యోగం.

**తుల:** సామాన్య ధన లాభాలుంటాయి. చోర భయం పొంచి వుంది, జాగ్రత్తగా ఉండండి.

**వృశ్చికం:** సంతానాభివృద్ధి ఆనందం కలిగిస్తుంది. దేశాంతర ప్రయాణ సూచన.

**ధనుస్సు:** ఉత్సాహంగా గడుపుతారు. తీర్థ యాత్రలు చేస్తారు. వాహన యోగం.

**మకరం:** ఆదాయానికి మించిన ఖర్చులు. చిరు వ్యాపారులకు పోటీ ఉంటుంది.

**కుంభం:** వృద్ధాశ్రమాలకు ఆర్థిక చేయూత నిస్తారు. నూతన వ్యక్తులతో పరిచయం.

**మీనం:** విశేష వస్తువులు లభిస్తాయి. దేవాలయాలు సందర్శిస్తారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

**SINGAM KUIL BLUE SUNDAY**
DrawDate on:15/01/23

| DAY - SINGAM SERIES Dr No:169 | DAY - KUIL SERIES Dr No:169 |
|---|---|
| 1st Prize Rs.100000/- 754826 | 1st Prize Rs.100000/- 924375 |
| 2nd Prize Rs.7000/- 18981 | 2nd Prize Rs.7000/- 85158 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 09621 14046 18739 35381 37642 | 00869 11676 12122 31966 40508 |
| 44308 44380 49582 53962 70874 | 41488 53135 55597 60610 79980 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1652 1996 2440 3037 3977 4511 5501 | 0306 0541 0875 1212 3693 3848 5202 |
| 5554 6727 7861 | 6244 8589 8890 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0764 0866 2015 5055 6568 7075 7422 | 0637 2915 2937 3440 5590 6215 6591 |
| 8589 8796 9890 | 7889 8342 8751 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0013 1431 3476 4388 5512 7792 9342 | 0017 1749 3459 4568 5896 7419 8485 |
| 0171 1452 3480 4398 5576 7994 9362 | 0107 1833 3603 4585 6050 7455 8496 |
| 0298 1555 3500 4442 5663 8026 9366 | 0134 1948 3655 4591 6117 7513 8708 |
| 0388 1970 3717 4451 5875 8090 9569 | 0291 2206 3660 4674 6259 7622 9002 |
| 0611 2060 3820 4474 6121 8428 9697 | 0339 2504 3741 4749 6498 7776 9004 |
| 0673 2158 3869 4700 6197 8431 9704 | 0357 2556 3820 4983 6588 7791 9079 |
| 0683 2243 3940 4803 6359 8478 9730 | 0464 2567 3890 5046 6737 7878 9202 |
| 0705 2271 4010 4809 6394 8501 9821 | 0494 2650 4019 5050 6882 7920 9240 |
| 0785 2530 4131 5036 6445 8594 9900 | 0697 2840 4031 5217 7139 7924 9507 |
| 0839 2542 4134 5040 6667 8642 9974 | 0955 2980 4193 5374 7177 7993 9815 |
| 0865 2596 4147 5179 6851 8673 | 1323 3060 4268 5464 7192 8021 |
| 0998 2679 4189 5240 7131 8708 | 1586 3069 4306 5649 7358 8161 |
| 1110 2763 4247 5378 7354 8901 | 1616 3127 4489 5681 7360 8353 |
| 1301 2856 4299 5427 7629 9025 | 1652 3246 4509 5759 7397 8364 |
| 1381 3274 4343 5482 7656 9066 | 1685 3287 4550 5765 7413 8450 |

**ROSA DEER SILVER SUNDAY**
DrawDate on:15/01/23

| DAY - ROSA SERIES Dr No:169 | DAY - DEER SERIES Dr No:169 |
|---|---|
| 1st Prize Rs.100000/- 459427 | 1st Prize Rs.100000/- 893562 |
| 2nd Prize Rs.7000/- 56059 | 2nd Prize Rs.7000/- 82352 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00597 11721 12836 32625 62014 | 02560 17291 23401 56040 72790 |
| 63869 78764 84420 89073 92102 | 76173 78741 84313 85947 86441 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0132 0237 1073 2462 3129 4189 4234 | 0104 0560 1561 1691 4516 4554 4835 |
| 6924 8610 9553 | 7626 7907 8603 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0062 1233 2469 3282 4211 4523 5380 | 0577 0724 1296 1330 1500 3851 4233 |
| 5856 6914 9783 | 4604 5712 7661 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0096 1788 3580 5156 6178 7829 8823 | 0082 1437 3011 4382 5903 7668 9159 |
| 0140 1848 3611 5163 6273 7867 8858 | 0171 1488 3034 4470 5981 7729 9315 |
| 0157 2041 3645 5188 6309 7906 8905 | 0209 1580 3044 4551 6002 7754 9428 |
| 0578 2376 3690 5203 6321 7983 8949 | 0234 1783 3307 4600 6062 7764 9520 |
| 0621 2679 3701 5285 6384 8115 8972 | 0289 1914 3312 4657 6063 7911 9579 |
| 0705 2708 3751 5291 6394 8121 9192 | 0427 2031 3341 4778 6149 7946 9779 |
| 0791 2845 4010 5293 6415 8203 9334 | 0485 2078 3460 4965 6212 7949 9854 |
| 0808 2846 4134 5482 6481 8298 9729 | 0531 2095 3513 5152 6277 8024 9859 |
| 1433 2851 4251 5519 6577 8363 9767 | 0641 2428 3566 5182 6532 8304 9907 |
| 1447 2976 4441 5579 6603 8384 9987 | 0810 2508 3602 5248 6674 8690 9953 |
| 1474 3039 4454 5658 6714 8404 | 0833 2608 3625 5289 7018 8731 |
| 1599 3125 4675 5693 7345 8492 | 1173 2649 3823 5541 7265 8747 |
| 1603 3373 4684 5813 7348 8517 | 1193 2661 3955 5587 7280 8920 |
| 1668 3421 4794 6006 7733 8731 | 1280 2673 4016 5611 7283 9001 |
| 1783 3534 5147 6143 7797 8808 | 1388 2931 4230 5691 7311 9153 |

**THANGAM VAIRAM EFFORT SUNDAY**
DrawDate on:15/01/23

| DAY - THANGAM SERIES Dr No:169 | DAY - VAIRAM SERIES Dr No:28 |
|---|---|
| 1st Prize Rs.100000/- 932841 | 1st Prize Rs.50000/- 361684 |
| 2nd Prize Rs.7000/- 99910 | 2nd Prize Rs.7000/- 58052 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15963 24457 25200 41898 46996 | 04948 14924 19262 19437 36733 |
| 48048 60606 61303 66411 75738 | 40197 40358 69576 93624 94819 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0240 0518 1794 3057 3083 6710 8677 | 0770 3262 3279 3892 6003 6345 8396 |
| 8902 9598 9761 | 9035 9613 9995 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0469 0911 2046 2227 3781 4768 5087 | 0388 0437 0651 3406 5422 7640 7887 |
| 5981 9353 9660 | 8097 8820 9309 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0127 2023 3052 4478 6047 7309 8977 | 0067 1807 3414 4791 6095 7816 9580 |
| 0330 2133 3162 4531 6076 7439 9042 | 0104 2098 3480 4905 6182 7946 9590 |
| 0398 2178 3264 4897 6089 7445 9102 | 0138 2415 3529 5000 6454 8095 9624 |
| 0648 2252 3447 4915 6108 7528 9193 | 0202 2454 3736 5106 6485 8115 9647 |
| 0789 2340 3472 5114 6140 7825 9237 | 0278 2468 3792 5132 6700 8126 9649 |
| 0838 2444 3495 5142 6275 7865 9472 | 0624 2489 3798 5140 6768 8135 9768 |
| 0906 2465 3710 5147 6338 7880 9553 | 0716 2621 3885 5186 7014 8232 9796 |
| 0963 2469 3720 5169 6466 8049 9647 | 0935 2875 4026 5196 7027 8582 9938 |
| 0969 2496 3745 5210 6676 8259 9683 | 1327 2906 4085 5403 7170 8600 9987 |
| 1238 2503 3811 5372 6783 8308 9850 | 1332 2955 4114 5691 7402 8739 9998 |
| 1504 2602 3850 5448 7065 8327 | 1416 3140 4253 5717 7470 8778 |
| 1533 2642 4205 5470 7068 8527 | 1445 3153 4302 5868 7499 8866 |
| 1722 2787 4267 5592 7129 8623 | 1468 3175 4380 5925 7627 9248 |
| 1827 2916 4377 5753 7167 8681 | 1597 3284 4640 5927 7738 9507 |
| 1928 2952 4407 5831 7181 8726 | 1724 3357 4671 5945 7756 9517 |

**NALLANERAM MANI EFFORT SUNDAY**
DrawDate on:15/01/23

| DAY - NALLANERAM SERIES Dr No:169 | DAY - MANI SERIES Dr No:28 |
|---|---|
| 1st Prize Rs.50000/- 877140 | 1st Prize Rs.50000/- 178687 |
| 2nd Prize Rs.7000/- 61039 | 2nd Prize Rs.7000/- 88209 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14526 16820 17276 34245 34989 | 06440 06768 09473 10722 26280 |
| 50280 67604 69257 77333 82405 | 56142 74898 90428 92686 95985 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1558 1593 2263 3666 5354 5430 5837 | 1593 1631 1790 3303 6507 7542 8535 |
| 6031 8954 9930 | 8779 9175 9637 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0576 0936 2930 4944 5024 6920 7870 | 0095 0938 3973 4471 5540 7064 8171 |
| 8304 8481 9973 | 9387 9926 9935 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0087 2292 3020 4625 6043 8169 9395 | 0117 1801 3251 4937 6273 7891 8984 |
| 0262 2295 3217 4705 6053 8246 9424 | 0166 1845 3499 4985 6476 7900 9036 |
| 0414 2337 3581 4771 6502 8275 9613 | 0297 1853 3552 4987 6535 7904 9340 |
| 0485 2428 3625 4937 6595 8356 9680 | 0424 2029 3630 5214 6633 7965 9394 |
| 0551 2448 3879 5014 6601 8371 9681 | 0543 2100 3713 5372 6634 7989 9428 |
| 0711 2456 3988 5264 6643 8443 9691 | 0659 2241 3800 5373 6758 8246 9548 |
| 0773 2495 4036 5362 6654 8595 9739 | 0702 2422 3902 5425 6888 8315 9605 |
| 1072 2590 4039 5393 6898 8694 9778 | 0769 2426 4160 5491 6928 8523 9686 |
| 1323 2707 4084 5444 7223 8699 9949 | 1234 2599 4437 5579 7089 8533 9702 |
| 1814 2836 4134 5454 7264 8766 9974 | 1272 2703 4438 5818 7115 8549 9856 |
| 1928 2848 4303 5528 7576 8799 | 1475 2787 4495 5941 7198 8649 |
| 1943 2851 4546 5624 7956 9076 | 1502 2821 4513 5976 7254 8657 |
| 2100 2862 4578 5647 8014 9097 | 1540 3014 4546 5983 7439 8717 |
| 2158 2865 4597 5696 8017 9182 | 1612 3045 4566 5989 7629 8755 |
| 2205 2885 4615 5911 8023 9312 | 1629 3104 4698 6134 7751 8983 |

**KUMARAN VISHNU THUNDER SUNDAY**
DrawDate on:15/01/23

| DAY - KUMARAN SERIES Dr No:169 | DAY - VISHNU SERIES Dr No:169 |
|---|---|
| 1st Prize Rs.50000/- 623496 | 1st Prize Rs.50000/- 742574 |
| 2nd Prize Rs.7000/- 47510 | 2nd Prize Rs.7000/- 58706 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03120 05288 07711 09966 12628 | 03035 15907 21938 23458 37258 |
| 17052 17543 51652 81685 87813 | 45878 49253 68827 78549 95654 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2411 2503 2883 5708 5844 6594 7891 | 0593 1342 2796 2805 4969 5670 5942 |
| 9066 9097 9615 | 6523 8828 8835 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2136 2186 3284 3939 4179 4231 4912 | 1222 1422 3191 3938 4084 5113 6208 |
| 4963 5066 7718 | 6299 7136 8366 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0039 1669 3303 4652 6129 7096 8573 | 0061 1262 2697 4202 6115 8053 9217 |
| 0210 1733 3440 4855 6247 7210 8875 | 0102 1347 2703 4353 6424 8180 9246 |
| 0630 1894 3455 4874 6266 7228 8966 | 0163 1373 2883 4558 6470 8192 9261 |
| 0803 1910 3693 5030 6331 7245 8979 | 0176 1576 2940 4922 6597 8234 9340 |
| 0857 2010 3879 5287 6442 7360 8980 | 0249 1686 3010 5111 6882 8269 9365 |
| 0909 2194 4003 5291 6482 7459 9168 | 0261 1741 3137 5339 7045 8434 9374 |
| 0927 2405 4010 5411 6558 7473 9777 | 0287 1867 3237 5486 7254 8482 9448 |
| 0956 2532 4332 5724 6562 7497 9816 | 0463 1900 3471 5499 7318 8777 9602 |
| 1007 2775 4340 5757 6620 7710 9931 | 0579 2091 3483 5581 7401 8793 9656 |
| 1190 2853 4377 5831 6662 7719 9976 | 0716 2117 3492 5807 7407 8859 9911 |
| 1283 2886 4446 5894 6705 7794 | 0851 2123 3524 5847 7462 8880 |
| 1321 3024 4480 6025 6789 7832 | 1007 2125 3699 5865 7522 8908 |
| 1392 3050 4504 6073 6870 8175 | 1082 2152 3844 5888 7588 8958 |
| 1416 3137 4511 6098 7016 8268 | 1098 2154 4029 5914 7840 8971 |
| 1419 3292 4521 6112 7092 8371 | 1134 2337 4150 5916 7869 9172 |

**SWARNALAXMI LION RUBY SUNDAY**
DrawDate on:15/01/23

| SWARNALAXMI SERIES Dr No:169 | DAY - LION SERIES Dr No:28 |
|---|---|
| 1st Prize Rs.50000/- 276404 | 1st Prize Rs.50000/- 564223 |
| 2nd Prize Rs.7000/- 98284 | 2nd Prize Rs.7000/- 18912 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 19514 21815 32422 43635 54254 | 18688 29371 31165 31892 42142 |
| 65110 65950 76615 87313 98724 | 53345 64458 75403 86498 97549 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0129 0317 1819 2304 2668 3467 4125 | 0266 1341 1508 2036 2913 2935 3916 |
| 4267 5364 7420 | 4211 4224 7283 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2649 2834 4615 4779 5370 5941 6777 | 0667 0817 0967 3008 3481 4482 5330 |
| 6970 8777 9263 | 8785 9451 9764 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0156 2172 3457 4532 6738 8166 9352 | 0033 1452 3042 4628 5700 7078 8685 |
| 0383 2249 3606 4626 6744 8175 9432 | 0330 1505 3123 4639 5715 7164 8744 |
| 0435 2438 3632 4981 6950 8313 9583 | 0415 1604 3380 4709 5901 7193 8824 |
| 0449 2523 3689 5100 7023 8541 9635 | 0483 1611 3670 4755 5972 7267 8847 |
| 0466 2553 3712 5169 7025 8589 9648 | 0551 1730 3792 4787 6040 7393 8848 |
| 0816 2619 3762 5216 7077 8618 9784 | 0773 1860 3884 4810 6121 7887 8861 |
| 0959 2709 3796 5296 7342 8638 9789 | 0910 1954 3927 4912 6155 7961 9033 |
| 1076 2809 3825 5414 7380 8933 9860 | 1114 2035 3958 5135 6190 8130 9043 |
| 1098 2965 3935 5436 7467 8983 9949 | 1148 2115 4002 5290 6193 8147 9341 |
| 1126 2978 4100 5444 7483 9020 9981 | 1166 2194 4236 5364 6427 8331 9639 |
| 1134 3124 4116 5616 7521 9060 | 1186 2400 4328 5410 6592 8462 |
| 1166 3159 4144 5657 7791 9073 | 1305 2447 4345 5507 6738 8569 |
| 1189 3185 4459 5840 7825 9203 | 1345 2567 4484 5571 6826 8576 |
| 1236 3325 4504 5904 7850 9211 | 1394 2941 4505 5575 6836 8582 |
| 1253 3397 4527 6440 7934 9309 | 1428 3036 4589 5637 7067 8667 |

**SINGAM KUIL YELLOW MONDAY**
DrawDate on:16/01/23

| DAY - SINGAM SERIES Dr No:170 | DAY - KUIL SERIES Dr No:170 |
|---|---|
| 1st Prize Rs.100000/- 965238 | 1st Prize Rs.100000/- 758763 |
| 2nd Prize Rs.7000/- 05495 | 2nd Prize Rs.7000/- 88657 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02060 07120 11166 17238 17680 | 26468 28450 30089 31279 56112 |
| 32508 35459 47806 49547 86566 | 63497 64678 83657 98002 99138 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1086 3914 4487 5376 6403 7646 8483 | 1215 1376 1692 2371 2639 3280 4197 |
| 8629 8979 9719 | 5827 6226 9147 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0771 1324 2375 5615 6284 6529 7064 | 0218 2398 2412 5265 6903 7054 7368 |
| 7652 9148 9419 | 9215 9486 9846 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0067 1907 3048 4957 6188 8200 8860 | 0056 1210 2522 3948 5495 6841 8820 |
| 0101 2162 3147 5076 6271 8259 8902 | 0130 1222 2528 4059 5559 6943 8869 |
| 0380 2226 3237 5148 6397 8260 9052 | 0223 1507 2665 4077 5650 7063 9154 |
| 0381 2258 3284 5329 6500 8300 9061 | 0407 1540 2671 4152 5778 7068 9226 |
| 0387 2301 3336 5385 6741 8424 9325 | 0468 1550 2699 4173 5815 7242 9347 |
| 0516 2383 3404 5485 7104 8521 9675 | 0822 1648 2755 4358 5988 7533 9360 |
| 0811 2442 3545 5680 7335 8577 9690 | 0824 1781 2774 4686 6050 7554 9647 |
| 0837 2478 3595 5715 7595 8610 9779 | 0984 2094 2943 4719 6069 7732 9659 |
| 1072 2699 3815 5723 7605 8611 9928 | 1006 2127 3037 4835 6240 7754 9899 |
| 1243 2714 4016 5765 7662 8637 9939 | 1016 2216 3460 4914 6361 7945 9975 |
| 1451 2720 4542 5793 7725 8643 | 1031 2307 3581 4969 6466 8206 |
| 1541 2867 4655 5924 7753 8699 | 1093 2321 3704 5050 6506 8280 |
| 1732 2941 4681 5994 7766 8735 | 1131 2435 3731 5118 6648 8444 |
| 1812 2956 4704 6061 7844 8788 | 1151 2446 3910 5224 6778 8471 |
| 1822 3009 4850 6092 7900 8850 | 1183 2487 3936 5452 6812 8600 |

**ROSA DEER ROYAL MONDAY**
DrawDate on:16/01/23

| DAY - ROSA SERIES Dr No:170 | DAY - DEER SERIES Dr No:170 |
|---|---|
| 1st Prize Rs.100000/- 128584 | 1st Prize Rs.100000/- 435641 |
| 2nd Prize Rs.7000/- 31163 | 2nd Prize Rs.7000/- 91385 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05120 26013 44200 57127 77076 | 02815 24582 28465 44725 61426 |
| 77517 81524 84491 89602 93430 | 75222 77669 79589 92948 97892 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0181 0300 1391 6544 6654 6833 7239 | 0744 0905 2514 2840 3205 4576 5902 |
| 8336 8378 9106 | 6642 8247 9091 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0447 3239 4652 5814 6542 7482 8662 | 1898 3054 4287 4331 5232 5351 5796 |
| 8800 9408 9879 | 6636 7315 7971 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0070 1704 2901 3971 6113 7632 9116 | 0006 2109 4069 5576 6698 7726 8881 |
| 0206 2010 2981 4026 6146 7736 9131 | 0134 2146 4081 5594 6748 7744 8895 |
| 0230 2030 3110 4463 6179 7904 9190 | 0200 2186 4122 5802 6798 7786 9001 |
| 0245 2179 3148 4516 6242 7953 9222 | 0308 2475 4393 5984 6816 7850 9143 |
| 0276 2186 3247 4899 6469 7961 9267 | 0570 2531 4451 6214 6957 8047 9351 |
| 0640 2241 3327 4973 6485 8067 9655 | 0635 2756 4475 6256 6996 8318 9356 |
| 0706 2292 3348 5134 6497 8165 9674 | 0648 2849 4478 6289 7397 8452 9891 |
| 0850 2332 3416 5270 6610 8252 9770 | 0822 2917 4621 6370 7434 8493 9906 |
| 0895 2345 3425 5449 6863 8265 9902 | 1139 3055 4707 6387 7512 8504 9916 |
| 1041 2370 3481 5535 7026 8453 9967 | 1301 3253 4875 6484 7518 8561 9941 |
| 1093 2483 3512 5568 7159 8581 | 1310 3752 4978 6517 7524 8584 |
| 1301 2523 3523 5684 7177 8626 | 1527 3811 5169 6598 7601 8596 |
| 1347 2532 3722 5963 7282 8673 | 1528 3873 5273 6635 7662 8637 |
| 1386 2777 3812 6016 7481 8790 | 1909 4036 5440 6644 7671 8666 |
| 1686 2863 3911 6054 7629 9113 | 2092 4044 5492 6680 7695 8816 |

**THANGAM VAIRAM LUCK MONDAY**
DrawDate on:16/01/23

| DAY - THANGAM SERIES Dr No:170 | DAY - VAIRAM SERIES Dr No:29 |
|---|---|
| 1st Prize Rs.100000/- 214827 | 1st Prize Rs.50000/- 627952 |
| 2nd Prize Rs.7000/- 60759 | 2nd Prize Rs.7000/- 02212 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07055 08487 35140 41571 50682 | 19056 19999 20208 22467 32328 |
| 53038 54954 57152 73706 83482 | 49019 51809 66432 72538 92309 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0397 0863 1888 2454 6055 7505 8629 | 0221 3919 4096 4510 6751 7094 7789 |
| 8817 9690 9931 | 8387 9084 9745 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0088 0522 0726 1503 1518 2574 3855 | 1973 2799 3004 3703 5314 5348 6033 |
| 4962 6209 6278 | 6094 7369 9889 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0117 2138 3620 4822 5989 6955 8663 | 0272 1811 3783 5483 6843 8030 8957 |
| 0445 2455 3621 4831 5998 7006 8711 | 0352 2489 3942 5515 6935 8086 9075 |
| 0447 2518 3692 4971 6071 7209 8795 | 0538 2713 3946 5654 6940 8153 9181 |
| 0623 2590 3910 4991 6131 7271 8871 | 0865 2726 4003 5761 7032 8247 9240 |
| 0652 2636 4001 5017 6232 7559 8956 | 1038 2863 4116 5889 7291 8306 9411 |
| 0667 2720 4039 5057 6238 7616 9002 | 1453 2882 4535 5927 7350 8326 9473 |
| 0925 2726 4149 5082 6259 7632 9065 | 1512 2933 4554 6007 7374 8437 9565 |
| 1090 2861 4241 5271 6318 7801 9223 | 1524 3065 4803 6074 7378 8442 9733 |
| 1185 3080 4261 5311 6326 7814 9719 | 1538 3193 4812 6081 7469 8474 9844 |
| 1209 3169 4266 5322 6484 7825 9871 | 1631 3204 4872 6302 7518 8560 9979 |
| 1216 3204 4282 5384 6590 8092 | 1704 3248 4921 6304 7524 8614 |
| 1218 3223 4313 5516 6615 8135 | 1705 3338 5246 6306 7670 8649 |
| 1229 3281 4462 5705 6814 8153 | 1709 3394 5260 6394 7735 8662 |
| 1841 3408 4556 5722 6840 8423 | 1742 3564 5283 6502 7754 8690 |
| 2087 3600 4817 5752 6935 8659 | 1781 3696 5312 6703 7891 8726 |

**NALLANERAM MANI LUCK MONDAY**
DrawDate on:16/01/23

| DAY - NALLANERAM SERIES Dr No:170 | DAY - MANI SERIES Dr No:29 |
|---|---|
| 1st Prize Rs.50000/- 457266 | 1st Prize Rs.50000/- 134452 |
| 2nd Prize Rs.7000/- 64415 | 2nd Prize Rs.7000/- 19929 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13325 15513 39573 51057 56984 | 13713 23453 44148 74866 77323 |
| 59647 70552 73244 85175 91040 | 80185 87432 87484 88206 89377 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0663 1551 3767 4998 5538 5625 6532 | 0612 1444 2629 3888 4499 4870 5028 |
| 7298 7411 8240 | 5689 6037 6239 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0527 0712 1304 1914 4089 4334 7142 | 2587 3363 3740 4242 6461 6712 7017 |
| 7649 8704 9382 | 8603 8668 9529 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0278 1994 3444 4860 6430 7988 9299 | 0113 1627 2634 3655 5566 7255 8811 |
| 0303 2065 3528 4874 6568 8089 9452 | 0233 1678 2750 3751 5567 7302 8912 |
| 0361 2098 3705 4936 6651 8093 9581 | 0403 1771 2822 3820 5613 7459 8937 |
| 0538 2211 3773 4987 6738 8098 9627 | 0469 1781 2823 3839 5957 7477 9100 |
| 0967 2274 3882 5171 6846 8119 9677 | 0481 1782 2989 3900 6056 7483 9130 |
| 1081 2719 3931 5174 6850 8402 9730 | 0640 1831 3105 4052 6057 7558 9321 |
| 1113 2739 4013 5232 6869 8472 9775 | 1143 1932 3128 4059 6445 7826 9541 |
| 1418 2829 4014 5313 7376 8498 9791 | 1161 2056 3211 4434 6546 7892 9696 |
| 1456 2879 4042 5530 7422 8572 9850 | 1224 2125 3222 4777 6576 8036 9877 |
| 1515 2925 4142 5659 7469 8698 9937 | 1384 2184 3249 4875 6845 8053 9907 |
| 1608 2930 4296 5734 7483 8836 | 1403 2265 3257 5099 7025 8268 |
| 1655 3047 4349 5892 7542 8910 | 1436 2270 3270 5244 7116 8291 |
| 1811 3065 4544 6210 7706 9029 | 1476 2312 3327 5276 7124 8390 |
| 1905 3152 4747 6294 7730 9035 | 1519 2330 3425 5528 7208 8518 |
| 1955 3337 4822 6376 7735 9045 | 1602 2331 3629 5559 7251 8726 |

**KUMARAN VISHNU SUN MONDAY**
DrawDate on:16/01/23

| DAY - KUMARAN SERIES Dr No:170 | DAY - VISHNU SERIES Dr No:170 |
|---|---|
| 1st Prize Rs.50000/- 543203 | 1st Prize Rs.50000/- 632736 |
| 2nd Prize Rs.7000/- 36763 | 2nd Prize Rs.7000/- 45674 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04845 10487 18374 28004 28844 | 20132 20291 24268 31539 39880 |
| 78159 78175 81015 91741 92504 | 79518 81143 84659 90598 92978 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1325 1446 2262 2560 2755 4748 4936 | 1746 3145 3717 3792 5915 6969 8010 |
| 6378 7637 8829 | 8327 8881 8951 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2483 2637 2679 4024 4567 4671 4959 | 1305 1811 2291 2587 2976 3734 6995 |
| 5345 7204 8663 | 7854 7863 8206 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0078 1800 3086 4710 6394 7599 8981 | 0106 1680 2731 4766 5935 7297 9062 |
| 0082 1862 3127 4722 6527 7740 9035 | 0145 1712 2837 4800 5938 7598 9064 |
| 0673 1944 3303 4856 6708 7825 9066 | 0207 1838 3008 4843 6107 7803 9083 |
| 0826 2168 3373 5051 6720 7923 9350 | 0217 1857 3152 4897 6136 8004 9195 |
| 0983 2194 3379 5076 6772 8005 9495 | 0234 1868 3154 4904 6307 8114 9352 |
| 0988 2242 3541 5217 6886 8197 9629 | 0272 1971 3511 4932 6624 8154 9360 |
| 0999 2380 3707 5254 6950 8203 9764 | 0281 2114 3652 5052 6738 8188 9368 |
| 1050 2570 3743 5294 6962 8206 9795 | 0308 2115 3690 5107 6803 8221 9510 |
| 1065 2658 3887 5422 6983 8233 9871 | 0584 2205 3696 5221 6809 8397 9656 |
| 1084 2838 4121 5571 6986 8334 9904 | 0616 2240 3820 5249 6830 8500 9990 |
| 1278 2948 4194 5683 7003 8386 | 0635 2277 3849 5346 6873 8544 |
| 1456 2958 4230 5802 7245 8651 | 0847 2333 4051 5423 6899 8799 |
| 1495 3002 4354 6114 7273 8706 | 0969 2370 4160 5615 6900 8876 |
| 1559 3017 4372 6254 7420 8890 | 1015 2514 4425 5803 7007 8908 |
| 1796 3043 4575 6256 7477 8911 | 1430 2719 4759 5859 7291 8995 |

**SWARNALAXMI LION PEARL MONDAY**
DrawDate on:16/01/23

| DAY - SWARNALAXMI SERIES Dr No:170 | DAY - LION SERIES Dr No:29 |
|---|---|
| 1st Prize Rs.50000/- 237842 | 1st Prize Rs.50000/- 214174 |
| 2nd Prize Rs.7000/- 59129 | 2nd Prize Rs.7000/- 58727 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15223 26330 37477 48513 59819 | 14462 25394 36399 47556 58196 |
| 61909 72618 83739 94102 94643 | 69610 71621 82403 93106 93485 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0468 1262 1301 2574 2604 3283 6963 | 0242 0763 1099 2841 3060 3731 4643 |
| 7637 7763 8114 | 5323 6777 8746 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0452 0839 1215 2974 3395 5758 6268 | 0038 0772 3426 5651 5803 6084 6206 |
| 6916 8346 9088 | 6949 7370 7639 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0019 1360 2972 4946 5810 7881 9197 | 0147 1542 2969 3892 6334 7412 8833 |
| 0143 1407 3194 5099 6274 8030 9222 | 0157 1547 3141 4284 6390 7499 8990 |
| 0479 1597 3295 5150 6341 8046 9534 | 0177 1675 3147 4355 6443 7590 9096 |
| 0482 1652 3434 5153 6411 8047 9733 | 0211 2039 3319 4509 6515 7593 9197 |
| 0508 1772 3488 5189 6480 8071 9747 | 0220 2063 3326 4516 6519 7707 9288 |
| 0549 1863 3554 5227 6691 8230 9827 | 0278 2073 3418 4585 6570 8002 9522 |
| 0675 1875 3827 5313 6721 8490 9831 | 0616 2089 3419 4684 6596 8052 9653 |
| 0747 1878 4002 5430 6816 8585 9898 | 0744 2101 3467 4870 6622 8077 9712 |
| 0853 1882 4253 5511 6822 8832 9987 | 0826 2132 3488 4948 6717 8083 9894 |
| 0955 2044 4350 5580 6899 8860 9998 | 0906 2651 3602 5167 6749 8115 9903 |
| 0993 2091 4444 5588 6990 8903 | 1166 2715 3675 5485 6834 8167 |
| 1148 2191 4640 5773 7168 8954 | 1181 2740 3703 5644 7067 8200 |
| 1247 2456 4651 5795 7270 8985 | 1205 2769 3748 5914 7076 8335 |
| 1327 2557 4668 5800 7357 9135 | 1243 2782 3815 6174 7250 8354 |
| 1333 2842 4823 5802 7625 9153 | 1463 2911 3865 6321 7309 8707 |

## రైతుల ఖాతాల్లో 23న పిఎం కిసాన్ నిధులు

### కెవైసి కారణంగా 6.65 లక్షల మంది దూరం

**హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం కింద ఈ నెల 23వ తేదీన వ్యవసాయ పెట్టుబడి సాయాన్ని రైతు బ్యాంకు ఖాతాల్లో జమ చేసేందుకు గాను కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలియవచ్చింది. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఇదే రోజు ప్రభుత్వం శౌర్య దినోత్సవంగా జరుపుకొంటోంది. అందువల్లే ఈ రోజు ప్రత్యేకంగా పరిగణించి రైతుల ఖాతాకు నేరుగా 2 వేల రూపాయల మొత్తాన్ని జమ చేసేందుకు ఏర్పాట్లు చేసినట్లు వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి. కాగా ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి కింద అర్హులైన రైతులకు ప్రతీ నాలుగు నెలలకు మూడు సమాన వాయిదాలలో సంవత్సరానికి 6 వేల రూపాయలను కేంద్రం అంద చేస్తోంది. ఈ పథకాన్ని 2019 ఫిబ్రవరిలో ప్రారంభించినా 2018 డిసెంబరు నెల నుండి అమలు చేసింది. తెలంగాణలో ఈ పథకం కింద మొత్తం 39,38,432 మంది అర్హులైన రైతులు లబ్ధిపొందుతున్నారు. అయితే ఈ కెవైసీని అప్‌డేట్ చేయకపోవడం వల్ల దాదాపు 6.65 లక్షల మంది రైతులు సుమారు 133 కోట్ల రూపాయల మేర వ్యవసాయ పెట్టుబడి నిమిత్తం ఆర్థిక సాయాన్ని కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇందుకు వ్యవసాయ శాఖ అధికారుల ఉదాశీనవైఖరి, వైఫల్యమే ప్రధాన కారణంగా భావిస్తోంది. కేవైసీ విషయంలో బ్యాంకులతో సహా ప్రభుత్వ సంస్థలు అమలు చేస్తున్న పథకాల్లో అక్రమాలకు తావు లేకుండా, నిధులు పక్కదారి పట్టకుండా అనర్హులకు అందకుండా ఉండేందుకు కేవైసీ చేయడం తప్పనిసరి చేశాయి. ఇందులో భాగంగానే పిఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకంలో లబ్ధిపొందిన రైతులు విధిగా కెవైసీ చేయాల్సి ఉంది. ఇందుకు ఇప్పటికే పలుమార్లు గడువు పొడిగిస్తూ వచ్చింది. చివరిగా ఈ నెల 15వ తేదీ లోగా రైతులు తమ ఈ కేవైసీని అప్‌డేట్ చేసేందుకు అవకాశం ఇచ్చింది. అయితే కేవైసీ చేయాలనే విషయం రైతులకు తెలియక పోవడంతో వీరికి ఈ పథకం కింద పెట్టుబడి సాయం అందే అవకాశం లేకుండా పోయింది. కేవైసీ చేయించలా రాష్ట్రాల వ్యవసాయ శాఖ అధికారులు అది తమ బాధ్యత కాదన్నట్లు వ్యవహరించడంతో రైతులకు ఈ పరిస్థితి దాపురించింది.

# మారుతున్న దేశ భవిష్యత్తుకు వందేభారత్ ఓ ఉదాహారణ

● సికిందరాబాద్-విశాఖపట్నం మొదటి వందేభారత్‌ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించిన ప్రధాని మోడీ






వర్చువల్‌గా వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించిన ప్రధాని నరేంద్రమోడీ, కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రులు అశ్వినీవైష్ణవ్, కిషన్‌రెడ్డి, గవర్నర్ తమిళిసై, మంత్రులు మహమూద్‌అలీ, తలసాని ఎంపిలు బండి సంజయ్, లక్ష్మణ్

**హైదరాబాద్ (మెట్టుగూడ), జనవరి 16, ప్రభాతవార్త:** మారుతున్న దేశ భవిష్యత్తుకు వందే భారత్ ఒక ఉదాహరణ అని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. సికిందరాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లే వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌రైలును ప్రధాని నరేంద్రమోడీ రిమోట్ విడియో ద్వారా వర్చువల్‌గా ప్రారంభించారు. అనంతరం ప్రధాని మోడీ ప్రసంగిస్తూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజలకు వందేభారత్ సంక్రాంతి కనుక అన్నారు. రెండు రాష్ట్రాల మధ్య వేగవంతమైన ప్రయాణానికి ఈ ట్రెన్ అవకాశం కల్పిస్తుందన్నారు. దేశ సమగ్ర అభి వృద్ధికి వివిధ ప్రాంతాల అనుసంధానం వల్ల వందేభారత్ ఎక్స్‌ప్రెస్ సామాన్యులకు మెరుగైన అనుసంధానతను అందిస్తోందన్నారు. 2022-23కు బడ్జెట్‌లో రూ. 3,048 కోట్లని 2014-15లో చేసిన రూ.258 కోట్లు మాత్రమే అన్నారు. ఈ ట్రెన్ రెండు రాష్ట్రాలకు ఎంతో మేలు జరుగుతుందని సికిందరాబాద్.... విశాఖపట్నం మధ్య ప్రయాణ సమయం కూడా ఎంతో తగ్గుతుందన్నారు. వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లల్లో పూర్తిగా స్వదేశీ రైళ్ల వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని మోడీ పేర్కొన్నారు. 2023లో ప్రారంభం అయిన తొలి వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌రైలు ఇదే అని వెల్లడించారు. అతి తక్కువ సమయంలో ఏడువందల రైళ్లను ప్రారంభించామని చెప్పారు. ఈ రైళ్లలో ఇప్పటికి 40 లక్షల మంది ప్రయాణికులు గమ్యస్థానాలకు చేరుకున్నారని పేర్కొన్నారు.

**భవిష్యత్‌లో అత్యంత ఆధునిక రైలు సేవలు : గవర్నర్ తమిళిసై**

రైల్వేలో అత్యంత ఆధునిక సాంకేతికత అభివృద్ధిని వందేభారత్‌తో చూస్తున్నామని గవర్నర్ తమిళిసై పేర్కొన్నారు. వందేభారత్ రూపంలో స్థానికత గొప్పతనం భారతీయ రైల్వేలో కూడా ప్రత్యేకంగా సాక్షాత్కరించిందన్నారు.

**సామాజిక, ఆర్థికాంశం బలోపేతానికి దోహదం:**

**రైల్వేమంత్రి అశ్వినీవైష్ణవ్**

రెండునగరాల పగటిపూట వేళ్లలో ప్రయాణానికి ఇది మొదటి అత్యాధునిక రైలు అన్నారు. తెలంగాణకు కేటాయించిన రైల్వే బడ్జెట్ రాష్ట్రంలో రైల్వేలను పెద్దఎత్తున అభివృద్ధి చేసేందుకు అవకాశం కల్పిస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 34 రైల్వేస్టేషన్లను త్వరలో పునరాభివృద్ధి పనులు చేయబోతున్నామని వెల్లడించారు.

**తెలుగు ప్రజల తరపున ప్రధానికి ధన్యవాదాలు:**

**కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**

సంక్రాంతి పండుగ నాడు రెండు రాష్ట్రాల మధ్యలో తొలిట్రెన్ ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. రైల్వేలు కానీ, వైమానికం కాని అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. గతంలో ఎప్పుడు ఇంత అభివృద్ధి జరగలేదన్నారు. కొత్త టెక్నాలజీతో సికిందరాబాద్ స్టేషన్‌ను రూ.699 కోట్లతో ఆధునీకరిస్తామని చెప్పారు. త్వరలో ప్రధాని మోడీ ఫౌండేషన్ వేయనున్నట్లు తెలిపారు. స్టేషన్‌లో కొత్త భవనాలు రానున్నాయన్నారు. కార్యక్రమంలో రైల్వేబోర్డు చైర్మన్ అనిల్‌కుమార్, జిఎం అరుణ్‌కుమార్‌జైన్ బీజేపీ ఎంపీలు డా. లక్ష్మణ్, రాష్ట్ర మంత్రులు మహమూద్ అలీ, మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, బీజేపీ ఎమ్మెల్యేలు ఇటల రాజేందర్, బిజేపీ నాయకులు విజయశాంతి, మేకల సారంగపాణితోపాటు పలువురు పాల్గొన్నారు.

### రైతాంగానికి వ్యవసాయం పండుగైనప్పుడే

# భారత దేశానికి సంపూర్ణ క్రాంతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 14:** తెలంగాణ వ్యవసాయ రంగంలో చోటుచేసుకున్న విప్లవాత్మక ప్రగతి అందించే స్పూర్తితో, యావత్ దేశ రైతాంగానికి వ్యవ సాయం పండుగైన నాడే.. భారతదేశానికి సంపూర్ణ క్రాంతి చేకూరుతుందని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగలను పురస్కరించుకుని సిఎం కెసిఆర్ దేశ, రాష్ట్ర రైతాంగానికి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. పంట పొలాల నుంచి ధాన్యపు రాశులు ఇండ్లకు చేరుకున్న శుభ సందర్భంలో రైతన్న జరుపుకునే సంబురమే సంక్రాంతి పండుగని, నమ్ముకున్న భూతల్లికి రైతు కృతజ్ఞతలు తెలుపుకునే రోజే సంక్రాంతి పండుగ అని సిఎం అన్నారు.

**దేశ, రాష్ట్ర రైతాంగానికి సిఎం కెసిఆర్ సంక్రాంతి శుభాకాంక్షలు**

నేడు తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని పునరుజ్జీవింప చేసేందుకు చేపట్టిన కార్యాచరణతో తెలంగాణ పల్లెలు పచ్చని పంట పొలాలు, ధాన్యపురాశులు, పాడి పశువులు, కమ్మని మట్టి వాసనలతో సంక్రాంతి శోభను సంతరించుకుని వైభవోపేతంగా వెలుగొందుతున్నాయని సిఎం పేర్కొన్నారు.

రాష్ట్ర వ్యవసాయ రంగం సాధించిన ప్రగతి నేడు యావత్ దేశానికి మార్గదర్శనంగా నిలిచిందని సిఎం కెసిఆర్ అన్నారు. రాష్ట్ర వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేదిశగా లక్షలాది కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్న ఒకేఒక రాష్ట్రం తెలంగాణ అని ఆయన అన్నారు. తెలంగాణ అమలు చేస్తున్న రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత విద్యుత్, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి ఇప్పటి వరకు 2,16,000 కోట్లకుపైగా ప్రభుత్వం ఖర్చు చేసిందనీ సిఎం పేర్కొన్నారు. రైతుల సంక్షేమం పట్ల తెలంగాణ ప్రభుత్వానికున్న నిబద్ధతకు ఇది తార్కాణం అని సిఎం అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న విప్లవాత్మక రైతు సంక్షేమ వ్యవసాయ రంగ అభివృద్ధి కార్యాచరణతో నాడు రాష్ట్ర ఆవిర్భావం నాటికి 1 కోటీ 31 లక్షల ఎకరాలు మాత్రమే వున్న సాగు విస్తీర్ణం, నేడు 2 కోట్ల లక్షల ఎకరాలకు పెరిగిందన్నారు.

ఇది దేశ వ్యవసాయ రంగంలో విప్లవాత్మక పరిణామమని సిఎం తెలిపారు. ఒకనాడు దండుగ అన్న వ్యవ సాయం తెలంగాణలో నేడు పండుగ అయిందని, వ్యవసాయ రంగాన్ని నమ్ముకుంటే జీవి తానికి ధోకా లేదనే విశ్వాసం తెలంగాణ రైతుల జీవితాల్లో తొణికిసలా డుతున్నదని, ఇదే విశ్వాసాన్ని దేశ రైతాంగంలో పాదుకొల్పుతామని సిఎం స్పష్టం చేశారు.

ఈ దిశగా యావత్ భారత ప్రజల సహకారంతో, సమష్టి కృషితో దేశ వ్యవసాయ రంగ నమూనాను సమూలంగా మార్చి గుణాత్మక అభివృద్ధికి బాటలు వేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలంతా మకర సంక్రాంతి పండుగను సుఖ సంతోషాలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలనీ, ప్రతీ ఇల్లు సిరిసంపదలతో తులతూగాలని సిఎం కెసిఆర్ ఆకాక్షించారు.

## చంద్రబాబు కొంతమంది వ్యక్తులను ఇంకా నమ్ముతున్నారు: ఎంపి కేశినేని

### వచ్చే ఎన్నికల్లో తన తమ్మునికి ఎంపి సీటిస్తే మద్దతు ఇవ్వను

**విజయయవాడ,జనవరి16,ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబు కొంతమంది వ్యక్తులను ఇంకా నమ్ముతూ పార్టీ ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నారని విజయవాడ లోక్‌సభ నియోజకవర్గ సభ్యుడు, టిడిపి నేత కేశినేని శ్రీనివాస్(నాని) ఆవేదన వ్యక్తం చేసారు. తన తమ్ముడి లాంటి సెక్స్‌రాకెటర్లు, కాల్ మనీ మాఫియా లీడర్లు, చార్లస్ శోబ్‌రాజ్ కన్నా హీనమైన వాళ్లను చంద్రబాబు ఎవ్వరి మాటలో విని ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. పార్టీ అంటే తనకు గౌరవం, అభిమానమన్నారు. టిడిపి అభ్యర్ధి గానే తాను గెలిచానన్నారు. తాను చేసిన మంచి పనులు నచ్చి జనం తనకు అండగా నిలిచారన్నారు. పార్టీలో అతి ప్రముఖులుగా ముద్రలు వేసుకున్న నాయకులు ఎన్నికల్లో గల్లంతయ్యారన్నారు. వాళ్లకి మళ్లీ గెలిచే అవకాశాలు లేవన్నారు. వాళ్ల మాటలకు ప్రాధాన్యతను ఇస్తే తాను ఎలా మద్దతును ఇస్తానన్నారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామకు చెందిన వార్డు మాజీ కౌన్సిలర్ కొంగర కాలేశ్వరరావు వర్దంతి కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తమ నాయకున్ని తాను గౌరవిస్తానన్నారు. తనకు టిక్కెట్ ఇవ్వకుండా ఎవ్వరికి ఇచ్చిన మద్దతును ఇస్తానన్నారు. అంతే తప్ప తన తమ్ముడికి సీటు ఇస్తే మద్దతు ఇవ్వనన్నారు. పార్టీ కార్యకర్తల సమావేశాలకు ప్రోటోకాల్ పాటించకుండా అతన్ని ఎలా ఆహ్వానిస్తున్నారు .పార్టీ నేతలకు ఇవి పట్టవా? అని ప్రశ్నించారు.

ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరు పోటీ చేసే అవకాశం ఉందన్నారు. సీటు ఆశించవచ్చునన్నారు. దావూద్ ఇబ్రహీం, రియల్ ఏస్టేట్ మోస గాడు, చీటరు, పేకాట క్లబ్బులు నిర్వహించే కేశినేని చిన్ని ఎంపీ అభ్యర్థా? నేను మద్దతు ఇవ్వాలా? అది జరుగదన్నారు. తెలుగుదేశం పార్టీని ప్రక్షాళన చేయాలని, లేని పక్షంలో పరిస్థితి ఎప్పటిలా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలోనే కొందరు టిడిపి కార్యకర్తలతో ఆయన ప్రైవేటుగా మాట్లాడుతూ పార్టీ పరిస్థితి ఇలా ఉంటే, ఎవ్వరితో పొత్తులు పెట్టుకున్నా మళ్ళీ జగనే వస్తాడని కేశినేని వ్యాఖ్యానించారు. తనకు రాజకీయాల పట్ల ఒక స్పష్టత్తో వచ్చానన్నారు.

మంచి చేయడానికి తాను రాజకీయాల్లోకి వచ్చానన్నారు. అవతల ఉంది వ్యూహకర్త,. ఆచితూచి అడుగు వేస్తాడు. మన నేత ఎవ్వరోచెప్పిందింటాడని నాని మిత్రులతో అన్నట్లు సమాచారం. కేశినేని నాని తన మాటల్లో మాజీ మంత్రి దేవినేని ఉమా, మాజీ ఎంఎల్‌సీ బుద్ద వెంకన్నపై మండిపడ్డారు. టిడిపి స్దానిక ఇంచార్జ్, మాజీ ఎంఎల్‌ఏ తంగిరాల సౌమ్య నాని సోదరుడు కేశినేని చిన్నికి మద్దతు ఇస్తున్నారు. పార్టీ ఫ్లేక్సీలపై నాని ఫోటో బదులుగా చిన్ని ఫోటో వేస్తున్నారు.

**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL- II**
**1st FLOOR, TRIVENI COMPLEX, ABIDS, AT: HYDERABAD**
**OA/764/2022**
**ICICI BANK LIMITED** **...Applicant**
**AND**
**Ramavath Thavrya & Others** **...Defendants**

**To,**
1. Ramavath Thavrya, S/o. Ramavath Narayana, Aged: 37,Occ. Busoness, R/o. H. No. 1 - 112/23/A-1, Nadigdda Thanda, Near Sony Garden, Miyapur, Hyderabad, Telangana- 49, thavarya3587@gmail.com, Mobile No. 9848633587 **(Borrower)**
2. Ramavath Chinna Jatavath, W/o. Badariya, Aged: 32, Occ. House Wife, R/o. H. NO. 1-112/23/A-1, Nadigadda Thanda, Near Sony Garden Miyapur, Hyderabad, Telangana-49, thavarya3587@gmail.com, Mobile No. 9177211725. **(Co- Borrower)**
3. Jatawath Shanker, S/o. Takya Jatawath Aged: 37, Occ. Service, R/o. H. No. 2-46, Edugutla Thanda, Madhanpally, Near Hanuman Temple, Peddarevally, Balanagar, Mahabubnagar, Telangana- 509408, sankarnaik@gmail.Com, Mobile No. 83744652433 **(Guarantor)...Defendants**

**SUMMONS BY WAY OF PAPER PIBLICATION**

Please take the summons in the above O.A. filed by the Applicant for Recovery of Money of **Rs. 28,03,482.00/- (Twenty Eight Lakhs Three Thousand Four Hundred and Eighty Two Only) Ps as ON 12.05.2022,** Against the Defendants No 1 to 3. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"VAARTHA"** Telugu edition daily newspaper in " HAYDERABAD" edition and posted the matter **24.02.2023**

in accordance with sub-section (4) of section 19 of the act, you, the defendants are directed as under:
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) to disclose particulars of properties or assets other than properties and assets specifed by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and /or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on 24.02.2023 at 10:30 a.m. at Debts Recovery Tribunal- II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad- 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence. Given under my hand and seal of this Tribunal on this day 10th of January, 2023.

**(By Order of the Court)**
**Registrar**
**Debts Recovery Tribunal- II**
**Hyderabad.**

## మామండూరు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

### ఇద్దరు మృతి, ఏడుగురికి గాయాలు, ఒకరి పరిస్థితి విషమం

**రేణిగుంట, జనవరి 16 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా రేణిగుంట మండలం మామండూరు వద్ద కడప-రేణిగుంట జాతీయ రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా ఏడుగురికి గాయాలయ్యాయి. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. లారీ డ్రైవర్ లారీని రోడ్డుపై నిర్లక్ష్యంగా ఆపడం కారు డ్రైవర్ వేగంగా వచ్చి లారీని ఢీకొనడం వల్ల ఇద్దరు వ్యక్తులు ప్రాణాలు కోల్పోవడం, మరో ఏడు మంది గాయాలపాలవడం సంభవించిందని స్థానికులు అంటున్నారు. వివరాలు ఇలా... హైదరాబాద్‌కు చెందిన నాగేష్, శ్రవణ్, లక్ష్మీనారాయణ, అపర్ణ, స్వాతి, సంజన, రాధిక, శరత్‌కుమార్ కారులో డ్రైవర్ శీనులు తిరుమల, తిరుమన్నామలై, తదితర ప్రాంతాలను దర్శించడానికి బయలుదేరారు. మీరు వస్తున్న కారు రేణిగుంట మండలం కుక్కల దొడ్డి గ్రామం దాటి మామండూరు సమీపిస్తుండగా రోడ్డుపై ఆగి ఉన్న లారీని ఢీకొంది. ఈ ప్రమాదంలో కారు పూర్తిగా నుజ్జయింది. నాగేష్(47), శ్రావణ్(19) అక్కడికక్కడే మృతి చెందారు. ఏడు మంది గాయపడ్డారు. వీరిలో సంజన(19) పరిస్థితి విషమంగా ఉంది. విషయం తెలుసుకున్న రేణిగుంట అర్బన్ సీఐ సుబ్బారెడ్డి ఆదేశాల మేరకు ఎస్ఐ ఈశ్వరయ్య తమ సిబ్బందితో హుటాహుటిన సంఘటనా స్థలంకు చేరుకున్నారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం తిరుపతి రుయాకు తరలించారు.

## రాజ్‌భవన్.. సంక్రాంతి వేడుకల్లో గవర్నర్ తమిళిసై

### వేడుకల్లో పొంగలి వండి, వడ్డించారు

### మలక్‌పేట ఘటన బాధాకరం, కొన్ని ప్రశ్నలు ఉన్నాయి



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 16:** మలక్‌పేట ఆసుపత్రి ఘటనపై గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ ఆవేదన వ్యక్తం చేశారు. మలక్‌పేట ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పు కోసం వచ్చిన ఇద్దరు మహిళలు మరణించడం బాధకరమని గవర్నర్ పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మలక్‌పేట ఆసుపత్రిని సందర్శించాలని అనుకున్నానని, పండుగ కారణంగా వెళ్లలేకపోయానని చెప్పారు. ఈ ఘటనలో గైనకాలజిస్ట్‌గా తనకు కొన్ని ప్రశ్నలు ఉన్నాయన్నారు. తెలంగాణ రాజ్‌భవన్‌లో సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి. అధికారులు, సిబ్బంది, గవర్నర్ తన కుటుంబ సభ్యులతో కలిసి సంక్రాంతి వేడకల్లో పాల్గొన్నారు. స్వయంగా పొంగలి వండి అందరికీ వడ్డించారు. తర్వాత ఆమె మీడియాతో మాట్లాడుతూ అందరూ ఆరోగ్యంగా ఉండాలని, సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. మలక్‌పేట ఆసుపత్రిలో బాలింతల మృతి బాధాకరమని తెలిపారు. గతంలో కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సల సమయంలోనూ నలుగురు మరణించారని ఆమె గుర్తు చేశారు. రాష్ట్రంలో జనాభాకు అనుగుణంగా వైద్య రంగంలో వసతులను మరింతగా మెరుగుపరచాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం పంపిన బిల్లులు తన వద్ద పెండింగ్‌లో లేవని, పరిశీలనలో ఉన్నాయని మీడియా ప్రశ్నలకు సమాధానంగా గవర్నర్ తెలిపారు. బిల్లుల విషయంలో అన్ని అంశాలను పరిగణలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వివాదాలతో ఉద్యోగ నియామకాలు ఆలస్యం కావొద్దన్నదే తన ఉద్దేశ్యమన్నారు. ఈ తరహా విధానాలపై గతంలో న్యాయస్థానాలు అభ్యంతరం వ్యక్తం చేశాయని చెప్పారు. యూజీసీ కొన్ని అంశాలను ప్రస్తావించిందని తమిళిసై.... న్యాయపరమైన చిక్కులు లేకుండా చూసుకోవాలన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రప్రజలకు ఆమె సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రజలు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.

# శివరాత్రిని మరిపించిన శ్రీకాళహస్తి

## పండగ సెలవులతో భారీగా పెరిగిన భక్తుల రద్దీ



శివయ్య దర్శనం కోసం ఆలయంలో నిరీక్షిస్తున్న భక్తులు

**శ్రీకాళహస్తి,జనవరి 16 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీ శ్వరాలయం సోమవారం భక్త జనులతో కిట కిట లాడింది. సాధారణంగా తమిళనాడు, కర్నాటకల నుంచి భక్తులు తండోపతండాలుగా శ్రీకాళహస్తీ శ్వరుని సన్నిధిలో రాహుకేతుదోష నివారణ పూజలు జరుపుకోవటం ఆనవాయితి. వరుసగా సంక్రాంతి పండగ సెలవులు రావటంతో శివయ్య దర్శనానికి భక్తులు పోటెత్తారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో శివరాత్రిని మరిపించే విధంగా భక్తులు తరలి వచ్చారు. ఎటు చూసినా శివనామ శ్మరణతో మార్మోగింది. ప్రభుత్వాలు మారుతున్నా పాలకమండళ్లు వస్తున్నా సాక్షాత్తు ఈ నియోజక వర్గానికి మంత్రి ప్రాతినిద్యం వహిస్తున్నా కోట్లు ఆదాయాలు కుమ్మరిస్తున్న భక్తులకు బస సదు పాయం, పార్కింగ్ సదుపాయం లేక తల్లడిల్లు తున్నారు. కొత్తగా నిర్మించిన 125గదుల సత్రాల సమాచారం ఇవ్వటంలో అధికారుల వైఫల్యం స్పష్టంగా కనబడుతుంది. ఆదివారం రాత్రి నుంచే పట్టణంలోని అన్ని అతిధి గృహాలు నిండాయి. ఎక్కడా బస సదుపాయం లేక భక్తులు చలిలో తిప్పలు పడ్డారు. పలువురు స్థుపద మండపమే స్టార్ హోటల్స్‌గా భావించి ముడుక్కున్నారు. శని, ఆది, సోమవారాల్లో రాహు కాలంలో ఇసుకేస్తే రాలనంత జనం వస్తారు. సోమవారం కనుమ పండగకావటంతో చుట్ట పక్కల గ్రామాలనుంచివచ్చిన భక్తజనం మధ్యాహ్నాం పలు వురు దూరప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు తాము తెచ్చుకున్న పులిహోర, ఇతర ఆహారాన్ని కోట మండపం, స్థుపద మండపంలో భోంచేయటం కనిపించింది. ఆదివారం రాత్రి నుంచి శ్రీకాళహస్తి పట్టణంలోని లాడ్జిలు, అతిధి గహృహాలు ఫుల్ అయ్యాయి. ఓ వైపు వాతావరణం చలిపులి మంచు కురిపిస్తున్నా తమిళనాడు నుంచి భక్తులు తండోప తండాలుగా తరలి వచ్చారు. సువర్ణముఖి నదిలో నీరు నిల్వ ఉండటంతో ఎంచక్కా స్నానమాచరించి జలవినాయకుని దర్శించుకొని మోక్షగోపురం గుండా వాయులింగేశ్వరుని దర్శనానికి వచ్చారు. ఉదయం రాహుకాలంలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకొనుటకు తండోపతండాలుగా భక్తులు బారులు తీరారు. రూ 500 వద్ద రద్దీ అధికంగా కనబడింది. అలాగే రూ.750 పూజల వద్ద నుంచి టిక్కెట్లు జారి చేసే కౌంటర్ వరకు భక్తులు రాహుకాల సమయంలో పూజలు జరిపించు కొనుటకు నిరీక్షించటం కనబడింది. ఆలయ ఆవ రణలో ఎక్కడ చూసినా భక్త జన సందోహం కనబ డింది. భక్తుల సౌకర్యార్థం గతంలో పని చేసిన ఇఒ వికెసాగర్‌బాబు స్థుపద మండపం నుంచి సన్నిధి వీధి వరకు గల దేవస్థానం దారిలో శాశ్వత చలువ పందిళ్ళు వేయించారు. దాంతో భక్తులు చలువ పందిళ్ల కింద తలదాచుకున్నారు. అలాగే మంచినీటి సదుపాయం కల్పించటంతో సెదతీర్చుకున్నారు. సామాన్య భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన నిత్యాన్నదాన పథకంలో వేలది మందికి భోజన వసతి కల్పించారు.

**క్యూలైన్లలో భక్తుల తిప్పలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి రెండు రోజుల నుంచి విశేష సంఖ్యలో తమిళనాడు, కర్నాటక నుంచి భక్తులు తండోపతండాలుగా తరలి వస్తున్నారు. పాఠశాలలు కళాశాలకు పండగ సెలవులు రావటం, ఆలయాల సందర్శనకు తల్లి దండ్రులు చొరవ చూపినట్లు తెలుస్తుంది. అయితే వారికి బస సదు పాయం కల్పించటంలో దేవస్థానం అధికారులు నిస్సహాయతను వ్యక్తంచేస్తున్నారు. దక్షిణ గోపురం నుంచి వచ్చే భక్తుల సంఖ్య కూడా గణనీయంగా పెరుగుతుంది. కొత్తగా ఆలయంలోఏర్పాటు చేస్తున్న క్యూలైన్ల పద్దతి చక్కగా నడుస్తుంది. భక్తులు అభిషేకాల సమయాల్లో తప్ప మిగిలిన సమయాల్లో ఎంతో చక్కగా దర్శనం చేసుకుంటున్నారు.

**కాలభైరవ ఆలయంలో భక్తుల సందడి:**

శ్రీకాళహస్తి ఆలయానికి వచ్చే భక్తుల్లో అధిక శాతం మంది పరిసరాల్లోని అనుబంధ ఆలయాలకు వెళ్ళి దర్శించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో దక్షిణ భాగాన ఉన్న శుకబ్రహ్మాశ్రమం, మణికంఠేశ్వ రాలయం, దక్షిణ కాళిమాత ఆలయం, కాలభైరవ ఆలయం, వేయి లింగాల కొనలకు విశేష సంఖ్యలో వెళుతున్నారు.

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

NIT.No.45/EE(R&B)/CBD/DB/HD/e-proc/22-23/1051, తేది: 13.01.2023

పనుల సంఖ్య: (04), ECV: రూ.3,35,068/-, డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 13.01.2023 సా.5.00 గం. నుండి, డౌన్‌లోడ్ ముగింపు తేది: 18.01.2023 సా.5.00 గం., బిడ్ తెరుచు తేది: 19.01.2023 ఉ.10.30 గం నుండి, ఫోన్ నం: 9440818112. తదుపరి వివరాలను https://www.eprocurement.gov.in/ ను దర్శించండి.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (R&B), సెంట్రల్ బిల్డింగ్స్ డివిజన్, హైదరాబాద్

DIPR.No.3173-DP/CL/Advt/1/2022-23, తేది: 16.01.2023

వార్త

సముద్ర తీరాన్ని దాటిపోయేవారు భిన్న ప్రదేశాలను మారుస్తారే కాని, తమ అభిప్రాయాన్ని మాత్రం మార్చుకోరు.
-హోరేస్

# పర్యావరణ పరిరక్షణే పరిష్కారం!

తమలపాకుతో నువ్వొట్లంటే, తలుపు చెక్కతో నేనట్లంట అన్నట్లుగా ఉంది మానవుడి చర్యలకు ప్రతిచర్యలుగా ప్రకృతి వ్యవహరిస్తున్నతీరు. పర్యావరణానికి మానవుడు ఎంత నష్టం చేస్తున్నాడో అంతకు రెట్టింపు స్థాయిలో ప్రకృతి విరుచుకుపడుతున్నది. ఇప్పుడు తాజాగా ఉత్తరాఖండ్‌లోని జోషీమఠ్‌లో నేల కుంగిపోయి నివాసగృహాల్లో ఏర్పడిన పగుళ్లు సర్వత్రా ఆందోళన కలిగిస్తున్నాయి. ఆ భవనాలు ఏ క్షణంలోనైనా కూలిపోవచ్చునని, భూమి కుంగుబాటు, మరికొన్ని ఇళ్లకు కూడా వ్యాపించవచ్చునని సంకేతాలు వెలువడడంతో అక్కడి నుంచి ప్రస్తుతం పెద్ద సంఖ్యలో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. సహాయకచర్యలను ప్రధానమంత్రి స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. మరొకపక్క డెహ్రాడూన్‌లోని వాడియా హిమాలయ భూగర్భశాస్త్ర సంస్థ, జియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, ఐఐటిరూర్కీ తదితర పరిశోధక బృందాలు సంయుక్తంగా ఉత్తరాఖండ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ శాఖ ఉన్నత అధికారవర్గాలతో కలిసి జోషీమఠ్‌లో చేపట్టాల్సిన చర్యలపై కసరత్తు మొదలుపెట్టారు. ప్రకృతితో పాటు మానవుడి చర్యల కారణంగా ఈ విపత్కర పరిస్థితులు ఏర్పడుతున్నాయనేది కాదనలేనివాస్తవం. ఉత్తరాఖండ్‌లోని జోషీమఠ్ భారతదేశానికి సంబంధించి ఎంతో పవిత్రమైన ప్రదేశంగా హిందువులు భావిస్తారు. ఆది శంకరాచార్యులు స్థాపించిన నాలుగు మఠాలలో ఉత్తరాదిన జోషీమఠ్ చాలా ముఖ్యమైనది. హిమాలయపర్వత సానువుల్లో ఉన్న ఈ మఠానికి ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాముఖ్యత ఉంది. కేదారినాథ్, బద్రినాథ్‌లకు ఈ మఠం ముఖద్వారంగా భావిస్తారు. ఇప్పుడు అలాంటి పవిత్రమైన మఠం ఉనికే ప్రశ్నార్థకంగా మారడంతో అందరిలో ఆందోళన వ్యక్తమవుతున్నది. ఇది ఇప్పటికిప్పుడు జరిగిన విపత్తు కాదని, గత కొన్నేళ్లుగా అక్కడ ఆప్రాంతంలో అభివృద్ధి కోసమో, లేక ఇతర కారణాలతో ఇష్టానుసారంగా తవ్వకాలు, నిర్మాణాలు జరగడంవల్ల ఈవిపత్తు దాపురించిందని పర్యావరణ శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు. వాస్తవంగా ఈ మఠం సమీపంలో దాదాపు ఐదువేల భవనాలు, నివాస స్థలాలు ఉండగా, ఇప్పుడు వాటిలో ఆరేడువందల భవనాలకు బీటలు వారాయి. అవి ఏ క్షణంలోనైనా కూలిపోవచ్చునని నిపుణుల హెచ్చరికలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉరుకులు, పరుగులు పెడుతున్నాయి. విపత్కర నివారణ విభాగం నిపుణులతో చర్చలు జరిపిన ప్రధానమంత్రి ఆ రాష్ట్రప్రభుత్వం సందర్శకులకు రక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గతంలో ఆ ప్రాంతంలో చేపట్టిన ప్రాజెక్టుపట్ల కూడా ప్రజల్లో వ్యతిరేకత వ్యక్తమయింది. ముఖ్యంగా ఉత్తరాఖండ్‌లో చేపట్టిన చార్‌ధామ్ రైల్వే ప్రాజెక్టుపై అప్పట్లో తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. బద్రినాథ్, కేధారినాథ్, యమునోత్రి, గంగోత్రిలను కలుపుతూ గఢ్వాల్ ప్రాంతంలో రైల్వేలైన్ నిర్మించాలని 2014లో కేంద్రం తలపెట్టింది. 327 కిలో మీటర్ల పొడవైన ఈ రైల్వేలైన్ 61సొరంగాలు, 59 వంతెనలు, 21 కొత్త రైల్వేస్టేషన్‌లు నిర్మించాలని 2024నాటికి పూర్తి చేయాలని పనులు ప్రారంభించారు. వాస్తవంగా చూస్తే గఢ్వాల్ ప్రాంతంలోనే రిషికేశ్-కర్ణప్రయాగ్‌లమధ్య మీటర్‌గేజ్ రైల్వేలైన్ నిర్మాణానికి 1925లోనే ఆనాటి బ్రిటిష్ పాలకులు సర్వే నిర్వహించారు. గఢ్వాల్ కొండలు చాలా పెలుసువైనవని విరిగిపడే అవకాశాలున్నాయని భూ విజ్ఞాన శాస్త్రజ్ఞులు అభిప్రాయం వెల్లడిస్తూ అప్పట్లో ఈ ప్రాజెక్టును తిరస్కరించారు. డార్జిలింగ్, సిమ్లా, ఊటీల్లో మీటర్‌గేజ్ నిర్మాణానికి అదే శాస్త్రజ్ఞులు అప్పట్లో ఆమోదించారు. వెనుకబడిన ప్రాంతంలో ఈ రైల్వే ప్రాజెక్టులతో ఆర్థిక కార్యకలాపాలు జోరందుకుంటాయని కొందరు ఆహ్వానిస్తుంటే, మరికొందరు దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. వర్షాకాలంలో కుంభవృష్టిల వల్ల గఢ్వాల్ కొండచరియలు విరిగిపడుతుండడం సాధారణమైపోయింది. 2013జూన్‌లో కురిసిన వర్షానికి సమోలిజిల్లా కేధారినాథ్‌లో పెద్దసంఖ్యలో మరణాలు సంభవించిన వందల సంఖ్యలో జనం అదృశ్యమయ్యారు. ఇక 1970 జులైలో ఇదే జిల్లా రుద్రప్రయాగ్‌లో కురిసిన వర్షం తీవ్రవిషాధాన్ని మిగిల్చింది. ఈ ప్రాంతం భూకంపానికి నెలవేనని శాస్త్రజ్ఞులు ఎప్పటి నుంచో చెప్తున్నారు. గత వందేళ్లలో ఎన్నో చిన్న, పెద్ద, తీవ్రస్థాయి భూకంపాలు సంభవించాయి. ప్రధానంగా 1991, 1999లో వచ్చిన రెండు భూకంపాలు భారీనష్టాన్నే కలిగించాయి. 1991 అక్టోబరులో సంభవించిన భూకంపం ఒక్కటే దాదాపు పదిహేనువందల మందికిపైగా ప్రాణాలు తీసింది. మరోపక్క ఉత్తరాఖండ్‌లో నలభైఐదుకుపైగా హైడ్రోపవర్ ప్రాజెక్టులు పనిచేస్తుండగా మరో రెండువందలకుపైగా ప్రతిపాదనలు ఉన్నాయి. వీటి నిర్మాణం కోసం భవిష్యత్తులో మరిన్ని పేలుళ్లు జరపవలసి వస్తుంది. అవి గఢ్వాల్ కొండల పటిష్టతను దెబ్బతీసే ప్రమాదముందని శాస్త్రవేత్తల హెచ్చరికలను పట్టించుకోవాల్సిన అవసరం కూడా ఉంది. అభివృద్ధి పేరుతో జరుగుతున్న విధ్వంసమే ప్రకృతి బీభత్సానికి కారణమవుతుందని శాస్త్రజ్ఞుల వాదనను ప్రస్తుతం జోషీమఠ్‌లో జరుగుతున్న పరిణామాలు బలం చేకూరుస్తున్నాయి. అక్కడేకాదు ప్రపంచవ్యాప్తంగా చూసినా భారతదేశంలో చూసినా వాతావరణంలో మార్పుల పెనుప్రభావాలు పుడమిపై విరుచుకుపడుతున్నాయి. ఆక్రమంలోనే ప్రకృతి విపత్తులు రోజురోజుకు పేట్రేగిపోతున్నాయి. ప్రకృతి విపత్తుల వల్ల గత యేడాది దేశవ్యాప్తంగా వేలాది మంది అసువులుబాసారు. మరెన్నో విధ్వంసాలు జరిగి లక్షలాది కోట్లరూపాయల నష్టం వాటిల్లింది. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్రాల పాలకులు సంయుక్తంగా ఆలోచించి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అడుగులు వేయాలి.



మానవాళిని నాశనం చేసే మహాప్రళయం యుద్ధం. అది మతాన్ని, రాజ్యాన్ని, కుటుంబాలను నాశనం చేస్తుంది. అంతకంటే ఏ కీడయినా మేలే.

మార్టిన్ లూథర్



ఒకే శత్రువుతో అనేకసార్లు యుద్ధం చేయవద్దు. అలా చేస్తే నీ యుద్ధకళలన్నీ అతనికి నేర్పుతావు.

నెపోలియన్ బోనపార్టే

## ప్రజావాక్కు



### ప్రజాధనం వృధా!

రాష్ట్ర హైకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం కోర్టు ధిక్కరణ వ్యాజ్యాలు నాలుగు వేలకు పైగా చేరుకున్నట్లు పత్రికల్లో వార్తలు వస్తున్నాయి. అంటే కోర్టు తీర్పుఇచ్చినా బాధితులకు న్యాయం జరగడంలేదన్నది స్పష్టమవుతున్నది. మరోవైపు బాధ్యులైన అధికారులు విధులు పక్కనబెట్టి కోర్టు విచారణకు వస్తున్నారు. ఈ విధంగా వారి కాలమంతా వృధాఅవటంతో ప్రజల సమస్యలకు పరిష్కారం లేకుండా పోతున్నది. ప్రజలు అసలు కోర్టును ఆశ్రయించాల్సిన పరిస్థితి ఎందుకువస్తుంది. కోర్టుతీర్పు ఇచ్చినా, తీర్పు అమలు జరగనప్పుడు న్యాయవ్యవస్థ ఉనికి ప్రశ్నార్థకం అవుతుంది? ఆశ్చర్యకరంగా రాష్ట్రంలో ఏమేధావి ఈ దుస్థితిపై పెదవి విప్పడం లేదు. ఇది మరో దౌర్భాగ్య పరిస్థితిగా భావించాలి. ఇలాంటి వ్యాజ్యాల్లో కనీసం కోర్టు ఖర్చులను బాధ్యులైన అధికారుల నుంచి రాబట్టాలి.

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### కార్యాలయాల ఏర్పాటు ఎప్పుడు?

రాష్ట్రంలోని కోస్తాప్రాంతం ప్రజలసౌలభ్యం కొరకువిజయవాడ, విశాఖపట్నంలో లోకాయుక్త జోనల్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర లోకాయుక్త రాష్ట్రప్రభుత్వాన్ని కోరి సంవత్సరకాలం గడిచిపోయింది. అయినా పభుత్వంవైపు నుంచి ఎటువంటి స్పందనలేదు. మూడు రాజధానులు, పాలన వికేంద్రీకరణతోనే అభివృద్ధి సాధ్యం అంటున్న పాలకులు లోకాయుక్త జోనల్ కార్యాలయాలను వెంటనేవిజయవాడ, విశాఖలో ఏర్పాటు చేయాలి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కూడా బేషుగ్గా ఉందని ముఖ్యమంత్రి చెప్పారు. ఇంకా ఆలస్యం చేస్తే ముఖ్యమంత్రి గారి విశ్వసనీయత మరింత తగ్గుతుంది. ప్రభుత్వ పాలనపై ప్రజల్లో నమ్మకం సన్నగిల్లుతుంది.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### సముద్రజలాల కాలుష్యం అరికట్టాలి

తీరప్రాంతాల్లో ఇష్టానుసారం ఏర్పాటు చేస్తున్న పలు ఫార్మా కంపెనీలు రసాయన వ్యర్థాలను సముద్రంలోకి విడిచిపెడుతుండడం వల్ల మత్స్య సంపద నశించిపోతుంది. తద్వారా మత్స్యకారుల జీవనానికి విఘాతం ఏర్పడుతుంది. పట్టణాల్లో చెత్తాచెదారాన్ని, ప్లాస్టిక్ వ్యర్థాలను టన్నుల కొద్దీ ట్రాక్టర్ల ద్వారా తెచ్చి నిత్యం సముద్రాలలో పడివేయడంతో సముద్రజలాలు కాలుష్యం అవుతున్నాయి. సముద్రజలాల కాలుష్యాన్ని అరికట్టేవిషయంలో ప్రజల్లోఅవగాహన కల్పించాలి. సంబంధిత అధికారులు స్పందించి సముద్రజలాల కాలుష్యాన్ని అరికట్టాలి.

-తూలుగు రమణారావు, విజయనగరం జిల్లా

### వెయ్యినోటు ముద్రించాలి

2016లో నోట్లరద్దులో భాగంగా రద్దుఅయిన వెయ్యి రూపాయలనోటుని ఇప్పటివరకు ప్రభుత్వం తిరిగి ముద్రించకపోవడం ప్రజలకి అసౌకర్యం కలిగిస్తోంది. రద్దు చేసిన ఐదు వందల నోటుతోపాటు కొత్తగా రెండువేల నోటుని వెంటనే ముద్రించినప్పటికీ వెయ్యినోటుని మాత్రం ప్రభుత్వంఇప్పటివరకు ఎందుకు విడుదల చేయలేకపోయిందో అర్థం కావడం లేదు. గత రెండేళ్ల క్రితమే రెండువేల నోటుని ముద్రించడం ఆపేశామని రిజర్వు బ్యాంక్ ప్రకటించింది. వెయ్యి నోటు చెలామణిలో లేక అనేక వ్యాపార లావాదేవీల్లో ప్రజలు చాలారకాల ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కాలంగా రెండువేల నోటు కూడా మార్కెట్లో కనిపించకుండాపోయింది. బ్యాంకులు, ఎటిఎంలలో కూడా రెండువేల నోటు కనిపించడం లేదు. పెద్ద, పెద్ద వ్యాపారాలు, లావాదేవీల్లో ఐదువందల నోట్లని వాడటం చాలా అసౌకర్యంగా ఉంటోంది. ఇప్పటికైనా ప్రజల కనీస అవసరాల్ని దృష్టిలో పెట్టుకుని కేంద్రప్రభుత్వం వెంటనే కొత్త వెయ్యి రూపాయల నోటుని తయారు చేసి విడుదల చేయాలి.

-పసునూరి శ్రీనివాస్, మెట్‌పల్లి, జగిత్యాలజిల్లా

### మధ్యాహ్నభోజన నాణ్యత పెరగాలి

రాష్ట్రంలోప్రభుత్వపాఠశాలల్లో మధ్యాహ్నభోజనపథకం అమల్లో పలుఅవకతవకలు జరుగుతున్నట్లు విజిలెన్స్ తనిఖీల్లో వెల్లడయింది. భోజనం నాసిరకంగా ఉండటంతో చాలా మంది విద్యార్థులు ఇంటినుంచిభోజనం తీసుకువస్తున్నట్లు గుర్తించారు. సమస్యకు మరో కోణం ధరలు పెరిగినా ప్రభుత్వం నిర్వాహకు లకు ఆమేరకుపెంచకపోవడం, సకాలంలో బిల్లులు చెల్లించక పోవడం ప్రధానకారణాలు. వాస్తవపరిస్థితి ఇలాఉంటే ప్రభుత్వం జగనన్న గోరుముద్దలు, విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు అంటూ కోట్లరూపాయల ఖర్చుతో భారీ ప్రకటనలు ఇవ్వడం సిగ్గుచేటు.

-జి.భారతీదేవి, ఏలూరుజిల్లా

### వైట్‌పేపర్ రివల్యూషన్

చైనీయులు దేశంలో తమకు ఏమాత్రం స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు లేవనిచెప్పేందుకు అనుసరిస్తున్న వైట్‌పేపర్‌రివల్యూషన్ ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తుంది. చైనాలో కొవిడ్‌ను కట్టడి చేసేందుకు జిన్‌పింగ్‌ప్రభుత్వం తీసుకువచ్చిన జీరోకొవిడ్ పాలసీని ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. అక్కడివిద్యార్థులు, యువత ప్రభుత్వ తీరుకు నిరసనగా తెల్ల కాగితాలను ప్రదర్శిస్తూ నిరసనకు దిగుతున్నారు. అక్కడి వాస్తవపరిస్థితులను ప్రపంచానికి తెలియచేయడానికి ప్రయత్నిస్తున్న విదేశీ మీడియా ప్రతినిధులను తిట్టికొట్టి వేధించడం, తిప్పి పంపడం వంటి చర్యలు దారుణం.

-సి.చంద్రశేఖర్, నెల్లూరుజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఆర్థిక సుడిగుండంలో ప్రపంచం

అరాచక వాదం వలన ఏ దేశం అభివృద్ధి చెందదు. ప్రతీ దేశం తమకున్న వనరులతో ప్రజలకు మేలు చేయాలి. ఉపాధి అవకాశాలను మెరుగుపరచాలి. అందివచ్చిన అవకాశాలను తెలివిగా వినియోగించుకోవాలి. యువశక్తి అభివృద్ధికి వరం. నైపుణ్యవంత మైన యువత వలన అభివృద్ధి శరవేగంతో ముందుకు దూసుకు పోగలదు. మద్యం, డ్రగ్స్ వంటి వ్యసనాలకు యువత దూరంగా ఉండాలి. ప్రస్తుతం ప్రపంచ దేశాలు ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభ పరిస్థితులు భవిష్య ఆర్థికప్రణాళికల రూపకల్పనలు ఏవిధంగా ఉండాలో సూచిస్తున్నాయి. వర్తమాన ఆర్థికసంక్షోభం ప్రపంచానికి ఒక గుణపాఠం కావాలి. ఇకనైనా అన్ని దేశాలు అనవసరమైన అంశాలకు ప్రాధాన్యత నివ్వకుండా కలసికట్టుగా పనిచేసి ఈ ఆర్థిక సంక్షోభ సుడిగుండాన్ని దాటడానికి ప్రయత్నం చేయాలి.



సుంకవల్లి సత్తిరాజు

ఆర్థిక క్రమశిక్షణ పాటించకపోతే ఎంతటి ధనిక దేశాలైనా చితికిపోక తప్పదు. పైగా ఆర్థికమాంద్యం నెలకొన్న కష్టకాలంలో కూడా అప్పులపై ఆధారపడి, దుబారా వ్యయం చేయడం వలన సంభవించే పరిణామాలు ఊహాతీతం. ప్రపంచంలోని పలు దేశాలు ‘ఆర్థిక సంక్షోభం’ అనే ఊబిలో కూరుకుపోయాయి. గత కొద్ది సంవత్సరాలుగా కొవిడ్ మహమ్మారి వలన ఎన్నో రంగాలు ఆర్థికంగా దివాలా తీసాయి. మూలిగే నక్కపై తాటిపండు పడిన చందంగా రష్యా, ఉక్రెయిన్ల మధ్య గత సంవత్సరం నుండి కొనసాగుతున్న యుద్ధం వలన చమురు ధరలకు రెక్కలొచ్చాయి. ఇంధన రంగంలో స్వయం స్వావలంబన సాధించలేని దేశాలు చమురు ధరలను భరించలేక కకావికలమైపోతున్నాయి. వివిధ దేశాల్లో బ్యాంకింగ్ వ్యవస్థలు దివాలా తీసాయి. చమురు ధరల వలన అన్నిరంగాలు కుదేలైపోతున్నాయి. పాకిస్థాన్‌లో ముదిరిన ఆర్థికసంక్షోభం శ్రీలంకను తలపిస్తున్నది. ఉగ్రవాదానికి, ఆయుధాలకు విచ్చలవిడిగా ఆర్థిక వ్యయంచేసి, ఈ కష్టకాలంలో ప్రజల కనీస అవసరాలు తీర్చలేక పాకిస్థాన్ ఆర్థికంగా చిన్నాభిన్నమైపోయింది. వేర్పాటువాదం పెచ్చుపెరిగింది. ప్రజల్లో తిరుగుబాటు ప్రారంభమైనది. అప్పుల కోసం అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థల చెంత పాక్ పాదాక్రాంతమవుతున్నది. కనీవినీ ఎరుగని ఆర్థిక, రాజకీయ, వేర్పాటువాద ఛాయలు పాక్‌ను చుట్టుముడుతున్నాయి. భారత్‌పై ఏడు దశాబ్దాలకుపైగా సాగిస్తున్న ఉగ్రవాదం వలన పాక్ సాధించింది శూన్యం. చైనావలలో చిక్కుకుని తీవ్రంగా నష్టపోవడం వంటి పరిణామాలతో భవిష్య పాక్ ముఖచిత్రం అత్యంత భయంకరంగా మారే పరిస్థితులు కనిపిస్తున్నాయి. వెనిజులాలో ఆర్థికయుద్ధం కొనసాగుతున్నది. అరాచకాలు, హత్యలు, ఆకలిచావులు అక్కడ సర్వసాధారణ ప్రక్రియలుగా మారిపోయాయి. అక్కడి పాలకుల పుణ్యమా అని, 90శాతంపైగా ప్రజలు పేదరికంలోకి నెట్టబడ్డారు. వజ్రాలు, బంగారం, చమురు, నిక్షేపాలతో సుసంపన్న దేశంగా తులతూగవలసిన వెనిజులా నేడు ఒక శాపగ్రస్త దేశంగా రూపాంతరం చెందింది. ఆకలి కేకలు, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం వంటి సమస్యలతో ఆ దేశం అల్లకల్లోలంగా మారింది. ఇక మన పొరుగునున్న ద్వీపదేశమైన శ్రీలంకలో కొనసాగుతున్న ఆర్థిక సంక్షుభిత పరిస్థితులను గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. పెట్రోల్, గ్యాస్ ధరలు పట్టపగలే చుక్కలను చూపిస్తున్నాయి. కరెన్సీ ముద్రణ కష్టాలను తీర్చలేదు. ఔషధాల కొరత, నిత్యావసర వస్తువుల కొరతతో రెండు కోట్ల జనాభా సతమతమవుతున్నది. పేద, ధనిక, అనే తారతమ్యం లేకుండా ఆహారం కోసం, ఇతర నిత్యావసర సరుకుల కోసం, అనునిత్యం భారీ క్యూలైన్లతో ప్రజానీకం విసుగెత్తిపోతున్నది. ద్రవ్యోల్బణం విపరీతంగా పెరిగింది. ప్రజల కనీస అవసరాలు తీర్చలేక పాలకులు పడే ఇక్కట్లు వర్ణనాతీతంగా ఉన్నాయి. ఇబ్బడి ముబ్బడిగా పెరిగిన అప్పులతో, వాటిపై వడ్డీలు కూడా చెల్లించలేక, ప్రజలకు ఆహారం అందించలేక అన్నమో రామచంద్ర అని అలమటిస్తున్న శ్రీలంక దారుణ ఆర్థికపతనం చెందింది. కొవిడ్, రష్యా, ఉక్రెయిన్ల మధ్య యుద్ధం వంటి కారణాలే కాకుండా ఇప్పటివరకు దూరదృష్టి లేని ఆర్థికపోకడల వలన ఒక్కసారిగా వివిధదేశాల ఆర్థిక వ్యవస్థల్లోని మేడిపండు లాంటి అంతర్గత స్వరూపం బహిర్గతమైనది. పాతకాలం నాటి కరడుగట్టిన ఛాందస భావాలతో, పనికి మాలిన సిద్ధాంతాలతో ఆర్థిక విధ్వంసమే తప్ప అభివృద్ధి సాధ్యంకాదన్న సంగతిని వర్తమాన పరిస్థితులు తేటతెల్లం చేస్తున్నాయి. విద్య,




వైద్యం, ఉపాధి వంటి అంశాలపై దృష్టి సారిస్తేనే ప్రపంచ గమనం ఒడిదుడుకులు లేకుండా సాగుతుంది. ఆర్థిక వనరులను దుర్వినియోగపరచి, అభివృద్ధిని నిర్లక్ష్యం చేస్తే వినాశనం తప్పదు. పాకిస్థాన్‌లో చోటుచేసుకున్న పరిణామాలు ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ. అఫ్ఘానిస్థాన్‌లో కొనసాగుతున్న తాలిబాన్ల అరాచకవాదం ఆధునికంలో ఆటవికత్వాన్ని మైమరపిస్తున్నది. అఫ్ఘానిస్థాన్ కొంత కాలం తాలిబాన్ల నుండి విముక్తి చెంది, అమెరికా కనుసన్నల్లో పనిచేసే ప్రభుత్వాలు ఏలుబడిలోఉంది. కాబట్టి అక్కడ కొంత కాలం విద్య, అభివృద్ధి వంటి కార్యక్రమాల వలన ప్రజలు సుఖవంతంగా జీవించగలిగారు. తాలిబాన్ల పునఃప్రవేశంతో పరిస్థితులు మొదటికొచ్చాయి. బ్రిటన్ ‘బ్రెగ్జిట్’ ఫలితంగా యూరోపియన్ యూనియన్ నుండి వైదొలగడం వలన, కొవిడ్ సమస్యల వలన ఆ దేశ జనాభాలో నాలుగోవంతు మంది ప్రజలు పేదలుగా మారిపోయారు. బ్రిటన్‌లో కూడా చాలా సబ్సిడీలు ఉన్నాయి. అయినప్పటికీ ప్రస్తుత సంక్షోభంవలన అనేకమంది ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. బ్రిటన్‌లో ఆర్థిక మాంద్యం పెరిగింది. ధరలు పెరిగాయి. ప్రజల జీవన ప్రమాణాలు పడిపోతున్నాయి. ఇప్పటివరకు ప్రపంచంలో ఐదవ బలమైన ఆర్థికవ్యవస్థగా కొనసాగిన యు.కె స్థానాన్ని భారత్ ఆక్రమించింది. చైనాలో కూడా బయటకు చెప్పుకోలేనంత ఆర్థిక మాంద్యంఉంది. బ్యాంకులు దివాలా తీసాయి. చైనా ఇంకా కోవిడ్ నుంచి బయటపడలేదు. ప్రజల్లో పెద్దఎత్తున తిరుగుబాటు రావడం వలన కొవిడ్ నియంత్రణ సడలింపుల వలన కొవిడ్ వ్యాప్తి పెరిగి లక్షలాది మంది ప్రజలు మరణించారు. చైనా అప్పులు ఇబ్బడిముబ్బడిగా పెరిగాయి. అమెరికాలో కూడా ఆర్థిక మాంద్యం తీవ్రంగానే ఉంది. ఉద్యోగాలు ఊడిపోయాయి. ద్రవ్యోల్బణం పెరిగి ప్రజలు రోడ్డున పడుతున్నారు. ఆహార ఇంధన ధరలు పెరుగుతున్నాయి. ఫేస్‌బుక్, ట్విట్టర్లు, వంటి సంస్థలు కూడా కష్టాల్లో ఉన్నాయి. తమ ఖర్చులు తగ్గించుకుంటున్నాయి. ఇతర దేశాలతో పోల్చి చూస్తే భారతదేశం చాలావరకు భద్రంగా ఉందనే చెప్పాలి. ఆహార ధాన్యాలను ఇబ్బడిముబ్బడిగా పండించడం, వ్యవసాయ ప్రధానమైన దేశం కావడం, కష్టించేతత్వం భారతీయ సంస్కృతిలో ఒకభాగం కావడం వలన భారత్ చాలావరకు ఆర్థిక సంక్షోభ పరిస్థితులను తట్టుకుని నిలబడగలుగుతున్నది. వ్యవసాయ ప్రాధాన్యతను ఇకనైనా గుర్తించి ప్రోత్సహించాలి. గతంలో ప్రపంచంలోను, భారతదేశంలోను ఎక్కడికక్కడ వివిధరూపాల్లో ఆర్థిక వ్యవస్థలుండేవి. కుటీర పరిశ్రమలు, కులవృత్తుల వలన కుటుంబాలకు ఆదాయం సమకూరేది. ప్రభుత్వాలపై ఆధారపడే పరిస్థితులు నాడు కనిపించేవి కాదు. వస్తుమార్పిడి విధానంవలన కరెన్సీ కేవలం నామమాత్రంగా చెలామణిలో ఉండేది. వస్తువుల ఉత్పత్తి, అమ్మకం స్థానికంగా జరిగేది. ఇప్పటి మాదిరిగా అధికజనాభా అప్పట్లోలేదు. అన్నిరకాల పంటలు పండేవి. ఎవరికీ ఎలాంటి ఇబ్బంది లేని గ్రామీణ ఆర్థిక వ్యవస్థ నాటికాలంలో ఉండేది. అయితే ప్రపంచంలో అనేక మార్పులు సంభవించాయి. అన్నిదేశాల ఆర్థిక విధానాల్లో సమూల మార్పులు జరిగాయి. ప్రపంచంలో ఏచిన్న సంఘటన జరిగినా అది మొత్తం ప్రపంచాన్ని ప్రభావితం చేసేపరిస్థితులు నెలకొన్న దృష్ట్యా ప్రపంచ దేశాలన్నీ గతకాలం నాటి సామ్రాజ్యవాద విధానాలను, యుద్ధాలను విడనాడాలి. ప్రపంచాధిపత్యంకోసం ప్రజలను ఇక్కట్లకు గురిచేయడం భావ్యంకాదు. ప్రపంచ దేశాలన్నీ ప్రజాస్వామిక విధానాలతో మెలగాలి. ఆర్థికంగా ఎదగాలి. ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనలో పటిష్టమైన ప్రణాళికలు రూపొందించాలి. ప్రపంచంలో మొత్తం నెలకొన్న ఆర్థిక అస్తవ్యస్త పరిస్థితులకు చరమగీతం పాడాలి. అరాచక వాదం వలన ఏ దేశం అభివృద్ధి చెందదు. ప్రతీ దేశం తమకున్న వనరులతో ప్రజలకు మేలు చేయాలి. ఉపాధి అవకాశాలను మెరుగుపరచాలి. అందివచ్చిన అవకాశాలను తెలివిగా వినియోగించుకోవాలి. యువశక్తి అభివృద్ధికి వరం. నైపుణ్యవంతమైన యువత వలన అభివృద్ధి శరవేగంతో ముందుకు దూసుకు పోగలదు. మద్యం, డ్రగ్స్ వంటి వ్యసనాలకు యువత దూరంగా ఉండాలి. ప్రస్తుతం ప్రపంచ దేశాలు ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభ పరిస్థితులు భవిష్య ఆర్థికప్రణాళికల రూపకల్పనలు ఏవిధంగా ఉండాలో సూచిస్తున్నాయి. వర్తమాన ఆర్థికసంక్షోభం ప్రపంచానికి ఒక గుణపాఠం కావాలి. ఇకనైనా అన్ని దేశాలు అనవసరమైన అంశాలకు ప్రాధాన్యత నివ్వకుండా కలసికట్టుగా పనిచేసి ఈ ఆర్థిక సంక్షోభ సుడిగుండాన్ని దాటడానికి ప్రయత్నం చేయాలి. ●

# మహిళలపై అత్యాచారాలను నిరోధించలేమా?

సి.హెచ్.ప్రతాప్

అరుదైన నేరాల్లోనే అరుదైన అమానుష నేరమిది. సమాజం ఎటుపోతోందో తెలియడం లేదు అంటూ ఢిల్లీలో ఇటీవల తెల్లవారుజామున ఒక అమ్మాయి ప్రయాణం చేస్తున్న స్కూటర్‌ను ఢీకొట్టి ఆమెను 12 కి.మీ దూరం ఈడ్చుకుపోయిన కారు ఉదంతంపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్య ఇది. ప్రియురాలితో విభేదించి ఆమెను చంపి మృతదేహాన్ని 36ముక్కలుగా నరికి దేశరాజధానిలోని వివిధ ప్రాంతాల్లో విసిరిన పరమపైశాచిక ప్రియుడి ఉదంతం ప్రపంచం మరువక ముందే సదరు సంఘటన జరిగింది. మహిళలపై ఇటువంటి పరమ పైశాచిక, ఘాతుక నేరాలకు ఢిల్లీనగరం పేరు గాంచడం నిజంగా దురదృష్టం. ఈ నేరాల తీరు చూస్తుంటే దేశ రాజధాని నగరంలో శాంతిభద్రతలు అనేవి అసలు ఉన్నాయా అన్న అనుమానం ప్రతిఒక్కరికి కలుగుతుంది. సదరు ఘటనలో ఐదుగురు వ్యక్తులున్న కారు 20ఏళ్ల మహిళ ప్రయాణం చేస్తున్న స్కూటర్‌ను ఢీకొని ఈ ఘాతుకానికి పాల్పడింది. ఈ దారుణ ఘటన జరిగిన సమయంలో వీరు మితిమీరి తాగి ఊగుతూ కారులో వెళ్లుతున్నారని, పెద్దశబ్దంతో సంగీతం పెట్టుకొని కారు నడుపుతున్నారని, కారు కింద చిక్కుకుపోయిన ఆమె అరుస్తున్నా పట్టించుకోకుండా వారు కారు నడిపినట్టు, పోలీసు బారికేడ్లు అడ్డమొచ్చిన చోట ‘యు’ టర్న్‌లు తిప్పుకొంటూ విలాసంగా సాగిపోయినట్టు ప్రత్యక్ష సాక్షుల కథనం. ఇంత కన్నా దారుణమైన విషయం ఏమిటంటే ఈ సంఘటనను చూసిన వారు పోలీసు కంట్రోల్ రూమ్‌కు ఫోన్‌చేసి ఫిర్యాదు చేసినా వారు దానిని పట్టించుకోకపోవడం. దేశ రాజధానిలో సాక్షాత్తు రాష్ట్రపతి, ప్రధాని కొలువుండే మహానగరంలో మహిళలపై ఇష్టానుసారంగా అత్యాచారాలు, వేధింపుల ఘటనలు జరుగుతున్నా ప్రభుత్వాలు ఏం చేస్తున్నట్టు? అన్నింటికీ మించి మహిళను



అత్యంత చులకనగా కేవలం భోగ వస్తువుగా పరిగణించి ఆమెను ఇష్ట విలాసంగా హింసించి ఆనందించే తత్వం దేశరాజధాని పురుషుల్లో జీర్ణించుకొనిపోయిందా అనే అనుమానానికి ఆస్కారం కలుగుతున్నది. ఢిల్లీలో 2021లో ప్రతిరోజూ ఇద్దరు మైనర్ బాలికలపైఅత్యాచారం జరిగినట్టు జాతీయ నేరరికార్డుల బ్యూరో (ఎన్‌సిఆర్‌బి) నివేదిక వెల్లడించింది. దేశం మొత్తం మీదనే ఢిల్లీ మహిళలకు చాలా అరక్షిత ప్రదేశమని మరోసారి వ్యాఖ్యానించింది. 2021లో మహిళలపై నేరాలు40శాతం పెరిగాయి. ఆ సంవత్సరంలో ఇందుకు సంబంధించి 13,892 కేసులునమోదయ్యాయి. నిర్భయ చట్టం తర్వాత కూడా మహిళలపై అత్యాచార పర్వం అప్రతిహతంగా సాగుతోంది. ముద్దాయిలు క్రూరాతిక్రూరమైన నేరాలకు పాల్పడుతున్నా, వారం పదిరోజుల్లో బెయిల్ తీసుకొని దర్జాగా బయట ప్రపంచంలో తిరుగుతున్నారు. చట్టం, న్యాయ వ్యవస్థల పట్ల వీరికి ఎలాంటి భయభక్తులు లేవు. ఇలాంటి వారిని చూసి ముద్దాయిలను విచారణ పేరుతో పోషించే బదులు నడిరోడ్డుపై కాల్చి పారేయాలని డిమాండ్లు ఇప్పుడు సామాజిక మాధ్యమాలలో పెరుగుతున్నాయి. ●

# రైతు రాజ్యమే బిఆర్ఎస్ అజెండా

డాక్టర్ తిరునవారి శేషు

పంతొమ్మిదివందల యాభై ఒకటి నుండి 2019 వరకు భారతదేశంలో జరిగిన ఎన్నికలలో పార్టీలు నాయకులు గెలుస్తూ ప్రజలు మాత్రం ఓడిపోతున్నారు కాబట్టే దేశంలో పాలన ప్రజలకు చేరువ కాలేదు. ప్రజా సమస్యలకు పరిష్కారాలు దొరకలేదు. ఈ 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశం ప్రకృతి సహజ సంపద మానవ వనరులు పుష్కలంగా ఉన్నా దేశం ఆశించినస్థాయిలో పురోగతి సాధించలేదు. స్వాతంత్ర్యం భారతలక్ష్యాన్ని చేరలేదు. అలాగే స్వాతంత్ర ఫలం పూర్తిగా సిద్ధించలేదు. కాబట్టి భారత్ స్పందించాల్సిన సమయం ఆసన్నమైంది. ఎన్నికల కోసం కాకుండా దేశం కోసం రాజకీయాలలో గుణాత్మకమైన మార్పుకోసం భారత రాష్ట్రసమితిని ఏర్పాటు చేసి అమెరికా, చైనాలకి ధీటుగా ప్రపంచ యవనికపై భారతదేశపు జెండాను రెపరెపలాడించడానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ముందుకు కదులుతున్నట్లుగా కనిపిస్తుంది. నాడు ప్రత్యేక తెలంగాణ పక్కా అంటే హేళన చేసిన గళాలే నేడు భారతరాష్ట్రసమితిపై విషం చిమ్ముతుంటే అబ్ కి బార్ కిసాన్ సర్కార్ నినాదంతో బలమైన జాతీయ అజెండాతో భారత రాజకీయ చిత్రపటంపై కెసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ అడుగులు వేయడానికి సిద్ధమవుతుంది. భారతదేశ రాజకీయాలలో ఉత్తరాది రాజకీయ ఆధిపత్యం కింద దక్షిణాది నాయకులు పెద్దగా ఎదగలేకపోయారు. కానీ అవకాశం వచ్చినప్పుడు రాష్ట్రపతిగా ఏకగ్రీవంగా ఎన్నికైన నీలం సంజీవ రెడ్డి మైనార్టీ ప్రభుత్వాన్ని ఐదుసంవత్సరాలు విజయవంతంగా నడిపిన ప్రధానమంత్రిగా పివి నరసింహారావు, మాజీ ప్రధాన మంత్రి దేవగౌడ, తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి కరుణానిధి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీరామారావు తాము ఏమిటో నిరూపించారు. మళ్లీ రెండు దశాబ్దాల తర్వాత కేంద్రంలో మోడీ నాయకత్వంలో అధికారంలో ఉన్న భారతీయ జనతాపార్టీ ప్రభుత్వానికి జాతీయ రాజకీయ ప్రత్యామ్నాయాన్ని ఏర్పాటు చేయాలనే సంకల్పంతో భావ సారూప్యతకల పార్టీలతో సంప్రదింపులు జరుపుతూ కేవలం రాజకీయ ప్రత్యామ్నాయమే కాదు ఒక బలమైన అజెండాతో ఆకాంక్షతో దేశం కోసం రైతు అజెండాతో బిఆర్ఎస్ రూపంలో జాతీయ జెండాను ప్రజల ముందుకు కెసిఆర్ తీసుకురావడంతో దేశ రాజకీయాలలో రాబోయే పరిణామాలపై చర్చ ఆసక్తి మొదలైందనే చెప్పాలి. ఇందిరాగాంధీ గరీబీ హటావో, రాజీవ్ గాంధీ 21వ శతాబ్దంలోకి భారత్ వాజ్‌పేయ్ ఇండియా షైనింగ్ ప్రధానమంత్రి నరేంద్రమోడీ సబ్‌కా సాత్ సబ్ కా వికాస్ నినాదాలకంటే మహోజ్వాల దేశాభివృద్ధి కోసం అబ్ కీబార్ కిసాన్ సర్కార్ నినాదంతో కెసిఆర్ ప్రతిపాదిస్తున్న అజెండాపై సర్వత్ర హర్షం వ్యక్తం అవుతుంది. దేశంలో సాగునీరు, తాగునీరు విధానంపై దళిత సాధికారత కోసం దేశవ్యాప్తంగా అమలు చేసే దళితబంధుపై రెండుసంవత్సరాలలో వెలుగు జిలుగుల భారత్‌తో దేశవ్యాప్తంగాసాగుకు ఉచిత విద్యుత్ పంటలకు చట్టబద్ధతకల కనీస మద్దతు ధర లాంటి ప్రతిపాదనలతోపాటు రెండు పర్యాయలు బిజెపి అధికారంలోకి వచ్చినా రైతు ఆదాయం రెట్టింపు చేస్తామనే హామీ నెరవేరలేదు. రైతు రోజువారి సగటు ఆదాయం340 రూపాయలు మాత్రమే. కానీ సగటు రైతు రుణభారం మాత్రం రూ. 74వేల కంటే ఎక్కువే. భారతదేశం లాంటి వ్యవసాయక దేశంలో చౌదరి చరణ్‌సింగ్ దేవీలాల్, అజిత్ సింగ్ మహేంద్ర సింగ్, తికాయత్ శరత్‌జోషీల తరువాత కెసిఆర్ ప్రతిపాదిస్తున్న రైతుల అజెండ ప్రజలదృష్టిని ఆకర్షిస్తుంది. కెసిఆర్ అజెండాపై దేశవ్యాప్తంగాప్రజలు మేధావి వర్గాలలో విస్తృతమైన చర్చ జరుగుతుంది. ఇప్పటివరకు దేశంలో వచ్చిన వ్యవసాయసంస్కరణల స్థానంలోరైతు సంస్కరణలు తీసుకువచ్చి రైతాంగ సమస్యల పరిష్కారంతో మరొక కొత్త భారతదేశాన్ని ఆవిష్కరించాలనే కెసిఆర్ ఆలోచనకి కార్యరూపం వస్తే బిఆర్ఎస్ మాజీ గవర్నర్ రఘురామ్‌రాజన్ ఆశిస్తున్నట్లు మరొక 20 సంవత్సరాలలో భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారేఅవకాశం లేకపోలేదు. బిజెపిపార్టీని ఎదుర్కోవడానికి దేశ వ్యాప్తంగా కెసిఆర్‌తో కలిసి వచ్చేవారు ఎవరూ ప్రస్తుతానికైతే ఎన్‌డిఏ కూటమితోను యుపిఏ కూటమితోను భాగస్వామ్యం లేని పార్టీలు వివిధరంగాలలో పనిచేసిన వృత్తినిపుణులు రైతు సంఘాల నాయకులు మేధావులు కెసిఆర్‌తో కలిసి నడిచే అవకాశం ఉంది. కర్ణాటకనుండి జనతాదళ్ సెక్యులర్ పార్టీనాయకులు మాజీ ప్రధాన మంత్రి హెచ్‌డి దేవగౌడ, కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామి, సమాజ్‌వాది పార్టీఅధ్యక్షులు, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్, విసికె అధ్యక్షులు, తిరుమవలన్ హర్యానా మాజీ ముఖ్యమంత్రి చౌతాల జయంత్ సింగ్ లాంటి నాయకులు కెసిఆర్‌తో బిఆర్ఎస్ పార్టీతో కలిసి నడవడానికి సిద్ధడినారు. భవిష్యత్తులో ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ, వామపక్షాలు కూడా కెసిఆర్‌తో జతకట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం యుపిఏ భాగస్వామ్యపక్షాలుగా ఉన్న నేషనలిస్ట్ కాంగ్రెస్‌పార్టీ శివసేన జెఎంఎం డిఎంకే జెడియు, ఆర్‌జెడి పార్టీలు కూడా కెసిఆర్‌పట్ల సానుకూలంగానే ఉన్నాయి. ఒడిశాలో నవీన్ పట్నాయక్, బిజూ జనతాదళ్‌కి, బిజెపికి మధ్యనే రాజకీయవైరం ఉంది. కాబట్టి నవీన్‌పట్నాయక్ లాంటి మరికొంతమంది తటస్థంగా ఉండే నాయకుల వైఖరి ఎన్నికల తర్వాత స్పష్టం అవుతుంది. కాబట్టి కెసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ఛత్రం కింద ఒక బలమైన రాజకీయ ప్రత్యామ్నాయాన్ని ఏర్పాటు చేసే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. బిఆర్ఎస్ నుండి కెసిఆర్ వేసిన మొదటి అడుగు బిఆర్ఎస్ జాతీయ కిసాన్ సంఘం అధ్యక్షుడిగా గురునాం సింగ్‌ని నియమించడంతో తన అజెండాను స్పష్టం చేసినట్లుగానే భావించాలి. కెసిఆర్ ద్విముఖ రాజకీయ వ్యూహంతో ముందుకెళుతున్నట్లుగా కనిపిస్తుంది. మొదటి వ్యూహంలో భాగంగా దేశవ్యాప్తంగా తనకు అనుకూలమైన రాష్ట్రాలలో ప్రాంతాలలో బిఆర్ఎస్‌ని రాజకీయపార్టీగా బలోపేతం చేయడం రెండవ వ్యూహంలో భాగంగా భావసారూప్యత గల పార్టీలతో అవగాహనికి రావడం ద్వారా తానుఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకోవటమే కెసిఆర్ ధ్యేయంగా కనిపిస్తుంది. ఇందుకోసం కెసిఆర్ స్పష్టమైన ప్రణాళిక అజెండాతో ముందుకెళుతున్నట్లుగానే భావించాలి. గత ఎన్నికలలో బిజెపితో ఉన్న జనతాదళ్ యునైటెడ్ లోక్‌జనశక్తి పార్టీ శివసేన అకాలీదళ్ మరికొన్ని చిన్న పార్టీలు బిజెపి ఎన్డీయేకి దూరం కావడంతో రాబోయే లోక్‌సభ ఎన్నికలలో బిజెపి ఒంటరిగా మిగిలిపోయే అవకాశం ఉంది. 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు జరిగే తొమ్మిదిరాష్ట్రాల శాసనసభ ఎన్నికలలో పెద్దరాష్ట్రాలైన కర్ణాటక, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లో బిజెపి గెలుపు అంత తేలికైన విషయం కాదు. బిజెపి పార్టీకి రాజకీయంగా అనుకూలమైన పరిస్థితులు ఆ రాష్ట్రాలలో లేవు. ఈ మూడురాష్ట్రాలలో బిజెపి కంటే కాంగ్రెస్‌కే గెలిచే అవకాశాలు ఎక్కువగాఉన్నాయి. హిమాచల్ ప్రదేశ్, గుజరాత్ ఎన్నికల తర్వాత ఆమ్‌ఆద్మీ పార్టీ జాతీయపార్టీగా గుర్తింపుపొందింది. అలాగే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర లాంటి రాష్ట్రాలలో వచ్చే ఓట్ల శాతంతో బిఆర్ఎస్ కూడా జాతీయ పార్టీగా సులభంగానే 2024లోక్‌సభ ఎన్నికల తరువాత గుర్తింపు పొందబోతుంది. ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలలో బిఆర్ఎస్ ప్రభావం ఏమీ ఉండబోదని ఆ రాష్ట్రాల మంత్రులు పేర్నినాని సుదీర్ మాట్లాడుతున్నారు. కానీ బిఆర్ఎస్ పార్టీ కంటే బిఆర్ఎస్ ప్రజల ముందుకు తెస్తున్న అజెండా బలమైనది కాబట్టి 2024 లోక్‌సభ ఎన్నికల నాటికి భారత రాజకీయాలలో కీలక మలుపు తిరగబోతున్నదనేది వాస్తవం. ●

# కేంద్రమంత్రికి తప్పిన ప్రమాదం..
# కాన్వాయ్‌లోని పోలీస్ వాహనం బోల్తా

**పాట్నా, జనవరి 16:** కేంద్ర సహాయక మంత్రి అశ్విని కుమార్ చౌబె ఘోర రోడ్డు ప్రమాదం నుంచి తృటిలో తప్పించుకున్నారు. ఆదివారం రాత్రి బక్సర్ నుంచి పాట్నా వెళుతుండగా ఆయన కాన్వాయ్‌లోని ఓ పోలీస్ వాహనం అదుపు తప్పి బోల్తాపడింది. దుమ్రాన్‌లోని మథిలా-నారాయణపూర్ రోడ్డులో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. బోల్తాకొట్టిన కారు కాలువలో పడడంతో పలువురు పోలీసులకు గాయాలయ్యాయి. అయిదుగురు పోలీసులతో సహా డ్రైవర్‌కు గాయలవ్వగా, క్షతగాత్రులందరినీ చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. పోలీస్ వాహనం ప్రమాదానికి గురైన సమయంలో వెనకాలే కేంద్ర మంత్రి కారు ఉండడం విశేషం. అయితే ఈ ఘటనలో కేంద్ర మంత్రి సురక్షితంగా బయటపడ్డారు. ప్రమాదం జరిగిన తర్వాత సంఘటన స్థలానికి చెందిన ఓ విడియోను ఆయన ట్విట్టర్‌లో పంచుకున్నారు. ప్రమాదంలో బోల్తా పడిన ఎస్కార్ట్ వాహనాన్ని మంత్రి తనిఖీ చేయడాన్ని చూడవచ్చు. అనంతరం ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించారు. 'బక్సర్ నుంచి పాట్నాకు వెళ్లే క్రమంలో కోరన్‌సరాయ్ పోలీసు స్టేషన్‌కు చెందిన వాహనం దుమ్రావ్ మథిలా-నారాయణపూర్ రహదారి వంతెన కాలువలో ప్రమాదానికి గురైంది. శ్రీరాముని దయవల్ల అందరూ క్షేమంగా ఉన్నారు. గాయపడిన పోలీసులు, డ్రైవర్‌ను దుమ్రావ్ సదర్ ఆసుపత్రికి చేర్చారు' అని ట్వీట్ చేశారు. కాగా బిజెపి నేత అశ్విని కుమార్ చౌబె ప్రస్తుతం కేంద్ర పర్యావరణం, అటవీ, వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం ప్రజాపంపిణీ శాఖ సహాయమంత్రిగా కొనసాగుతున్నారు.



గంగావిలాస్
## నౌక పాతదే
### కొత్తగా బార్ ఏర్పాటు?: ఎస్పీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్

**రాయ్‌బరేలీ, జనవరి 16:** ప్రపంచంలోనే అతిపెద్ద నదీ పర్యాటక నౌక గంగా విలాస్‌ను ప్రధాని ఇటీవల ప్రారంభించిన సంగతి తెలిసిందే. అయితే, అది కొత్తగా ప్రారంభించింది కాదని, 17 ఏళ్లుగా అది నడుస్తోందని సమాజ్‌వాదీ పార్టీ(ఎస్‌పి) అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ అన్నారు. ప్రస్తుతం అందులో మద్యం అందుబాటులో ఉండే బార్‌ను కొత్తగా ఏర్పాటు చేసినట్లు తనకు తెలిసిందని ఆయన అన్నారు. దీనిపై బిజెపి నాయకులే స్పష్టత ఇవ్వాలని అఖిలేశ్ అన్నారు. పాతవాటిని కొత్తగా ప్రారంభించే సంప్రదాయం బిజెపికి ఉన్నదని ఆయన ఎద్దేవా చేశారు. ప్రచారం చేసుకోవడం, అబద్ధాలు చెప్పడంలో బిజెపివాళ్లు ఎందో ముందుంటారని అఖిలేశ్ అన్నారు. పవిత్రమైన గంగా నదిలో ప్రయాణించే ఆ నౌకలో మద్యం అందించే బార్లు ఉన్నట్లు తాను విన్నానని, ఇప్పటివరకూ గంగానదికి హారతి ఇస్తారని మాత్రమే తనకు తెలుసని, ఇప్పుడు కొత్తగా అందులో బార్ ఏర్పాటు చేసిన విషయంపై బిజెపి నేతలే చెప్పాలని ఆయన అన్నారు. 51 రోజుల ప్రయాణం, రూ.55 లక్షల ఖర్చు 51 రోజులపాటు కొనసాగే గంగా విలాస్ ప్రయాణంలో ఒక్కొక్కరికీ రూ.50 లక్షల నుంచి రూ.55 లక్షల వరకూ ఖర్చవుతుందని అంటున్నారు. వారణాసిలో గంగా హారతితో మొదలై బీహార్‌లోని విక్రమశిల యూనివర్సిటీ, పశ్చిమబెంగాల్‌లోని సుందర్బన్ డెల్టా, అస్సాంలోని కజిరంగా నేషనల్ పార్క్‌సహా పలు ప్రపంచ వారసత్వ ప్రాంతాలను(భారత్, బంగ్లాదేశ్‌లోని ప్రాంతాలు) ఆ నౌకలో వెళ్లే ప్రయాణీకులు చూడొచ్చు. 27 నదుల మీదుగా, 3200 కిలోమీటర్లమేర ఆ నౌక ప్రయాణిస్తుంది. 36మంది పర్యాటకులకు వీలున్న ఆ నౌకలో ప్రయాణించేందుకు 2024 ఏప్రిల్ వరకూ బుకింగ్‌లు ఇప్పటికే పూర్తయ్యాయి.

## కలకత్తా హైకోర్టులో 72 యేళ్ల తర్వాత పరిష్కారమైన పెండింగ్ కేసు

**కోల్‌కతా, జనవరి 16:** స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో దాఖలైన ఓ కేసులో కలకత్తా హైకోర్టు 72 ఏళ్ల తర్వాత పరిష్కరించింది. బెర్హామ్‌పోర్ బ్యాంక్ లిక్విడేషన్‌కు సంబంధించి 1951లో దాఖలైన కేసును గత వారమే కలకత్తా హైకోర్టు క్లోజ్ చేసింది. ఈ కేసుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. 1948లో బెర్హామ్‌పోర్ బ్యాంక్ అప్పుల్లో కూరుకుపోయింది. ఖాతాదారులు బ్యాంకులో దాచుకున్న సొమ్మును తిరిగి ఇచ్చేందుకు డబ్బు లేదని చేతులెత్తేసింది. బ్యాంకును మూసివేస్తున్నట్లు యాజమాన్యం కోర్టుకు తెలిపింది. బ్యాంకు ఆస్తులను అమ్మేసి వీలైనమేర అప్పులు తీర్చి క్లోజ్ చేయడానికి అనుమతి కోరుతూ 1948 నవంబర్ 19న కలకత్తా హైకోర్టులో యాజమాన్యం పిటిషన్ వేసింది. దాంతో, అలర్టయిన ఖాతాదారులు తాము డిపాజిట్ చేసిన సొమ్ము ఇప్పించాలంటూ హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసు అప్పటి నుంచి వాయిదాల మీద వాయిదాలు పడ్తూ విచారణ జరుగుతూనే ఉంది. గతేడాది నవంబర్‌లోనూ ఈ కేసు విచారణకు రాగా, ఎవరూ హాజరు కాలేదు. దాంతో, న్యాయమూర్తి మరోసారి వాయిదా వేశారు. గత వారం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి మరోసారి విచారణ చేపట్టారు. అయితే, ఈ కేసును 2006లోనే పరిష్కరించినట్లు బ్యాంక్ తరఫు న్యాయవాది..ప్రధాన న్యాయమూర్తి దృష్టికి తెచ్చారు. ఈ విషయం రికార్డుల్లో నమోదు కాకపోవడంతో కేసు అలాగే పెండింగ్ కేసుల్లో ఉన్నట్లు గుర్తించారు. రికార్డులు పరిశీలించిన అనంతరం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఈ కేసును క్లోజ్ అయినట్లు ప్రకటించారు.

### ఉన్నావ్ అత్యాచారం కేసులో నిందితుడు
## కుల్‌దీప్‌సింగ్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు

**న్యూఢిల్లీ, జనవరి 16:** తన కూతురు వివాహానికి హాజరు కావడానికి ఉన్నావ్ కేసులో జీవితఖైదు శిక్ష అనుభవిస్తున్న కుల్‌దీప్‌సింగ్ సెన్‌గర్‌కు ఢిల్లీ హైకోర్టు సోమవారం అనుమతి మంజూరు చేసింది. బిజెపి బహిష్కృత నేత అయిన కుల్‌దీప్‌సింగ్ ఉన్నావ్‌లోని మైనర్ బాలికపై అత్యాచారం కేసులో నిందితుడు. కుల్‌దీప్‌సింగ్‌కు జస్టిస్ ముక్తా గుప్తా, జస్టిస్ పూనమ్ ఎ. బంబా లతో కూడిన ఢిల్లీ హైకోర్టు ధర్మాసనం ఈ నెల 27 నుంచి ఫిబ్రవరి 10వ తేదీ వరకు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అయితే బెయిల్‌పై బయట ఉన్న రోజుల్లో ప్రతిరోజూ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కు రిపోర్టు చేయాలని కుల్‌దీప్‌సింగ్‌ను ధర్మాసనం ఆదేశించింది. లక్నో, గోరఖ్‌పూర్‌లలో తన కూతురి పెళ్లికి సంబంధించిన పనులు, ఏర్పాటు చేయాల్సి ఉందని, తన కుటుంబంలో తానొక్కడినే పురుషుడినని కుల్‌దీప్‌సింగ్ సెన్‌గర్ కోర్టుకు విన్నవించారు. అయితే నిందితుడి కూతురు పెళ్లి నిమిత్తం రెండు మ్యారేజ్ హాళ్లను బుక్ చేసినట్లు నిందితుడి తాజా పరిస్థితిని సిబిఐ నివేదించింది. ఉన్నావ్ రేప్ కేసులో 2019 డిసెంబరు 16న ట్రయిల్ కోర్టు తీర్పును సవాల్ చేస్తూ సెన్‌గర్ దాఖలు చేసిన విజ్ఞప్తి హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నది. అలాగే ట్రయిల్ కోర్టు తనకు జీవితఖైదు శిక్ష విధిస్తూ చెప్పిన తీర్పును సైతం సవాల్ చేస్తూ అదే నెల 20వ తేదీన అప్పీల్ దాఖలు చేశాడు. ఆ విజ్ఞప్తిలో తనను అన్యాయంగా దోషిగా నిర్ధారించారని సెన్‌గర్ పేర్కొన్నారు. నిందితుడు సెన్‌గర్‌కు ట్రయిల్‌కోర్టు జీవితాంతం జైలు శిక్ష అనుభవించేలా తీర్పు చెప్పింది. అలాగే ఒక నెల రోజుల్లో రూ. 25 లక్షల జరిమానా కట్టాలని కూడా తీర్పు చెప్పింది. 2017లో బాధిత మైనర్ బాలికను కుల్‌దీప్‌సింగ్ సెన్‌గర్ కిడ్నాప్ చేసి ఆ తర్వాత ఆమెపై అత్యాచారానికి ఒడిగట్టాడు. ఈ కేసు విచారణను ఉన్నావ్ నుంచి ఢిల్లీలోని ఓ కోర్టుకు సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు బదలీ చేశారు.



## బంగాళాఖాతంలో చిక్కుకుపోయిన 600 మంది యాత్రికులు

**కోల్‌కతా, జనవరి 16:** మకర సంక్రాంతి సందర్భంగా పశ్చిమబెంగాల్లోని 24 పరగణాల జిల్లా గంగాసాగర్‌లో పుణ్యస్నానాలకు వెళ్లిన సుమారు 600 మంది భక్తులు బంగాళాఖాతంలో చిక్కుకుపోయారు. దీంతో వెంటనే అధికారులు రంగంలోకి దిగి వారిని రక్షించేందుకు చర్యలు చేపట్టారు. ఇక్కడ హుగ్లి నది-బంగాళాఖాతంలో సంగమించే చోటుకు వీరు రెండు ఫెర్రీల్లో వెళ్లారు. కానీ సముద్రంలో ఆటు రావడంతో నీరు తగ్గి ఆ రెండు ఫెర్రీలు బురదలో చిక్కుకుపోయాయి. యాత్రికులు రాత్రి మొత్తం సముద్రంలోనే గడపాల్సి వచ్చింది. ఈ ఘటన కాక్‌ద్వీప్ వద్ద చోటు చేసుకొంది. దీంతో వీరిని రక్షించడానికి కోస్టుగార్డ్ సిబ్బంది రంగంలోకి దిగారు. వీరికి సహాయం కోసం హోవర్ క్రాఫ్ట్‌ను కూడా పంపారు. అయితే ఆది వారం ఒక్కరోజు మకర సంక్రాంతి సందర్భంగా గంగాసాగర్‌లో దాదాపు 10 లక్షల మంది భక్తులు స్నానాలు చేశారు.

# నేపాల్‌లో కుప్పకూలిన విమానం

## మంటల్లో 72 మంది సజీవదహనం
## మృతుల్లో ఫోక్ సింగర్
## ప్రధాని మోడీ తీవ్ర విచారం



ప్రమాదంలో మరణించిన జానపద గాయని నీరా చంత్యాల్



విమాన ప్రమాద దృశ్యం

**కఠ్మాండు, జనవరి 16:** మరో పది నిమిషాల్లోనే ల్యాండింగ్ కావాల్సి న విమానం ఒక్కసారిగా కుప్పకూలి పోయింది. దీంతో మంటలు చెలరేగి విమానంలో ఉన్న 72 మంది సజీవ దహనమయ్యారు. ఎంతో సంతోషంగా విమాన ప్రయాణం చేసి ల్యాండ్ అవుతున్న సమయంలో విషాదం చోటు చేసుకుంది. ఆదివారం జరిగిన ఈ ప్రమాదం మృతుల కుటుంబాలను శోకసముద్రంలో నెట్టేసింది. అయితే ఈ ప్రమాదంలో మృతి చెందిన వారిలో జానపద గాయని నీరా చంత్యాల్ కూడా ఉన్నారు. సంక్రాంతి సందర్భంగా నిర్వహించే కార్యక్రమానికి పోఖారాకు వెళ్తుండగా ప్రమాదంలో మృతి చెందినట్లు నీరా సోదరి హీరా చంత్యాల్ షెర్చన్ ధృవీకరించారు. నీరా ఫేస్‌బుక్‌లో సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ పోస్ట్ కూడాచేసింది. ఇంతకుముందు మరొక స్టేటస్‌లో ఆమె రేపు పోఖారాలో సరదాగా గడపాలి అంటూ పోస్ట్‌ను షేర్ చేసింది. నేపాల్ చాంత్యాల్ యూత్ అసోసియేషన్ సోమవారం పోఖారాలో పురుషుల, మహిళల వాలీబాల్ పోటీలను నిర్వహించాల్సి ఉంది. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సంగీత ప్రదర్శనకు నీరా హాజరుకానున్నారు. నేపాల్ చంత్యాల్ యూత్ యూనియన్ కోశ్కీ కార్యదర్శి నవీన్ ఘర్తి చంత్యాల్ మాట్లాడుతూ విమాన ప్రమాదం నేపథ్యంలో ఈవెంట్‌ను రద్దు చేసినట్లు తెలిపారు. ఈ విమాన ప్రమాదంలో 68 మంది ప్రయాణికులు, నలుగురు సిబ్బంది ఉన్నారు. అలాగే నేపాల్ రాజధాని ఖాట్మండు నుంచి ఏటీ ఎయిర్‌లైన్స్ ట్విన్ ఇంజిన్ ఎటిఆర్ విమానంలో బయలుదేరింది. ప్రయాణికుల్లో ఆరుగురు చిన్నారులతో సహా పదిహేను మంది విదేశీయులు ఉన్నారు. విమానంలో 53 మంది నేపాలీలు, ఐదుగురు భారతీయులు, నలుగురు రష్యన్లు, ఇద్దరు కొరియన్లు, ఒక అర్జెంటీనా, ఐర్లాండ్, ఆస్ట్రేలియా, ఫ్రాన్స్‌లకు చెందిన ఒక్కొక్కరు ఉన్నట్లు ఎయిర్‌లైన్స్ ఒక ప్రకటనలో తెలిపింది. విమానంలో ప్రయాణిస్తున్న ఐదురుగు భారతీయులను అభిషేక్ కుష్వాహా, బిషాల్ శర్మ, అనిల్ కుమార్ రాజ్‌భర్, సోనూ జైస్వాల్, సంజయ జైస్వాల్‌గా గుర్తించినట్లు యేటి ఎయిర్‌లైన్స్ అధికారి ఒకరు తెలిపారు. పోఖారాలో కొంతమంది భారతీయులతో సహా 72 మంది ప్రయాణికులు, సిబ్బందితో ప్రయాణిస్తున్న విమానం కూలిపోవడం చాలా బాధాకరం. మృతుల కుటుంబాలకు మా ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నామని అన్నారు. నేపాల్ విమాన ప్రమాదంపై మోడీ విచారం..మృతుల కుటుంబాలకు సంతాపం నేపాల్ విమాన ప్రమాదంపై ప్రధాని నరేంద్రమోడీ తీవ్ర విచారం వ్యక్తంచేశారు. ఈ విషాదం తనను బాధించిందని, ఎన్నో విలువైన ప్రాణాలు పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. భగవంతుడు వాళ్లకు మనోధైర్యం ఇవ్వాలని ప్రార్థించారు.



### ఢిల్లీలో 3 రోజులపాటు
## మరో కోల్డ్‌స్పెల్
### 3 డిగ్రీల దిగువకు ఉష్ణోగ్రతలు

**న్యూఢిల్లీ, జనవరి 16:** దేశ రాజధాని ఢిల్లీలో మరోసారి ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. ఈ నెల 16 నుంచి మూడు రోజులపాటు మరో కోల్డ్ స్పెల్ ఏర్పడే అవకాశమున్నదని భారత వాతావరణ శాఖ(ఐఎండి) తెలిపింది. ఈ క్రమంలో 3 డిగ్రీలకంటే తక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశమున్నదని తెలిపింది. జనవరి 18 తర్వాత ఉష్ణోగ్రతలు క్రమంగా పెరిగే అవకాశమున్నదని ఐఎండి అధికారి ఒకరు పేర్కొన్నారు. వరుసగా కొన్నిరోజులపాటు తక్కువ ఉష్ణోగ్రతలు నమోదైతే దానిని కోల్డ్‌స్పెల్‌గా వ్యవహరిస్తారు. ఈ నెల 5 నుంచి 9 వరకు ఏర్పడిన కోల్డ్ స్పెల్ వల్ల ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో వరుసగా అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గడిచిన పదేళ్లలో ఇంతటి తక్కువస్థాయి ఉష్ణోగ్రతలు నమోదు కావడం ఇది రెండోసారి. గడిచిన 15 రోజుల్లో 50 గంటలపాటు పొగమంచు కురిసిందని ఐఎండి తెలిపింది. 2019 తర్వాత ఇంత పెద్ద మొత్తంలో మంచు కురియడం ఇదే తొలిసారి. వాయువ్య ప్రాంతం నుంచి వస్తున్న చలి గాలులతో ఉష్ణోగ్రతలు మరోసారి తగ్గుముఖం పట్టాయి. రానున్న ఐదు రోజుల్లో ఢిల్లీతోపాటు పంజాబ్, హర్యానా, ఉత్తర్‌ప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో పొగ మంచు కురిసే అవకాశమున్నదని ఐఎండి వెల్లడించింది.

## డెనిప్రోపై లాంగ్ రేంజి బాంబర్ దాడి!



**మాస్కో, జనవరి 16:** ఉక్రెయిన్‌లోని డెనిప్రోలో ఓ అపార్ట్‌మెంట్‌పై జరగిన క్షిపణి దాడి సంచలనం సృష్టిస్తోంది. రష్యా ఈ యుద్ధంలో లాంగ్‌రేంజి బాంబర్లను వినియోగిస్తున్నట్లు ఉక్రెయిన్ గుర్తించింది. డెనిప్రోలోని తొమ్మిది అంతస్తుల అపార్ట్‌మెంట్‌పై దాడికి వీటిని వినియోగించారని ఉక్రెయిన్ సైన్యం ధ్రువీకరించింది. ఈ దాడిలో విమాన వాహక నౌకలను ధ్వంసం చేసే కెహెచ్-22 రకం క్షిపణులను ప్రయోగించినట్లు తెలిపింది. ఇవి అత్యంత శక్తిమంతమైనవి కావడంతో అపార్ట్‌మెంట్ బ్లాక్ మొత్తం కుప్పకూలిపోయింది. ఇప్పటివరకు సుమారు 30 మందికిపైగా ఈ దాడిలో మరణించినట్లు గుర్తించారు. మరో 44 మంది ఆచూకీ గల్లంతైంది. దాదాపు 70 మంది గాయపడ్డారు. ఇప్పటికే ఈ క్షిపణిని ఎక్కడి నుంచి ఎంత ఎత్తులో ప్రయోగించారో తమ రాడార్లు గుర్తించినట్లు ఉక్రెయిన్ వెల్లడించింది. అజోవ్ సముద్రం సమీపం నుంచి టీయూ-22ఎం3 లాంగ్ రేంజి బాంబర్ విమానం నుంచి ఈ క్షిపణిని ప్రయోగించినట్లు గుర్తించామంది. ఇటువంటివి ఐదు క్షిపణులను ఉక్రెయిన్ జనావాసాలపైకి వదిలిందని ఆరోపించింది. ఈ ఘటనపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ స్పందిస్తూ, ప్రపంచం నలుమూలల నుంచి సంతాప సందేశాలు వస్తున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు రష్యా అధ్యక్షుడు పుతిన్ మాట్లాడుతూ అంతా రక్షణ శాఖ, జనరల్ స్టాఫ్ ప్రణాళిక ప్రకారమే జరుగుతోంది అని వ్యాఖ్యానించారు. జూన్‌లో కెహెచ్-22 రకం క్షిపణిని వాడి ఓ షాపింగ్ కాంప్లెక్స్ మొత్తాన్ని రష్యా ధ్వంసం చేసింది. వాస్తవానికి అప్పట్లో సైనిక వాహనాలను రిపేర్ చేసే ఓ డిపోపై దాడికి యత్నించగా, ఆ క్షిపణి షాపింగ్ కాంప్లెక్స్‌ను తాకింది. ఈ ఘటనలో అప్పట్లో 18 మంది మృతి చెందారు.

## కొలీజియంలో ప్రభుత్వ ప్రతినిధులను చేర్చుకోండి
## కిరణ్ రిజిజు



**న్యూఢిల్లీ, జనవరి 16:** న్యాయమూర్తుల నియామకాలపై నిర్ణయం తీసుకునే సుప్రీంకోర్టు కొలీజియంలో ప్రభుత్వ ప్రతినిధులకు కూడా చోటు కల్పించాలని సూచిస్తూ భారత ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్‌కు కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు లేఖ రాశారు. గత కొంత కాలంగా న్యాయమూర్తుల నియామకాల వ్యవహారంలో సుప్రీంకోర్టు, కేంద్ర ప్రభుత్వానికి మధ్య విభేదాలు కొనసాగుతన్న విషయం విదితమే. కొలీజియం వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం లోపించిందిన ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, పలువురు మంత్రులు బహిరంగంగా వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో తాజాగా కీలక పరిణామం చోటు చేసుకుంది. న్యాయమూర్తుల ఎంపిక ప్రక్రియలో హైకోర్టు, సుప్రీంకోర్టు కొలీజియంల్లో ప్రభుత్వ ప్రతినిధులను చేర్చుకోవాలంటూ కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్‌కు లేఖ రాశారు. న్యాయమూర్తుల నియామకాలకు సంబంధించిన రాజ్యాంగ ఎంపిక ప్రక్రియలో హైకోర్టు, సుప్రీంకోర్టు కొలీజియంలో ప్రభుత్వ ప్రతినిధులకు చోటు కల్పించాలని సూచించారు. పారదర్శకత, జవాబుదారీతనం గురించి ప్రజలకు తెలియచేయడం అవసరమని కిరణ్ రిజిజు ఆ లేఖలో పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న న్యాయమూర్తుల ఎంపిక ప్రక్రియపై అపారదర్శక ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో పారదర్శకత, ప్రజల జవాబుదారీతనం కోసం 25 యేళ్ల సుప్రీంకోర్టు సృష్టించిన రెండు అంచెల కొలీజియంలో ప్రభుత్వ ప్రతినిధులను చేర్చాలని కేంద్రం సూచించింది. మరోవైపు న్యాయస్థానాల్లో కొండల్లా పేరుకుపోయిన కేసులకు కొలీజియం వ్యవస్థే కారణమన్నట్లుగా కేంద్రమంత్రి వ్యాఖ్యానించారు. ఈ క్రమంలోనే ఇటీవల ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ మాట్లాడుతూ, 2014లో తెచ్చిన జాతీయ న్యాయనియామకాల కమిషన్‌ని కొట్టేయడం ద్వారా ప్రజలెన్నుకున్న పార్లమెంటు సార్వభౌమతాన్ని సుప్రీంకోర్టు తోసిపుచ్చిందని విమర్శించడం ఈ వివాదాన్ని మరింత తీవ్ర చేసింది. ఈ విమర్శకుల సుప్రీంకోర్టు స్పందిస్తూ, కొలీజియం నచ్చకపోతే ఇంకో వ్యవస్థను తీసుకురావాలని కేంద్రంపై అసహనం వ్యక్తం చేసింది. న్యాయమూర్తుల నియామకాలకు సంబంధించి కొలీజియం పునరుద్ఘాటించిన పేర్లను కేంద్రం వెనక్కి పంపడంపై సుప్రీంకోర్టు ఇటీవల తీవ్ర అసహనం వ్యక్తంచేసింది. అభ్యంతరం వ్యక్తం చేయడానికి ఎలాంటి కారణాలు లేకున్నా సిఫార్సులను అడ్డుకోవడం సరికాదని పేర్కొంది. ఈ నేపథ్యంలో కొలీజియంలో ప్రభుత్వ ప్రతినిధులకు చోటు కల్పించాలంటూ కేంద్రం సిజెఐకి లేఖ రాయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 114
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,81,154

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి16:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 114కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,80,936కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,47,983మంది కోలుకోగా 2227 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,726కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,935కి చేరగా,79,88,377 మంది వరకు కోలుకున్నారు.1,48,419మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,29,217కి చేరింది.అందులో 67,56,344మంది కోలుకున్నారు.71,570మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,72,512 చేరింది.



## కాలిఫోర్నియాలో వరద భీభత్సం ఎమర్జెన్సీ ప్రకటించిన జో బైడెన్

**వాషింగ్టన్, జనవరి16:** కాలిఫోర్నియాలో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఎమర్జెన్సీ ప్రకటించారు. కొన్ని వారాలుగా తుఫాన్‌తో భారీ వర్షాలతో కాలిఫోర్నియా ప్రజలు అల్లాడిపోతున్నారు. కాలిఫోర్నియాలో భారీ విపత్తు చోటు చేసుకున్నదని జో బైడెన్ ప్రకటించారు. ఆ రాష్ట్ర ప్రజలకు అవసరమైన ఆర్థిక, హార్థిక సాయం అందచేయాలని అధికారులను ఆదేశించారు. తీవ్ర శీతాకాల తుఫాన్ వల్ల పోటెత్తిన వరదల వల్ల విరిగి పడిన మట్టి చరియల్లో, బురదలో చిక్కుకున్న బాధితులను ఆదుకునేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు వైట్‌హౌస్ ఒక ప్రకటనలో తెలిపింది. కాలిఫోర్నియాలో ఎమర్జెన్సీ ప్రకటించడంతో బాధితులకు తాత్కాలిక వసతి కల్పిస్తారు. భారీ చలిగాలులు చుట్టుముడుతున్నాయి. భారీగా కురుస్తున్న వర్షాలతో మట్టి చరియలు విరిగిపడే ముప్పు ఉంది. కాలిఫోర్నియా నుంచి కొలరెడో వరకు పర్వత శ్రేణుల నుంచి భారీగా మంచు కురుస్తుండటంతో ప్రయాణం ప్రమాదకరం అని జాతీయ వాతావరణ సర్వీస్ హెచ్చరించింది. వరదల వల్ల కాలిఫోర్నియాలో కనీసం 19 మంది మృతి చెందారు. వరద నీరు లోతట్టు ప్రాంతాల్లో ప్రయాణిస్తున్నది. మూడంతస్తుల ఎత్తులో అలలు ఎగసిపడుతున్నాయి. ఈ వరదల వల్ల 34 బిలియన్ డాలర్ల నష్టం వాటిల్లుతుందని అంచనా వేస్తున్నారు. కాలి ఫోర్నియాలోని సాలినాస్ నది వరదతో పరి వాహక ప్రాంతాల్లో పొంగిపొర్లుతున్నది. జాత తీయ రహదారులపై వరద నీరు ప్రవహి స్తున్నది. మరో తుఫాన్ పొంది ఉన్న నేపథ్యం లో 24 వేల మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు.

### కొవిడ్ లక్షణాలుంటే 10 రోజుల ఐసోలేషన్
## డబ్ల్యుహెచ్‌ఒ కొత్త మార్గదర్శకాలు

**జెనీవా, జనవరి16:** కరోనా వైరస్ వ్యాప్తి తగ్గుముఖం పట్టిందని భావిస్తున్న కొన్ని దేశాలు సంబంధిత ఆంక్షలను పూర్తిగా సడలిస్తున్నాయి. కానీ విస్తృతంగా వ్యాక్సిన్ అందించినప్పటికీ చాలా దేశాల్లో మహమ్మారి ప్రాబల్యం కొనసాగుతూనే ఉంది. ఇలా మరో వేవ్ భయాలు నెలకొన్న వేళ ప్రపంచ ఆరోగ్య సంస్థ కీలక సూచనలు చేసింది. కరోనా ఇన్‌ఫెక్షన్ సోకిన వ్యక్తులకు సంబంధిత నూతన మార్గదర్శకాలను విడుదల చేసింది. దీంతోపాటు జనసమూహాల్లో మాస్కు ధరించడం, కొవిడ్ చికిత్స, వైద్య నిర్వహణ విషయంలో సిఫార్సులను అప్‌డేట్ చేసినట్లు తెలిపింది. కొత్త వేరియంట్లు వ్యాప్తి చెందుతోన్న నేపథ్యంలో మాస్కు ధరించడంతో పాటు బూస్టరు డోసు వేసుకోవాలని సూచించింది. కొవిడ్ ఇన్‌ఫెక్షన్ సోకిన బాధితులకు లక్షణాలు కనిపిస్తే అవి మొదలైనప్పటి నుంచి 10 రోజులపాటు ఐసోలేషన్‌లో ఉండాలి. కరోనా బారిన పడ్డ వ్యక్తికి ఒకవేళ యాంటీజెన్ టెస్టులో నెగెటివ్ వస్తే ఐసోలేషన్ నుంచి ముందుగానే బయటకు రావచ్చు.
కొవిడ్ నిర్ధారణ అయి లక్షణాలు లేని వారు మాత్రం అయిదు రోజులు ఐసోలేషన్‌లో ఉండాలి. గతంలో వీరికి ఐసోలేషన్ వ్యవధి పది రోజులుగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా వైరస్ వ్యాప్తి చెందుతోన్న నేపథ్యంలో స్థానిక పరిస్థితులతో సంబంధం లేకుండా మాస్కులను విధిగా ధరించాలని డబ్ల్యుహెచ్‌ఒ సిఫార్సు చేసింది. చికిత్స విషయంలో నిర్మాట్రెల్విర్, రిటోనావిర్ వినియోగాన్ని కొనసాగించాలని సూచించింది.

### పాకిస్థాన్‌లో ఆహార సంక్షోభం నేపథ్యంలో
## గోధుమపిండి ట్రక్‌ను బైక్‌లతో ఛేజింగ్!

**ఇస్లామాబాద్, జనవరి16:** దాయాది దేశం పాకిస్తాన్‌లో ఆర్థిక సంక్షోభం నానాటికి తీవ్రమవుతోంది. ఆకలి తీర్చుకోవడం కోసం అక్కడి ప్రజలు తమ ప్రాణాలు పణంగా పెడుతున్నారు. తాజాగా గోధుమ పిండి సరఫరా చేస్తున్న ట్రక్కును వందలాది మంది బైక్‌లపై ఛేజ్ చేస్తున్న వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. గోధుమ పిండి లోడుతో వెళుతున్న ట్రక్కు నుంచి పిండి బ్యాగ్‌ను కొనుగోలు చేసేందుకు ఇద్దరు వ్యక్తులు ట్రక్ వెనుకభాగంలో ఎక్కి ప్రమాదకర రీతిలో ప్రయాణించడం వీడియోలో కనిపిస్తుంది. ఆ వెనుకే వందలాదిమంది బైక్‌లతో ట్రక్‌ను వెంబడిస్తున్న దృశ్యాలను చూడొచ్చు. ఈ వీడియోను సజ్జద్ రజా అనే ప్రొఫెసర్ ట్విటర్‌లో షేర్ చేశారు. ఇదేం బైక్ ర్యాలీ కాదు. ఒక బ్యాగ్ గోధుమపిండి కోసం పాకిస్తాన్ ప్రజల కష్టాలు. ఇప్పటికైనా జమ్మూకాశ్మీర్ ప్రజలు కళ్లు తెరవాలి. పాకిస్తానీ కానందుకు సంతోషిస్తున్నాను. ఇప్పటికీ భవిష్యత్తు గురించి నిర్ణయం తీసుకునే స్వేచ్ఛ ఉంది. పాకిస్తాన్‌తో భవిష్యత్తు ఉందని భావిస్తున్నారా? అని ట్వీట్ చేశారు. కొద్దిరోజుల క్రితం ఖైబర్ పఖ్తూన్‌ఖ్వా, సింధ్, బలూచిస్థాన్ వంటి ప్రాంతాల్లో సబ్సిడీలో లభించే గోధుమ పిండి కోసం ప్రజలు గంటల కొద్దీ వేచి చూస్తున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఈ సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో ఓ వ్యక్తి మృతి చెందినట్లు వార్తలు వెలువడ్డాయి. దీంతో భద్రతా బలగాల పర్యవేక్షణలో పిండిని పంపిణీ చేయడం ప్రారంభించారు. ఆహార ఉత్పత్తుల ధరలు పెరగడ ంతో గత నెలలో పాకిస్తాన్ ద్రవ్యోల్బణం 24.5 శాతానికి చేరుకుంది. మరోవైపు అధిక ద్రవ్యోల్బణం, విదేశీ మారక నిలువలు తగ్గిపోవడంతో అంతర్జాతీయ ద్రవ్యనిధి వంటి సంస్థలు ఆర్థిక సాయం అందించేందుకు నిరాకరించాయి. దీంతో పాక్ ఆర్థిక వ్యవస్థ తీవ్ర ఇబ్బందులో పడింది. పాకిస్తాన్‌లో ఎక్కువ మంది ప్రజలు గోధుమ పిండిని ఉపయోగిస్తారు. పాకిస్తాన్ బ్యూరో ఆఫ్ స్టాటిస్టిక్స్ ప్రకారం రోజుల వ్యవధిలో గోధుమ పిండి ధర 41 శాతం నుంచి 57 శాతానికి పెరిగింది.

# భారత్‌లో కొత్త తరహా ఉగ్రవాదానికి పాక్ యత్నాలు

**ప్రముఖ నేతల హత్యకు ఇక్కడి ఉగ్రమూక, నేరగాళ్లతో స్కెచ్**

**ఢిల్లీలో వెలుగుచూసిన యువకుడి హత్య తరహాలో**

**మరికొందరిని చంపేందుకు వ్యూహాలు?.. అప్రమత్తమైన నిఘా వర్గాలు**

**హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త:** దాయాది దేశం పాకిస్తాన్ ఓవైపు ఆర్థికంగా దివాళ అంచున నిలబడినా భారత్‌పై విద్వేషాలు, ఉగ్రవాద కార్యకలాపాలను మా త్రం వీడడం లేదు. ఇప్పటి వరకు నిర్వహించిన దానికి భిన్నంగా కొత్త తరహా ఉగ్రవాద కార్యకలాపాల విస్తరణకు, ఢిల్లీలో పేరొందిన నాయకులను హత్య చేసేందుకు పాక్ గూఢాచార సంస్థ ఐఎస్‌ఐతో పాటు దాని అనుబంధ ఉగ్రవాద సంస్థలు రంగంలో దిగినట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. ఈ క్రమంలోనే ఢిల్లీలో భారత్‌కు చెందిన ఓ మాజీ ఉగ్రవాది, మరో నేరగాడు కలిసి ఓ అమాయకుడిని దారుణంగా చంపి, అతని శరీరాన్ని ముక్కలు చేసి, వారం రోజుల పాటు తాముండే ఇంట్లోనే వుంచి ఆన క వాటిని మురికి కాలువలో పడవేసిన వైనం సాదాసీదాగా జరిగింది కాదని దీని వెనుక పాక్ ఉగ్రవాద సంస్థల హస్తం వుందని నిఘా వర్గాలు భావిస్తున్నాయి. తాము హత్య చేసిన యువకుడిని దారుణం జరిగిన సమయంలో హత్యను వీడియో చిత్రీకరించిన ఇద్దరు నేరగాళ్లు ఈ వీడియోను పాక్‌లోని ఉగ్ర సంస్థకు పంపి ఆ సంస్థ నుం చి రెండు లక్షల రూపాయలు నజరానాగా అందుకున్నారు. తాము తలచుకుంటే ఎవరినైనా హత్య చేయగలమని నిరూపించుకునేందుకు ఇద్దరు నేరగాళ్లు పాక్ ఉగ్రవాదుల కు చెప్పినట్లు, దీని ద్వారా ఢిల్లీలో పేరొందిన నాయకులను హత్య చేసే బాధ్యతలను పాక్‌కు చెందిన లష్కర్ ఏ తోయిబా, ఖలిస్తాన్ ఉగ్రవాద సంస్థలు ఇద్దరు నేరగాళ్లకు అ ప్పగించిందని నిఘా వర్గాలు గుర్తించాయి. ఈ ఘటన తరువాత నిఘా వర్గాలు పాక్ ఉగ్రవాదుల టార్గెట్‌లో వున్న వారిని అప్రమత్తం చేశాయి.

ఢిల్లీలో గత డిసెంబర్ 15వ తేదీన పార్కులో వున్న ఓ యువకుడిని ఢిల్లీలోనే నివసించే మాజీ ఉగ్రవాది నౌషద్, మరో కరుడుగట్టిన నేరగాడు జగ్జీత్ సింగ్ తమ ఇ ంటికి మద్యం, మాదకద్రవ్యాలు ఇస్తామని నమ్మించి తీసుకువెళ్లి దారుణంగా అంతమొందించారు. ఈ దారుణాన్ని ఇద్దరు నేరగాళ్లు వీడియో తీసి పాక్‌లోని లష్కర్ ఏ తోయినా ఉగ్రవాది సొహైల్‌కు పంపారు. దీని తరువాత ఉగ్రవాది సొహైల్ దుబాయ్‌లో వుంటున్న మరో ఉగ్రవాది ద్వారా నౌషద్, జగ్జీత్ సింగ్‌లకు రెండు లక్షల రూపాయలు అందేలా చేశాడు.

కాగా నౌషద్ గతంలో పలు ఉగ్రవాద కేసుల్లో నిందితుడు. జగ్జీత్‌సింగ్ హత్యతో పాటు పలు ఇతర తీవ్రమైన కేసుల్లో నిందితుడు. వీరిద్దరికి జైల్లో పరిచయం ఏర్పడగా దీని తరువాత ఇద్దరు కలిసి ఢిల్లీలో ఉగ్రవాద కార్యకలాపాలను కొత్త తరహాలో నిర్వహించేందుకు సిద్ధపడి పాక్‌లోని లష్కర్ ఏ తోయిబా నాయకుడు సొహైల్‌తో మాట్లాడి ఒప్పందం చేసుకున్నాడు. ఇందులో భాగంగా తాము ఢిల్లీలో ఎవరినైనా ఈజీగా హత్య చేయగలమని నిరూపించుకునేందుకు ఓ అమా యకుడిని మద్యం ఆశచూపి ఇంటికి తీసుకు వచ్చి చంపారు. ఇతన్ని చంపే సమయంలో అరగంట వరకు వున్న వీడియో తీసి, దీనిని సొహైల్‌కు పం పారు. ఈ వీడి యో ఇప్పుడు దేశ రాజధాని ఢిల్లీలో సంచలనం రేపుతోంది. యువకుడిని హత్య చేసిన త రువాత అతని శరీరాన్ని ముక్కలుగా చేసి ప్లాస్టిక్ సంచుల్లో వుంచి పది రో జుల పాటు ఇంట్లోనే దాచి వుంచారు.

అనంతరం వీటిని మురికి కాలువలో పడవేశారు. వీటిని కూడా నౌషద్, జగ్జీత్ సింగ్‌లు వీడియో తీశారు. నౌషద్, జగ్జీత్ సింగ్ లను అరెస్టు చేసిన ఢిల్లీ పోలీసులు మొదట వీరు పాల్పడ్డ హత్య మామూలుదే అయి వుంటుందని భావించినా, విచారణ సమయంలో వెలుగుచూసిన విషయాలు చూ సి ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. తాము ఈ హత్య పగ, ప్రతీకారం కోసమో...? డబ్బుల కోసమో చేయలేదని, పాక్‌లోని ఉగ్రవాదుల మెప్పుకోసం చేశామని, వారు ఆదేశిస్తే ఢిల్లీలో కొందరు ప్రముఖులను ఇలాగే హత్య చేసేందుకు వ్యూహాలు రెడీ చేస్తున్నామని నౌషద్, జగ్జీత్ సింగ్‌లు పోలీసులకు చెప్పడం సంచలనం రేపింది. ఇదే సమయంలో పాకిస్తాన్ ఉగ్రవాదుల కొత్త తరహా ఉగ్రవాద కుట్రలు వెలుగు చూశాయి. దీంతో నౌషద్, జగ్జీత్ సింగ్‌లను ఢిల్లీ పోలీసులు మరింత లోతుగా విచారిస్తున్నా రు. వీరి టార్గెట్‌లో వున్న వారిని గుర్తించే పనిలో వున్నారు. ఇదే సమయంలో వీరికి దుబాయ్ నుంచి డబ్బులు పంపిన ఉగ్రవాదిని గుర్తించే పనిలో వున్నారు.

# వచ్చే వారం నుండి మార్కెట్లోకి కొత్త పసుపు

**హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త:** వచ్చే వారం నుండి మార్కెట్‌లోకి కొత్త పసుపు రానుంది. దీంతో అధికారులు వాటి కొనుగోలుకు ఏర్పాట్లు చేస్తున్నారు.పసుపు అమ్మకాలను ఈనామ్ ద్వారా అంతర్జాతీయ మార్కెట్‌లో విక్రయించనున్నారు. ప్రస్తుతం మార్కెట్‌కు పాత పసుపు వస్తుండగా, కాడా రకం క్వింటాల్ 4,100 రూపాయలు నుండి 7,500 రూపాయల వరకూ ధర పలుకుతోంది. మోడల్ రకం పసుపు క్వింటాలు 5,600 రూపాయల నుండి 6,500 రూపాయల వరకూ, గోళా రకం పసుపు క్వింటాలుకు 4 వల ఉండి 6,500 రూపాయల మధ్య ధర పలుకుతోంది. కొత్త పసుపు మార్కెట్‌క వచ్చే అది మరింత ధర పలికే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. కాగా రాష్ట్రంలోని నిజామాబాద్, జగిత్యాల, నిర్మల్, వరంగల్ తదితర జిల్లాల్లో పసుపును రైతులు సాగు చేస్తున్నారు.

# పంజాగుట్టలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుపై చర్చించాకే నిర్ణయం

**కాంగ్రెస్ సీనియర్ నేత వి.హానుమంతరావు**

**హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త:** పంజాగుట్టలో అంబేద్కర్ విగ్రహం ఎక్కడ ఏర్పాటు చేయాలన్నది చర్చించి నిర్ణయం తీసుకుంటామని, ఈనెల 18 పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డితో పాటు సీనియర్ నాయకులు కొత్త సిఎస్‌ను కలిసేందుకు అపాయింట్‌మెంట్ అడిగామని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు తెలిపారు. సోమవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మంగళవారం అంబేద్కర్ విగ్రహం విడుదల అవుతున్న సందర్భంగా ప్రెస్‌క్లబ్‌లో సమావేశం ఉందని, గద్దర్, కోదండరాం, ఇతర నేతలు వస్తున్నారని అన్నారు. విగ్రహం ఎక్కడ అన్నదానిపై చర్చించనున్నట్లు తెలిపారు. హైదరాబాద్ రాష్ట్రానికి చివరిరాజు మీర్ ఉస్మాన్ అలీఖాన్ మనమడు ముఖరంజా మృతి చెందారని, ప్రజాసేవా చేస్తానన్న వ్యక్తి అన్నారు. తాను పిసిసిగా ఉన్నప్పుడు ముఖరంజా కలిసారని, ఆయన చనిపోవడం బాధాకరం అన్నారు. బ్రహ్మానందరెడ్డి పార్కు స్థలం ఆయన ఆస్తి అని, ప్రజలకు ఉపయోగపడుతుందని ఇచ్చారన్నారు. నిజాం హయాంలో హిందువులను దూరంగా ముస్లింలను దగ్గర ఎప్పుడు చూడలేదన్నారు.

# జూలై 1 నుంచి ఉద్యోగ, ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించండి

**సిఎంకు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ లేఖ**

**హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త:** వేతన సవరణ సంఘం(పిఆర్‌సి)ను ఏర్పాటు చేసి పెరిగిన ధరలకు అనుగుణంగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు జూలై 1వ తేది నుంచి జీతాలు చెల్లించాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ సిఎం కెసిఆర్‌ను కోరారు. ఈమేరకు సిఎం కెసిఆర్‌కు బహిరంగ లేఖ రాసారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్యోగులు, ఉపాధ్యాయులు 42 రోజుల పాటు సకల జనుల సమ్మె చేస్తే ఆ నాటి ప్రభుత్వం దిగి వచ్చిందన్నారు. పార్లమెంటులో బిజెపి మద్దతుతో తెలంగాణ బిల్లు ఆమోదం పొంది స్వరాష్ట్రం ఏర్పాటు అయిందన్నారు. స్వరాష్ట్రంలో ఉద్యోగులు, ఉపాధ్యాయుల హక్కులను కాపాడాల్సి ఉండగా, అడుగడుగునా వారిని మోసంచేస్తున్నారన్నారు. ప్రతినెల 1వ తేదిన జీతాలు తీసుకోవడం ఉద్యోగుల హక్కుగా ఉన్నప్పటికీ, సక్రమంగా జీతాలు చెల్లించకుండా వారి హక్కులను కాలరాస్తున్నారన్నారు. 317 జిఓ అమలు పేరుతో ఉద్యోగుల కుటుంబాలను చిన్నాభిన్నం చేసి మానసిక క్షోభకు గురిచేస్తున్నారన్నారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన నాలుగు డిలను కూడా ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారన్నారు. పిఆర్‌సి విషయంలో మోసం చేస్తున్నారన్నారు. స్వరాష్ట్రంలో సిఆర్ బిస్వాల్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన తొలి పిఆర్‌సి నివేదికను 2018 జూలై 1వ తేదినుంచి అమలు చేయాల్సినప్పటికీ 21నెలలు అమలు చేయకుండా ఉద్యోగ, ఉపాధ్యాయులను ఇబ్బంది పెట్టారన్నారు. మీ కారణంగా ఉద్యోగ, ఉపాధ్యాయలకు పెంచిన జీతం అమలు కాకుండా 21 నెలలు నష్టపోయారన్నారు. ఈ యేడాది జూన్ 30వ తేది నాటితో మొదటి పిఆర్‌సి గడువు ముగియబోతుందన్నారు. పిఆర్‌సి కమిషన్ నియమించక పోవడం అన్యాయం, ఉద్యోగులను, ఉపాధ్యాయులను దగా చేయడమే అవు తుందన్నారు. ఈ విషయంలో మీరు అనుసరిస్తున్న వైఖరి ఏ మాత్రం సమ ర్థనీయమన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచు కుని తక్షణమే పిఆర్‌సి ఏర్పాటు చేయాలన్నారు. పిఆర్‌సిని ఏర్పాటు చేయని పక్షంలో ఉద్యోగ, ఉపాధ్యాయులు పక్షాల బిజెపి ఉద్యమనిస్తుందన్నారు.

# 19 నుంచి జిల్లాల్లో కంటి వెలుగు శిబిరాలు

**షెడ్యూల్ ప్రకారం ప్రజలు వచ్చేలా ప్రణాళిక రూపొందించుకోవాలి**

**ప్రతి ఇంటికి కంటి వెలుగు ఆహ్వాన పత్రిక వెళ్లాలి**

**సకాలంలో క్యాంపులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలి**

**కలెక్టర్ల విడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి హరీశ్‌రావు**

**హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ నెల 18న కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు ఖమ్మం లో లాంఛనంగా ప్రారంభిస్తారని.. ఆ తరువాత 19న అన్ని జిల్లాల్లో నూ కంటి వెలుగు శిబిరాలను ప్రారంభించనున్నట్టు వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు జిల్లా కలెక్టర్లకు చెప్పారు. 19 నుంచి జిల్లాల్లో ప్రారంభిస్తున్న నేపథ్యంలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా.. అన్ని రకాల చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను మంత్రి ఆదేశించారు. కంటి వెలుగు రెండో విడత కార్యక్రమంపై మంత్రి హరీష్ రావు సోమవారం ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుంచి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. వీడియోకాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ అంజనీ కుమార్ వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి రిజ్వీ, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ శ్వేత మహంతి పాల్గొన్నారు. జనవరి 19న ఉదయం 9 గంటల నుంచి జిల్లాల్లో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించాలని మంత్రి కలెక్టర్లను ఆదేశించారు. సీఎం కేసీఆర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని.. ఇలా చాలా సున్నితమైన కార్యక్రమమని.. దీనిని పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. కంటి వెలుగు క్యాంపుల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు తగిన భద్రత కల్పించాలన్నారు. 18న ఖమ్మంలో సీఎం లాంఛనంగా ప్రారంభిస్తుండగా.. 19న జిల్లాల్లోలన ప్రారంభించాలన్నారు. 19న జిల్లాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జడ్పీ ఛైర్మన్లు, జడ్‌పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు వారి పరిధిలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు. జిల్లాల్లో కలెక్టర్, డీఎంహెచ్‌వోలు వాట్సాప్ ద్వారా ప్రతి బృందం సకాలంలో క్యాంపులు ప్రారంభించేలా పర్యవేక్షణ చేయాలన్నారు. జిల్లాల్లో ఉన్న వైద్య బృందాలు సమీప పట్టణాలు, మండల కేంద్రాల్లో నైట్‌హాల్ట్ చేసేలా కలెక్టర్ చర్యలు తీసుకోవాలన్నారు. ఉదయం 8.45 గంటలకే బృందాలు క్యాంపుకు చేరుకో వాలన్నారు. కంటి వెలుగు క్యాంపు నిర్వహణకు సంబంధించిన విషయం ప్రతి ఒక్కరికి తెలిసేలా ప్రతి ఇంటికి కంటివెలుగు ఆహ్వాన పత్రిక వెళ్లేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు ఉదయం, మధ్యాహ్నం సమయాల్లో వచ్చేలా షెడ్యూల్ చేయాలన్నారు. క్యాంపు నిర్వహణకు అవసరమైన సామాగ్రి, మందులు, కళ్లద్దాలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కంటి వెలుగు శిబిరాలకు వచ్చే ప్రజలకు తప్పనిసరిగా వారి ఆధార్‌కార్డు తీసుకుని వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. వీడియో



కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమానిన నిర్వహిస్తున్నందున కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని.. ప్రణాళికా బద్ధంగా ప్రజలు క్యాంపులో పాల్గొని కంటి పరీక్షలు చేయించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో కంటే బృందాల సంఖ్య రెట్టింపు చేసినందున అధికంగా ప్రజలకు కంటి వెలుగు క్యాంపులు అందుబాటులో వచ్చే విధంగా అధికారులు పనిచేయాలన్నారు. ప్రజల సౌకర్యార్థం అవసరమైన ఏర్పాట్లు చేయాలని.. చిన్న పొరపాటు కూడా జరగకుండా జాగ్రత్త వహించాలని సీఎస్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

# డిమాండ్ బ్యాడ్జీలతో కంటి వెలుగు డ్యూటీలకు

**తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ నిర్ణయం**

**హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త:** వైద్య, ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న అన్ని రకాల ఏఎన్‌ఎంలు డిమాండ్ బ్యాడ్జిలతో కంటి వెలుగు రెండో విడత కార్యక్రమంలో డ్యూటీలకు హాజరు కావాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ నిర్ణయించింది. వైద్య, ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న 2వ ఏఎన్‌ఎంలు, ఈసీఏఎన్‌ఎంలు, అర్బన్ హెల్త్ సెంటర్స్ ఏఎన్‌ఎంలు, వైద్య, విధాన పరిషత్ ఏఎన్‌ఎంలు, హెచ్‌ఆర్డీ ఏఎన్‌ఎంలు ఇతర అన్ని రకాల ఏఎన్‌ఎంలను యధావిధిగా రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 18 నుంచి 21 వరకు జరిగే కంటి వెలుగు వెలుగు కార్యక్రమంలో డిమాండ్ బ్యాడ్జిలతో డ్యూటీలకు హాజరు కావాలని యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎండీ ఫసియోద్దీన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె యాద నాయక్ తెలిపారు. వైద్య, ఆరోగ్య రంగానికి ఆయువు పట్టుగా ఉండి క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఏఎన్‌ఎంలు రెండు దశాబ్దాలుగా కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్నా నేటికీ రెగ్యులరైజ్ కాకపోవడం అత్యంత దుర్మార్గమన్నారు. ఏఎన్‌ఎంలు ఏక కాలంలో 36 రకాల రికార్డులను ఆన్‌లైన్‌లో.. ఆఫ్‌లైన్‌లో నమోదు చేస్తున్నారని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైద్య, ఆరోగ్య పథకాలను సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నారని అన్నారు. గత 23 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఏఎన్‌ఎంలకు 8, 9, 10 పీఆర్‌సీల ప్రకారం బేసిక్‌పే ఇచ్చారు.. కానీ ప్రస్తుతం తెలంగాణలో మొదటి పీఆర్‌సీ బేసిక్‌పే ఇవ్వకుండా 30 శాతం వేతనాలు పెంచడం వలన ఏఎన్ ఎంలు ప్రతి నెలా రూ. 5వేలు నష్టపోతున్నారని యాద నాయక్ ఆవే దన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వీరందరినీ వెంటనే ఎటువంటి షరతులు లేకుండా రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ స్పందనను బట్టి జనవరి 22న తదుపరి భవిష్యత్ కార్యాచరణను ప్రకటించనున్నట్టు తెలిపారు.

# తెలంగాణ పదం లేకుండా ఏర్పాటైన బిఆర్‌ఎస్

**ఆ పార్టీ పనిపట్టే దిశగా కాంగ్రెస్ : మహేష్‌కుమార్‌గౌడ్**

**హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త:** పార్టీలో తెలంగాణ అనే పదం లేకుండా బిఆర్‌ఎస్ ఏర్పాటు చేసుకున్నారని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్‌గౌడ్ అన్నారు. సోమ వారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఉపాధ్యాయ సంఘం నాయ కులు హర్షవర్ధన్‌రెడ్డితో కలిసి మీడియా సమావేశంలో మాట్లా డారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నో ఆటుపోట్లు చూసిన సముద్రం లాంటిదన్నారు. పదవులే పరమావధిగా బిజెపి, టిఆర్‌ఎస్ నాయకులు పనిచేస్తున్నారన్నారు. సోనియాగాంధీ లేకపోతే తెలంగాణ లేదని, మీకు పదవులు వచ్చాయంటే సోనియాగాంధీ బిక్షతో వచ్చా యన్నారు. ఈ నెల 20, 21, 22లో ఎఐసిసి ఇన్‌చార్జి తెలంగాణ పర్యటనకు వస్తున్నారని, ఇటీవలం కలవని నేతలతో కూడా సమావేశం అవుతారన్నారు. హాత్ సే హాత్ జోడో యాత్ర, పార్టీ బలోపేతం మీద చర్చిస్తారన్నారు. రాష్ట్రంలో ఉన్న రాజకీయ పరిస్థితులలో కాంగ్రెస్ పార్టీ వైపు ప్రజలు చూస్తున్నారన్నారు. టీచర్ల బదలీలు, ప్రమోషన్లు తప్పుల తడకగా ఉందన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా జరగాల్సిన ఎన్నికలకు వందల కోట్లు పెట్టి సామాన్యులు ఎన్నికల్లో పాల్గొనకుండా చేస్తున్నారన్నారు. టీచర్ల ఎమ్మెల్సీలో కూడా అదే కుట్ర చేస్తున్నారన్నారు. ఉపా ధ్యాయ సంఘం నాయకులు హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎన్నికలలో కూడాద మరోసారి వంచించకుండా ఆదరాబాదరాగా ఎన్నికలకుగా వెళ్లారన్నారు. ఇతర శాఖలలో పదోన్నతులు ఇచ్చి ఉపాధ్యాయులకు గతంలో ఇవ్వలేదన్నారు. అనేక సార్లు కాంగ్రెస్ పార్టీ చేసిన పోరాటం వల్లనే ప్రమోషన్లు వచ్చినందుకు సంతోషం కానీ, ఉపాధ్యాయులకు 2005 లోనే ఇప్పుడు ఇచ్చిన అన్ని పదోన్నతులు ఇచ్చామన్నారు. టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఈ ప్రకటన చేశారని, కస్తూరిబా పాఠశాలలో బదలీలు లేవు. రాష్ట్రపతి ఉత్తర్వులకు భిన్నంగా జిఓ తెచ్చి బదిలీలలో ఉపాధ్యాయులకు న్యాయం చేయలేద న్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రతి నాలుగు నెలలకు ఒకసారి డిఏలు ఇస్తే, ఇప్పుడు నాలుగు డిఏలు పెండిం గ్‌లో ఉన్నాయన్నారు. ప్రతి నెల ఒకటో తేదిన రావాల్సిన జీతాలు సమయానికి రావడం లేదన్నారు.



# 32 రోజుల్లో ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల ప్రక్రియ పూర్తి

- దరఖాస్తుకు 4 రోజులు.. సర్టిఫికెట్ల సమర్పణకు 3 రోజులు
- అధికారుల వెరిఫికేషన్‌కు మరో 3 రోజుల సమయం
- మార్గదర్శకాలను సిద్ధం చేసిన పాఠశాల విద్య

**హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల ప్రక్రియను 32 రోజుల్లో పూర్తి చేయనున్నారు. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను పాఠశాల విద్య డైరెక్టర్ సిద్ధం చేశారు. అయితే ఏ రోజు నుంచి బదలీలు, పదోన్నతులకు సంబంధించిన ప్రక్రియ ప్రారంభిస్తారనేది ఒకటి, రెండు రోజుల్లో పూర్తి షెడ్యూల్‌ను జారీ చేసే అవకాశం ఉంది. పాఠశాలల్లో క్లియర్ వెకెన్సీ లిస్టును, గ్రేడ్-2 హెడ్మాష్టర్స్ మరియు స్కూల్ అసిస్టెంట్ వెకెన్సీ లిస్టును ఒక రోజు ప్రకటిస్తారు. ఆన్‌లైన్‌లో బదలీల కోసం దరఖాస్తులను స్వీకరించడానికి 4 రోజుల సమయం కేటాయిస్తారు. వాటికి సంబంధించిన హార్డ్ కాపీలను సమర్పించడానికి 3 రోజుల సమయం ఇవ్వనున్నారు. ఉపాధ్యాయులు సమర్పించిన సర్టిఫికెట్స్‌ను వెరిఫికేషన్‌ను 3 రోజుల్లో పూర్తి చేస్తారు. డీఈవో ఆఫీసులో సీనియారిటీ లిస్టుతోపాటు ప్రమోషన్లకు అర్హులైన వారి లిస్టును ప్రకటిస్తారు. వాటిపై అభ్యంతరాలను ఒక రోజు స్వీకరిస్తారు. వాటిని ఆర్‌జేడీ స్థాయిలో ఒక రోజు పరిశీలించి పరిష్కరిస్తారు. మరొక రోజు ఫైనల్ సీనియారిటీ, ప్రమోషన్ లిస్టును ప్రకటిస్తారు. గ్రేడ్-2 హెడ్మాష్టర్స్ బదలీలకు వెబ్ ఆప్షన్లకు ఒక రోజు సమయం ఇస్తారు. ఒక రోజు బదలీలు చేస్తారు. రెండు రోజులు ఎస్‌ఏలు బదలీలకు వెబ్ ఆప్షన్లు ఇవ్వడానికి మరో రెండు రోజులు బదలీలకు అవకాశం ఇస్తారు. ఎస్‌ఏల బదలీల అనంతరం ఎస్‌ఏ లుగా పదోన్నతులు పొం దడానికి వెకెన్సీలు లిస్టు ను ప్రకటిస్తారు. ఎస్‌జీటీ నుంచి ఎస్‌ఏలుగా పదోన్నతులు పొందేవారి నుంచి దరఖాస్తులు. బదలీలకు అవకావం ఉన్న ఎస్‌జీటీల లిస్టు ఒక రోజు ప్రకటిస్తారు. తరువాత 2 రోజులపాటు బదలీల కోసం దరఖాస్తులను స్వీకరిస్తారు. ఇలా మొత్తం 32 రోజులోలన ఉపాధ్యా యుల బదలీలు, పదోన్నతులకు సంబంధిం చిన ప్రక్రియను పూర్తి చేయనున్నారు. వీటికి సంబంధించిన షెడ్యూల్ లను ఒకటి, రెండు రోజుల్లో ప్రకటించనున్నారు.

# 10 లక్షల టన్నుల కంది పప్పుల దిగుమతి

**హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త:** మార్కెట్‌లో పప్పుల ధరలను అదుపు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా 10 లక్షల టన్నుల కంది పప్పును దిగుమతి చేయాలని నిర్ణయించింది. కంది పప్పు దిగుమతికి 2024 మార్చి 31వ తేదీ వరకూ లైసెన్స్ కూడా ఇచ్చింది. దీంతో దేశీయ మార్కెట్‌లో పెరిగిన పప్పుల ధరల నుండి సామాన్యులకు విముక్తి కలగనుంది. దీనికి సంబంధించి కేంద్రం ప్రణాళికను సిద్ధం చేసింది. గత ఏడాది డిసెంబరు నెలలో దాదాపు 2 లక్షల టన్నుల వరకూ కందులను దిగుమతి చేసుకుంది. మన దేశంలో చాలా వరకూ కంది పప్పు తూర్పు ఆఫ్రికా, మయన్మార్ నుండి వస్తుంది. మరోపక్క గత ఏడాది కందిపప్పు దిగుబడి 43.4 లక్షల టన్నులుగా ఉంది. 2022-23 పంటల సంవత్సరంలో అంటే జూలై నుండి జూన్ నెల వరకూ ఉత్పత్తి 38.9 లక్షల టన్నులు వరకూ ఉంటుందని అంచనా. ప్రధానంగా కరువుతో పాటు, పంటకు అనేక రకాల తెగుళ్ల సోకడం, భారీ వర్షాలతో ఈ సారి కందిపప్పు దిగుబడి తగ్గ నుం దని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి.

# 22న ఎఇఇ పోస్టుల భర్తీ పరీక్ష

**హాల్‌టికెట్ల డౌన్‌లోడ్‌కు అవకాశం: టిఎస్‌పిఎస్‌సి**

**హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త:** వివిధ శాఖల్లోని అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్(ఏఈఈ) పోస్టుల భర్తీకి సంబంధించిన పరీక్షను ఈ నెల 22న నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన హాల్ టికెట్స్ కమిషన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. అభ్యర్థులు తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని సూచించింది. వివిధ ప్రభుత్వ శాఖల్లోని 1540 ఏఈఈ పోస్టుల భర్తీ కోసం సెప్టెంబర్ 3న టీఎస్‌పీఎస్‌సీ నోటిఫికేషన్ నంబర్12-2022ను జారీ చేసిన విషయం తెలిసింది. ఏఈఈ పరీక్షను ఈ నెల 22న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు.. తిరిగి మధ్యాహ్నం 2.30 గంల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఓఎంఆర్ విధానంలో నిర్వహించనున్నారు. అభ్యర్థులు 45 నిమిషాల ముందుగానే పరీక్షా కేంద్రంలోని వెళ్లాల్సి ఉంటుందని కమిషన్ ప్రకటించింది.

# రాష్ట్రంలో కరోనా తాజా కేసులు-1

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 14:** రాష్ట్రంలో కరోనా పాజిటివ్ కేసులు బాగా తగ్గాయి. శనివారం సాయంత్రం వరకు ఒక్క రోజు లో ఒక్క పాజిటివ్ కేసు మాత్రమే నమోదైనట్లు వైద్య ఆరోగ్య శాఖ తెలి పింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,449 పాజిటివ్ కేసులు నమోద య్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4,111 వరకు చేరింది. ఒక్క రోజులో 3,527 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 3,83,35,966 మందికి కరోనా పరీక్షలు నిర్వ హించారు. ఇప్పటివరకు కరోనా నుంచి 8,37,293 మంది కోలుకోగా (99.51శాతం) శనివారం ముగ్గురు కోలుకున్నారు. మొత్తం యాక్టివ్ కేసుల సంఖ్య 45కు చేరింది. శనివారం నమోదైన కేసుల్లో జిహెచ్‌ఎంసి పరిధిలో ఒక్క కరోనా పాజిటివ్ కేసు నమోదైంది.

# విద్యార్థుల నామినల్ రోల్స్‌ను 19లోపు పంపించాలి

**ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్‌మిట్టల్**

**హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఇంటర్మీడియట్ విద్యార్థులకు సంబంధించిన నామినల్ రోల్స్ వివరాలను ఈ నెల 19లోపుగా ఇంటర్ బోర్డుకు పంపించాలని ఇంటర్‌బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ కాలేజీల ప్రిన్సిపాల్స్‌ను ఆదేశించారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు 2022-23 విద్యా సంవత్సరానికి సంబంధించిన వార్షిక పరీక్షలు మార్చి 15 నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులకుక సంబంధించి హాల్ టికెట్స్ పేర్లలో తప్పులను.. విద్యార్థి పేరుతో తప్పులను, సెకండ్ లాంగ్వేజ్‌లో మార్పులు, మీడియం మార్పు, గ్రూప్ మార్పు తదితర వాటికి సంబంధించిన మార్పులు ఏమైనా ఉంటే.. సంబంధిత కాలేజీ ప్రిన్సిపాల్స్ జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి ద్వారా ఇంటర్ బోర్డుకు మెయిల్ ద్వారా పంపించాలని నవీన్ మిత్తల్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాలేజీల ప్రిన్సిపాల్స్ నామినల్ రోల్స్‌ను ఈ నెల 19లోగా పంపించాలని.. అదనపు సమయం కేటాయించబడతని ప్రకటనలో స్పష్టం చేశారు.

# సిఎం కెసిఆర్‌కు ఓటమి భయం పట్టుకుంది

- జాతీయ కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి



**హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎన్నికల తేదీ దగ్గర పడుతుండడంతో ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ఓటమి భయం పట్టుకుందని జాతీయ కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కోదండరెడ్డి అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ నూతనంగా నిర్మాణంలో ఉన్న సచివా లయం వచ్చే నెల 17న ప్రారంభమ వుతుందని లేఖ విడుదల చేశారన్నారు. భవన నిర్మాణంలో కాంగ్రెస్‌కి బలమైన సంబంధం ఉందన్నారు. కూల్చే సమయంలో సిఎంని కలసి అందులో కొత్త భవనాలు ఉన్నాయని, ఒకసారి పునరాలోచన చేయాలని కాంగ్రెస్ కోరిందని, ఎవరి మాట వినకుండా శంకుస్థాపన చేశారన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజా ధనం దుర్వినియోగం కాకుండా ఉండాలని అనేక సార్లు చెప్పినా వాళ్లకు ఇష్టం ఉన్నదే చేస్తున్నామన్నారు. 17వ తేదిన సిఎం పుట్టినతేది నేపథ్యంలో ప్రకటించామని అంటున్నారు. జన్మదినం పెద్ద జరుపుకోండి, కానీ సచివాలయం ప్రారంభం ఎందుకు అన్నారు. ఏదైనా అధికారిక భవన నిర్మాణంలో విధివిధానాలు ఉంటా యన్నారు. ఆదరాబాధరగా నిర్మించిన భవనానికి అన్ని రకాల అనుమతులు తీసుకోవాలి. ఇది ప్రైవేటు భావనలకు కూడా వర్తిస్తుందన్నారు. సిఎం అధికారంలోకి వచ్చాక ఏదైనా నా శిలాఫలకం ఉండాలని అనుకుంటున్నారు. అన్ని మతాలను కాంగ్రెస్ గౌరవిస్తుందన్నారు. కానీ ప్రజలు ఎన్నుకునే ప్రభుత్వం జోతిష్యం మీద ఆధారపడటం సరికాదు అన్నారు. సచివాలయం నిర్మాణం ఇంకా పూర్తి కాలేదని, ఒకవైపు నిర్మాణ పనులు జరుగుతున్నాయని అన్నారు. నిర్మాణం పూర్తయిన తరువాత పర్యావరణ, అగ్నిమాపక, హెచ్‌ఎండిఎ అనుమతులు తీసుకోవాలన్నారు. భవన నివాసానికి యోగ్యం గా ఉందని శాఖలు అనుమతి ఇవ్వాలన్నారు. అలాంటివి ఏమీ లేకుండా ఆక్యు పెన్సీ సర్టిఫికెట్లు లేకుండా సచివాలయం ఎలా ప్రారంభిస్తారన్నారు. సిఎం కెసిఆర్‌కు ఓటమి భయం పట్టుకుందని, ప్రజల సొమ్ము ప్రతిపైసా జాగ్రత్తగా ఖర్చు పెట్టే బాధ్యత మీ మీద ఉందన్నారు. సచివాలయంలో ఉన్నవిలువైన వస్తువులు ఎక్కడికి పోయాయి, ఎవరికి అమ్మారు అనేది ఇంత వరకు చెప్పలేదన్నారు. ప్రారంభించే తేది మీద పునరాలోచన చేయాలన్నారు.

# మేడ్చల్ కలెక్టరేట్‌లో ఓ గిరిజన రైతు కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యాయత్నం

**అడ్డుకున్న పోలీసులు, కలెక్టరేట్ ఉద్యోగులు**
**తమ వంశపార భూములు**
**మరొకరు అమ్ముకున్నారు : గిరిజన రైతులు**
**బాధిత గిరిజన రైతులు నలబై యేళ్ల కిందట**
**బతుకుదెరువు కోసం యాదాద్రి-భువనగిరి జిల్లాకు వలస**



గంగారాంనాయక్‌ను శామీర్‌పేట పిఎస్‌కు తరలించిన దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 16,ప్రభాతవార్త:** మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలోపల సోమవారం ఉదయం గంగారాం నాయక్ అనే గిరిజన రైతు ఒంటిపై కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యాయత్నం చేశారు. దీన్ని పసిగట్టిన పోలీసులు, స్థానికంగ ఉన్న వారు, కలెక్టరేట్ ఉద్యోగులు వెంటనే అడ్డుకున్నారు. ప్రజావాణి జరుగుతున్న సమయంలో బయట ఈ సంఘటన చోటుచేసుకుంది. వెంటనే పోలీసులు, ఉద్యోగులు స్పందించి కిరోసిన్ పోసుకున్న గిరిజన రైతు షర్ట్‌ను విప్పించి పారిశుద్యం వారి షర్ట్‌ను ఇప్పించారు. ఆ తరువాత కలెక్టరేట్‌కు వచ్చిన ఆ గిరిజన రైతును వెంట వచ్చిన వారిని శామీర్‌పేట పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఆయనతో పాటు మరో ముగ్గురు గిరిజన రైతులు వచ్చినట్లు సమాచారం. గత సోమవారం వచ్చి కలెక్టరేట్‌లో దీనికి సంబంధించిన ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మేడ్చల్ జిల్లా పరిధిలోని మేడ్చల్ మండలం రాజబొల్లారం గ్రామానికి చెందిన 207సర్వేనెంబరులో 18.05ఎకరాల భూమి ఉన్నట్లు, ఆ భూమి తమకు దక్కటం లేదని యాదాద్రి-భువనగిరి జిల్లా రాజాపేట మండలం పుట్టగూడెంతండకు చెందిన గిరిజన రైతులు మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌కు వచ్చారు. మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం ప్రజావాణి జరుగుతుండగా ఆ రైతులు నలబై ఏళ్ల ముందు నుంచి వంశపారంగ వస్తున్న తమ భూమిని కొందరు ఆక్రమించావారని అమ్ముకున్నారని నిరసన వ్యక్తం చేసి వెంట తెచ్చుకున్న కిరోసిన్ బాటిల్ విప్పి గంగారాంనాయక్ అనే రైతు తన ఒంటిపై పోసుకుంటుండగ అక్కడే ఉన్న పోలీసులు, స్థానికంగ ఉన్న వారు, ఉద్యోగులు అడ్డుకున్నారు. అయితే ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మేడ్చల్ మండలం రాజబొల్లారంలో తమకు వంశపారంగ ఉన్న భూములను తమకు దక్కకుండ చేశారని, దీనిపై విచారణ జరిపి తగు న్యాయం చేయాలని బాధిత గిరిజన రైతులు కోరారు. దీంతో ఆత్మహత్యాయత్నంకు పాల్పడిన గంగారామ్‌నాయక్‌ను శామీర్‌పేట పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చి పంపటం జరిగిందన్నారు. రాజబొల్లారం తండ నుంచి నలబై ఏళ్ల కిందటనే బ్రతుకు దెరువు కోసం యాదాద్రి-భువనగిరి జిల్లాకు వలస వెళ్లినట్లు తెలిపారు.

# హైదరాబాద్‌లో హనీట్రాప్ ద్వారా అమాయకుల దోపిడీ

## సెంట్రల్ జోన్ పోలీసులకు పట్టుబడిన 12 మంది ముఠా

## బర్తరఫ్ అయిన హోంగార్డు ముఠా నాయకుడు

**హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త:** హనీ ట్రాప్ గురించి అందరికి తెలిసిందే. డబ్బున్న వారిని అందమైన అమ్మాయిల చేత తెలివిగా బురిడి కొట్టించి ఆనక వారి వద్ద నుంచి లక్షలాది రూపాయలను దోచుకునే నేరగాళ్ల గోల్‌మాల్ కార్యకలపాలే హనీ ట్రాప్. ఈ తరహా వ్యవహారాలు ఇప్పటి వరకు దేశంలోని ఇతర ప్రాంతాలకు చె ందిన వారు నేరాలకు పాల్పడగా బాధితులు అనేక మంది హైదరాబాదీయులు వున్నారు. కానీ తొలిసారిగా హైదరాబాద్‌కు చెందిన 12 మంది సభ్యులు గల బందిపోటు ముఠా నగరానికే చెందిన పలువురిని ఇదే తరహాలో దోచుకున్న వైనాన్ని సెంట్రల్ జోన్ పోలీసులు రట్టు చేశారు. ఈ ముఠాకు నాయకుడు ఉద్యోగం నుంచి భర్తరఫ్ అ యిన హోంగార్డు కాగా సొంతంగా ఆన్‌లైన్ న్యూస్ ఛానల్ నడుపుతున్న మరో నేరగాడు ఇతగాడికి డిప్యూటీగా వున్నాడు. ఈ ముఠాలో ముగ్గురు లేడీ కిలాడీలు వున్నా రు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి లక్షా 50 వేల రూపాయల నగదు, రెండు డమ్మీ పిస్తోళ్లు, పది కత్తులు, మూడు మోటార్ సైకిళ్లు, ఒక హోంగార్డు ఐడి కార్డ్, మ రొక మీడియా కార్డు, 12 సెల్‌ఫోన్లను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సెంట్రల్ జోన్ డిసిపి రాజేష్ చంద్ర సోమవారం మీడియాకు వెల్లడించారు. ముషీరా బాద్‌కు చెందిన మహమ్మద్ వికార్ మెహదీ (33) 2016 వరకు కొంతకాలం సిటీ పోలీసు విభాగంలో హోంగార్డుగా పనిచేయగా హనీ ట్రాప్ నేరంతో పాటు దోపిడి కేసుల్లో అరెస్టవడంతో ఉద్యోగం నుంచి తొలగించారు. దీని తరువాత ముషీరాబాద్‌లోనే పూల వ్యాపారం చేస్తూ ఈ తరహా నేరాలు చేస్తున్నాడు. కాగా ఇతని ముఠాలో పాతబస్తీలోని యాకూత్‌పురాకు చెందిన అహ్మద్ రిజ్వాన్ (38) ఓ ఆన్‌లైన్ న్యూస్ ఛాన ల్ నిర్వహిస్తూ వికార్ మెహదీ గ్యాంగ్‌లో డిప్యూటీగా వుంటూ నేరాలకు సహ కరించసాగాడు. వీరిద్దరితో పాటు భవానినగర్‌కు చెందిన ఇమ్రాన్ ఖాన్ (35) కూడా ముఠాలో కీలకంగా వుంటున్నాడు. వీరితో పాటు పహాడిషరీఫ్‌కు చెందిన మహమ్మ ద్ ఇస్మాయిల్ అలియాస్ బాబు మియా (31), షేక్ సమీరా అలియాస్ షేక్ హామీదా బీ (35), రేతిబౌలికి చెందిన మహమ్మద్ అలీ (24), సయీదా ఉజ్మా ఫాతిమా (23), భవానినగర్‌కు చెందిన మజీద్ అహ్మద్ (28), షా అలీబండకు చెందిన సయ్యద్ రఫీక్ (29), యాకూత్‌పురాకు చెందిన షేక్ బషీర్ (30), సంతోష్‌నగర్‌కు చెంది న మహమ్మద్ కలీం ఖాన్ (40), ముషీరాబాద్‌కు చెందిన మహమ్మద్ సిరాజ్ మెహదీ (30)లు సభ్యులుగా వున్నారు. ఈ ముఠా హనీ ట్రాప్ నేరాలను పక్కాగా అమలు చేసేది. ఒంటిరిగా వున్న వ్యాపారులను, డబ్బున్న వాళ్లను తెలివిగా ఎంపిక చేసుకుని ముఠాలోని ముగ్గురు మహిళా సభ్యుల చేత తీయటి మాటలు మాట్లాడించి తమకు అనుకూలంగా వుండే హోటల్ లేదా రెస్టారెంట్‌కు లంచ్‌కు పిలిపించేది. అక్కడ హనీ ట్రాప్‌లోని లేడి కిలాడిలు సదరు బాధితుడితో సరస సల్లాపాల గురించి మాట్లాడు తుండే తరుణంలో మిగతా వారు వచ్చేస్తారు. అనంతరం అందరు కలిసి బాధితుడిని భయభ్రాంతులకు గురిచేస్తారు. ఇందులో ముఠా నాయకుడు వికార్ మెహదీ తాను పోలీసు అధికారినని చెప్పేవాడు. డిప్యూటీగా వుండే అహ్మద్ రిజ్వాన్ తనను తాను మీడియా అధినేతగా న్యూస్ ఛానల్ యజమానిగా చెప్పుకుంటూ మర్యాదగా కోరినంత డబ్బులు ఇవ్వకుంటే మీడియాలో నీ బాగోతం టెలికాస్ట్ చేస్తానని బెదిరించి అందినంతా దండుకునే వారు. ఇదే సమయంలో మిగతా వారు డమ్మీ పిస్తోళ్లను, కత్తులను చూపి బాధితుడిని భయ పెట్టేవారు. ఈ క్రమంలో మొదట కొంత, ఆ తరువాత సెల్‌ఫోన్‌లో బెదిరించి మరికొంత దోచుకునే వారు. ఈ ముఠా నాయ కుడు వికార్ మెహదీపై చిక్కడపల్లి, పంజాగుట్టలలో ఇదే తరహా కేసులుండగా ముషీరాబాద్‌లో సస్పెక్ట్ షీట్ వుంది. మహమ్మద్ కలీంపై పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో మహమ్మద్ సిరాజ్ మెహదీపై ముషీరాబాద్ పోలీసు స్టేషన్‌లో ఇదే తరహా నేరానికి సంబంధించిన కేసు వుంది. ఈ ముఠాలో హెన్నా అనే మరో మహిళ వుండగా ఆ మె పరారీలో వుంది. కాగా ఈ ముఠా గత ఏడాది జనవరి నుంచి ఈ ఏడాది జనవరి వరకు పలుచోట్ల నేరాలకు పాల్పడింది. ఇందులో మొదట ముషీరాబాద్‌లో గత ఏడాది మార్చి నెలలో సయ్యద్ కుంద్‌మీర్ అనే వ్యక్తిని హనీ ట్రాప్‌లో దించి అతని వద్ద నుంచి రెండు విడతలుగా ఐదు లక్షల రూపాయలను దోచుకుంది. అనంతరం జూన్ నెలలో ముషీరాబాద్‌లోనే ఖలీల్ పాషా అనే వ్యక్తిని ఇదే తరహాలో ట్రాప్ చేసి అతని వద్ద నుంచి రెండున్నర లక్షల రూపాయలను దోచుకుంది. దీని తరువాత గ త ఏడాది జూలై నెలలో సంతోష్‌నగర్‌లో ఇబ్రహీం ఖాన్ అనే వ్యక్తిని ఇదే తరహాలో ట్రాప్ చేసి అతని వద్ద నుంచి 50 వేల రూపాయలను దోచుకుంది. ఇక ఈ ఏడాది జనవరి నెల మొదటి వారంలో ముషీరాబాద్‌కు చెందిన సూరజ్ సమంత అనే వ్యాపారిని హనీ ట్రాప్ చేసి అతని వద్ద నుంచి నాలుగు లక్షల రూపాయలను దోచుకుం ది. ఈ ముఠా కార్యకలాపాలపై అందిన ఫిర్యాదులపై చిక్కడపల్లి ఎసిపి యాదగిరి నేతృత్వంలో ముషీరాబాద్ ఇన్‌స్పెక్టర్ జహంగీర్ యాద వ్, డిఐ ప్రశాంత్‌లతో కూడి న బృందం పక్కాగా వ్యవహరించి ఆదివారం నాడు మొత్తం 12 మంది బం దిపోటు ముఠాను పట్టుకుంది. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి లక్షా 50 వేల రూపాయ ల నగదు, రెండు డమ్మీ పిస్తోళ్లు, పది కత్తులు, మూడు మోటార్ సైకిళ్లు, ఒక హోంగార్డు ఐడి కార్డ్, మరొక మీడియా కార్డు, 12 సెల్‌ఫోన్లను జప్తు చేశారు. ఈ ముఠా ను పట్టుకున్న పోలీసులను డిసిపి రాజేష్ చంద్ర అభినందించారు. సమావేశంలో చిక్కడపల్లి ఎసిపి యాదగిరి, ముషీరాబాద్ ఇన్‌స్పెక్టర్ జహంగీర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



హనీ ట్రాప్ బందిపోటు ముఠా అరెస్టు వివరాలను వెల్లడిస్తున్న సెంట్రల్ జోన్ డిసిపి రాజేష్‌చంద్ర

## బిజెపి కార్యవర్గ సమావేశాల్లో బండి సంజయ్‌పై ప్రధాని ప్రశంసలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 16:** బిజెపి జాతీయ కార్యవర్గ సమావేశాల్లో తెలంగాణ నివేదికను ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ సమర్పించారు. ఈ కార్యవర్గ సమావేశాల్లో సంజయ్‌కు ప్రత్యేక గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్‌ను ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రశంసించారు. ప్రజా సంగ్రామ యాత్ర నుంచి ఇతర రాష్ట్రాల నేతలు నేర్చుకోవాలని ప్రధాని సూచించారు. బండి సంజయ్‌పై మోదీ పొగడ్తల జల్లు కురిపించారు. బండి సంజయ్ కుమార్ అద్భుతంగా మాట్లాడుతారు... పార్టీ అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారంటూ ప్రధాని పేర్కొన్నారు.

## ముగ్గురిని చంపి.. తాను ఆత్మహత్యకు పాల్పడి..

హిమాయత్‌నగర్‌లో బ్యాంక్ ఆఫ్ బరోడాలో మేనేజర్‌గా పనిచేస్తున్న తార్నాక కు చెందిన సిందూర (34)తో గత కొన్ని సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఆద్య(4) పాప ఉంది. వీరు గత 2నెలల క్రితం నుంచి తార్నాకలోని రూపాలీ అపార్ట్‌మెంట్‌లో ఉంటున్నారు. చైన్నెలో ఉంటూ ఇక్కడికి వచ్చి వెళ్లుతుంటాడు. ఇటీవల వీరి వద్దకు ప్రతాప్ తల్లి రాజథి(69) చైన్నె నుంచి వచ్చి వీరి ఇంట్లోనే ఉంటుంది. ఆదివారం బయటకు వెళ్లిన ప్రతాప్ దంపతులు రాత్రి లేట్ నైట్లో ఇంటికి చేరుకున్నారు. సోమవారం మధ్నాహ్నం వరకు సింధూర భ్యాంకు నుంచి రాక పోవడంతో అత్యవసర పనుల విషయంలో పనుల నమిత్తం ఆమెకు బ్యాంక్ సిబ్బంది ఫోన్ చేసినా లిఫ్ట్ చేయలేదు. దీంతో బ్యాంక్ ఉద్యోగి తార్నాకకు వచ్చి వారి ఇంటి తలుపులు తట్టినా ఇంట్లో నుంచి ఎలాంటి స్పందన రాలేదు. దీంతో ఆనుమానంతో డెయిల్ 100కు ఫోన్ ద్వార సమాచారం ఇవ్వడంతో వెంటనే ఒ.యూ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. పోలీసులు కిటికిలోనుంచి చూడగా ప్రతాప్ వేలాడుతూ కనిపించాడు. దీంతో పోలీసులు వెంటనే తలుపులు పగులగొట్టి లోనికి వెళ్లిచూశారు. ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్యహత్యకు పాల్పడిన ప్రతాప్ కనిపించాడు. బెడ్‌రూంలోకి వెళ్లి చూడగా అతని బార్య సిందూర ప్రాణంతో ఉండటంతో ఆమెను ఆసుపత్రికి పంపించారు. మార్గమద్యలోనే ఆమె మృతి చెందింది. ఆమె పక్కనే పాప కూడ మృతి చెంది కనిపించింది. మరో బెడ్‌రూంలోకి వెళ్లిచూడగా తల్లి రజాథి మృతి చెంది కనిపించింది. దీంతో మృత దేహాలను గాంధీకి తరలించారు. కుటుంబ సభ్యులను చైన్నె తీసుకు వెళ్లేందుకు ప్రతాప్ ఎంతో ప్రయత్నించినట్లు తెలిసింది. మరో వైపు ఇటీలే వచ్చిన తన తల్లిని ఒల్డ్‌ఏజ్ హోంలో పెట్టే విషయంలో కూడా బార్య, భర్త మద్య గొడవ జరిగినట్లు తెలిసింది. ఈదే క్రమంలో క్షణికావేశంతో ప్రతాప్ ఆదివారం రాత్రే భార్య, కూతురు, తల్లికి విషం ఇచ్చిలేదా ప్లాస్టిక్ వైరుతో గొంతు నులిమి చంపి తాను ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చు అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం రిపోర్టు వస్తే గాని ఎలా జరిగిందనే వివరాలు తెలుస్తాయని పోలీసులు తెలిపారు. ఆదారాల కోసం క్లూస్ టీంను రప్పించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## నూతన సెక్రటేరియట్ పనులను పరిశీలించిన మంత్రి ప్రశాంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 16:** ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు డాక్టర్ బిఆర్ ఆంబేడ్కర్ నూతన సెక్రటేరియట్ నిర్మాణ తుది దశ పనులను సోమవారంనాడు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి పరిశీలించారు. నిర్మాణ ప్రాంగణం అంతా కలియ తిరిగి అక్కడే అధికారులు,వర్క్స్,ఏజెన్సీతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రధాన ద్వారం,పోర్టికో,అంతర్గత రోడ్లు,ఫౌంటైన్ల నిర్మాణం,గ్రౌండ్ ఫ్లోర్ నుంచి సిఎం బ్లాక్ అయిన 6వ ఫ్లోర్ వరకు గల కారిడార్లు,మంత్రుల చాంబర్స్,వర్క్ స్టేషన్‌లకు సంబంధించిన అన్ని రకాల పనులపై బ్లాక్‌ల వారిగా క్షేత్ర స్థాయిలో పనులు పరిశీలించారు. గ్రానైట్ ఫ్లోరింగ్,మార్బుల్ ఫ్లోరింగ్,ఫాల్స్ సీలింగ్, జీఆర్సీ పనులు,లిఫ్ట్‌ల పనులు,కోర్ట్ యార్డ్ ల్యాండ్ స్కేప్ పనులు,సివరేజ్ వర్క్స్,రెడ్ సాండ్ స్టోన్, ఫైర్ వర్క్స్,ఎలక్ట్రికల్ వర్క్ ఫ్లోర్‌వైస్ క్షేత్ర స్థాయిలో పనుల పురోగతిపై సమీక్షలో చర్చించారు. సిఎం కెసిఆర్ జన్మదినమైన ఫిబ్రవరి 17న రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ నూతన సెక్రటేరియట్ భవనం ప్రారంభోత్సవం చేసుకోవాలని నిర్ణయించుకున్నామని మంత్రి తెలిపారు. నిర్మాణ తుది దశ పనులు శరవేగంగా పూర్తి కావాలని, సరిపడా మ్యాన్ పవర్ పెంచి 10 రోజుల్లో బ్లాకుల వారిగా అన్ని రకాల పనులు పూర్తి చేయాలని మంత్రి అధికారులకు,వర్క్ ఏజెన్సీకి స్పష్టం చేశారు. ఈ సమీక్షలో ఈఎన్సీ గణపతిరెడ్డి,ఎస్ఈ సత్యనారాయణ,ఈఈ శశిధర్,శ్రీనివాస్ పలువురు ఆర్ అండ్ బి అధికారులు,షాపూర్ పల్లోంజీ నిర్మాణ సంస్థ ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## 2 రోజుల్లో టీచర్ల బదలీలు, పదోన్నతులు

సమావేశం అనంతరం మంత్రి సబితా ఇంద్రారెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న పదోన్నతులు, బదలీలు చేపట్టాలని ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు ఆదేశించారని.. ఈ నేపథ్యంలోనే ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం నిర్వహించామని తెలిపారు. రాష్ట్రంలోని 9266 మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇవ్వబోతున్నట్టు తెలిపారు. స్కూల్ అసిస్టెంట్(ఎస్ఏ) నుంచి గెజిటెడ్ హెడ్మాస్టర్(జీహెచ్ఎం)గా.. సెకండరీ గ్రేడ్ టీచర్(ఎస్‌జీటీ) నుంచి పీఎస్‌హెచ్ఎం, స్కూల్‌అసిస్టెంట్(ఎస్ఏ)గా పదోన్నతులు ఇవ్వనున్నట్టు తెలిపారు. అయితే పదోన్నతులు ఇచ్చినప్పటికీ ప్రస్తుతం వారు ఎక్కడ అయితే పనిచేస్తున్నారో అక్కడే కొనసాగుతారని.. బదలీలు మాత్రం 10వ తరగతి వార్షిక పరీక్షలు ముగిసిన తరువాత చివరి పనిదినం అయిన ఏప్రిల్ 23న బదలీలు చేపట్టనున్నట్టు తెలిపారు. షెడ్యూల్‌లో ముందుగా ప్రధానోపాధ్యాయులకు బదలీలు మరియు పదోన్నతులు కల్పించనున్నారు. అనంతరం స్కూల్ అసిస్టెంట్లకు ప్రధానోపాధ్యాయులకు పదోన్నతి కల్పిస్తారు. తదుపరి స్కూల్ అసిస్టెంట్ సమానస్థాయి(పీఎస్‌హెచ్ఎం) బదలీలు.. అనంతరం ఎస్‌జీటీలకు స్కూల్ అసిస్టెంట్స్‌గా పదోన్నతి కల్పిస్తారు. చివరిగా ఎస్‌జీటీలకు బదలీలు చేపడతారు.

ఈ ప్రక్రియ మొత్తం 20 రోజుల్లో పూర్తి చేసేలా ఉత్తర్వులు జారీ చేయనున్నారు. పదోన్నతి పొంది, బదలీ పొందిన ఉపాధ్యాయులందరూ ప్రస్తుతం పని చేస్తున్న పాఠశాలలోనే పనిచేస్తూ చివరి పనిదినం రోజున నూతన పాఠశాలలో విధుల్లో చేరనున్నారు. ఇలా చేయడం వల్ల ప్రస్తుత విద్యా సంవత్సరం అకడమిక్ క్యాలెండర్‌కు ఎలాంటి ఆటంకం కలగకుండా.. విద్యార్థులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోనున్నారు. పదోన్నతులను యాజమాన్యాల వారీగా ఇవ్వనున్నారు. రాష్ట్రంలో 1970 గెజిటెడ్ హెడ్మాస్టర్లు(జీహెచ్ఎం) పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం (పీఎస్‌హెచ్ఎం) ఖాళీలు సుమారు 2000 వరకు ఉన్నాయి.

స్కూల్ అసిస్టెంట్ లాంగ్వేజెస్, ఫిజికల్ ఎడ్యుకేషన్ పోస్టుల్లో ప్రస్తుతం ఖాళీగా ఉన్న 960 పోస్టులకు పాత పద్ధతిలోనే పదోన్నతులు కల్పిస్తారు. అప్‌గ్రేడేషన్ పోస్టులైన 10,479పై కోర్టు కేసు పరిష్కారం అయిన తరువాత కోర్టు ఆదేశాల మేరకు వాటికి పదోన్నతులు కల్పించనున్నారు. మోడల్ స్కూల్స్, కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాల్లో తదుపరి బదలీలు, పతోన్నతులు చేపట్టనున్నట్టు తెలిపారు. సమావేశంలో పాల్గొన్న ఉపాధ్యాయ సంఘాల నేతలు జీవో 158 ప్రకారం ఎంఈవో, డైట్ లెక్చరర్ ప్రమోషన్స్ కూడా ఇవ్వాలని కోరాయి. అందుకు మంత్రులు స్పందించి న్యాయ సలహా తీసుకొని షెడ్యూల్‌లో చేర్చాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. జీవో 317 బాధితుల సమస్యలను కూడా పరిష్కరించిన తరువాతనే పదోన్నతులు, బదలీల షెడ్యూల్ జారీ చేయాలని ఉపాధ్యాయ సంఘాలు కోరాయి. అందుకు మంత్రులు స్పందించి బదలీల కంటే ముందుగానే నిర్ణయం తీసుకుంటామని జేఏసీల నేతలకు చెప్పినట్టు ఉపాధ్యాయ సంఘాల నేతలు తెలిపారు.

### ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పీఆర్‌టీయూ టీఎస్ కృతజ్ఞతలు

తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు సంక్రాంతి కానుకగా బదలీలు, పదోన్నతుల షెడ్యూల్ విడుదలకు ఆదేశాలు జారీ చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుకు పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పి శ్రీపాల్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు, ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. బదలీలు, పదోన్నతుల కోసం కృషి చేసి.. చర్చలు జరిపిన మంత్రులు పి సబితా ఇంద్రారెడ్డి, టి హరీష్‌రావులకు కూడా వారు కృతజ్ఞతలు తెలిపారు.

### పండిట్స్ అప్‌గ్రేడేషన్ తరువాతనే పదోన్నతులు ఇవ్వాలి: ఎస్‌ఎల్‌టీఏ

పండిట్స్, పీఈటీల అప్‌గ్రేడేషన్ అంశంపై కోర్టు తీర్పు అనంతరమే ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల షెడ్యూల్‌లను జారీ చేయాలని స్టేట్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ స్టేట్(ఎస్ఎల్‌టీఏ టీఎస్) రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఇదే విషయాన్ని తాము చర్చల సమయంలో ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావుకు చెప్పామని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు చక్రవర్తుల శ్రీనివాస్ తెలిపారు. కానీ మంత్రులు మాత్రం ప్రస్తుతం క్లియర్ వెకెన్సీ ఉన్న పోస్టులకు షెడ్యూల్‌ను జారీ చేయనున్నటు చెప్పారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 1000 వరకు ఉన్న క్లియర్ వెకెన్సీలు కానీ, అప్‌గ్రేడెడ్ పోస్టులు కానీ ఒకేసారి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## వందేభారత్ ట్రైన్ సామాన్యులకు, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో లేదు

### మాజీమంత్రి పొన్నాల లక్ష్మయ్య

**హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త:** వందే భారత్ ట్రైన్ సామాన్యులు, మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉండే ట్రైన్ కాదని మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య అన్నారు. వందేభారత్ రైతులను సికింద్రాబాద్ నుంచి విశాఖపట్టణం రెండు రాష్ట్రాల మధ్య రాకపోకలను కొనసాగింపుగా ప్రధాని వర్చువల్‌గా ప్రారంభించారని అన్నారు. వందేబారత్ ట్రైన్ ఏదో మొదటి సారిగా ప్రారంభిస్తున్నట్లు ప్రధాని,మంత్రులు, గవర్నర్ ఆర్భాటాలు చేశారని, ఇది మొదటి ట్రైన్ కాదని, ఇప్పటికే 17 ట్రైన్‌లు నడుస్తున్నాయని, ఇది 18వ ట్రైన్ అన్నారు. అవసరమైన విషయాలను పక్కకుపెట్టి కొత్త పేర్లు, కొత్త నినాదాలు, ప్రచారాలు, ప్రారంభోత్సవాలు చేస్తున్నారన్నారు. విభజన చట్టంలోని అంశాలు మీ ప్రభుత్వం ఉండి అమలు చేయడం లేదన్నారు. దక్షిణాది తెలుగు రాష్ట్రాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారన్నారు. నేను రాజకీయ కోణంలో విభజిండానికి ఈ మాటలు చెప్పడం లేదన్నారు. తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఏదో మేలు చేస్తున్నాడు అని నటిస్తున్నారన్నారు. బిజెపికి ప్రజలు గుణపాఠం చెప్పాలన్నారు.

## రాష్ట్రానికి మరో ప్రతిష్టాత్మక ...

ఈ కేంద్రం ఏర్పాటు కోసం హైదరాబాద్‌ను ఎంచుకున్నందుకు సంతోషంగా ఉందని ఐటీ,మున్సిపల్,పరిశ్రమల శాఖ మంత్రి కెటిఆర్ తెలిపారు.లైఫ్ సైన్సెస్ రంగంలో తెలంగాణ రాష్ట్రానికి ఉన్న అనుకూలతలు,సత్తాకు ఈ కేంద్రం ఏర్పాటే నిదర్శనమని పేర్కొన్నారు. తెలంగాణలో పాటు ప్రపంచ వ్యాప్తంగా లైఫ్ సెన్సెస్ రంగం ఎదుగుదల,ఎకో సిస్టం పెంపొందించడనికి తమ ప్రభుత్వం చేపట్టిన ముందడుగుగా ఈ కేంద్రం ఏర్పాటును భావించాలన్నారు. లైఫ్ సైన్సెస్ హెల్త్ కేర్ రంగంలో ఉన్న అవకాశాలను భారత దేశం అందిపుచ్చుకోవడానికి ఈ కేంద్రం ఏర్పాటు దోహదపడుతుందని మంత్రి కెటిఆర్ అశాభావం వ్యక్తం చేశారు. హెల్త్‌కేర్,లైఫ్ సైన్సెస్ రంగాల్లో అగ్రగామిగా నిలిచేందుకు భారత దేశానికి అవకాశం ఉందని వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ ప్రెసిడెంట్ బోర్గే బ్రెండే అన్నారు. ప్రభుత్వం,పరిశ్రమల మధ్య సమన్వయంతో పాటు ఉద్యోగ,ఉపాధి కల్పన విషయాల్లో హైదరాబాద్ కేంద్రం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. హైదరాబాద్‌లో సీ ఫర్ ఐఆర్ ఏర్పాటు వల్ల ఆరోగ్య సంరక్షణ రంగంలో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఫోరమ్ అధ్యక్షుడు బ్రెండే అన్నారు.

వ్యాక్సిన్‌లు,ఎన్నో ఔషధాల తయారీలో భారతదేశం,హైదరాబాద్‌లకు మంచి ట్రాక్ రికార్డు ఉందని, నాలుగవ పారిశ్రామిక విప్లవ సాంకేతికతను ఉపయోగించుకుని ఆరోగ్య సంరక్షణలో గ్లోబల్ పవర్ హౌస్‌గా ఇండియా మారుతుందని ఫోరమ్ హెల్త్‌కేర్ హెడ్ డాక్టర్ శ్యామ్ బిషెన్ అన్నారు. ఈ ఎదుగుదలకు తెలంగాణ రాష్ట్రమే నాయకత్వం వహిస్తుందన్నారు. ప్రాంతీయ,జాతీయ,ప్రపంచ ఆర్యో సంరక్షణ రంగంలో వినూత్న మార్పులు తేవడంతో పాటు రోగులకు ప్రస్తుతం ఉన్న సౌకర్యాలను మెరుగుపరచడంలో ఈ కొత్త కేంద్రం ముఖ్యమైన పాత్ర పోషిస్తుందన్నారు. నాలుగు ఖండాలలో విస్తరించి ఉన్ని వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ నాల్గొవ పారిశ్రామిక విప్లవం(4ఐఆర్) నెట్‌వర్క్‌లో హైదరాబాద్ కేంద్రం 18వది కానుంది.

# తెలంగాణ సమగ్ర, సమీకృత అభివృద్ధి సాధిస్తున్నాం

## ప్రవాస భారతీయుల కార్యక్రమంలో మంత్రి కె.తారకరామారావు

## స్విజ్జర్లాండ్‌లోని జురిక్ నగరంలో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం



**హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం సమగ్ర, సమ్మిళిత, సమీకృత అభివృద్ధి సాధిస్తున్న రాష్ట్రం అని ఐటి, పురపాలక, పరిశ్రమల శాఖ మంత్రి కె.తారకరామారావు అన్నారు. స్విజ్జర్లాండ్‌లోని జురిక్ నగరంలో ప్రవాస భారతీయులు ఏర్పాటు చేసిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సమావేశానికి హాజరైన వందలాది మంది ప్రవాస భారతీయులు మంత్రి కెటిఆర్‌కు స్వాగతం పలికారు. మంత్రి పర్యటన విజయవంతం కావాలని కోరుకున్నారు. మంత్రి వెంట ముఖ్యకార్యదర్శి జయేష్ రంజన్, పలువురు ఎన్ఆర్ఐలు, సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. తాను కూడా ప్రవాస భారతీయుడననే, కొంత కాలం విదేశంలో పనిచేసి భారతదేశం వెళ్లాలని అన్నారు. దేశంలో ఉన్న వాళ్లతో పోల్చుకుంటే ప్రవాస భారతీయులకు దేశ వ్యవహారాలు, స్థానికంగా ఉన్న అంశాలు, అభివృద్ధి పట్ల మక్కువ ఎక్కువగా ఉంటుందన్నారు. దావోస్ వచ్చిన ప్రతిసారి స్విజ్జర్లాండ్ నుంచి ప్రవాస భారతీయులు ఇచ్చే మద్దతు చాలా గొప్పగా ఉంటుందన్నారు. మానవ జీవితం పరిమిత కాలమనే ఫిలాసఫీ నమ్మి, సాధ్యమైనంత ఎక్కువ ప్రజలకు ఉపయోగపడే పనులు చేసే ప్రయత్నం చేస్తున్నామన్నారు. నేను ప్రాతినిధ్యం వహిస్తున్న ఐటి శాఖ వలన కొంత ప్రచారం లభిస్తుందన్నారు. కానీ స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంతో అన్ని శాఖలు అద్భుతమైన పనితీరుతో గొప్ప ప్రగతిని సాధిస్తున్న విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. అన్ని రంగాల్లో తెలంగాణ సమగ్ర సమ్మిళిత, సమీకృత అభివృద్ధిని సాధించిందని గర్వంగా చెప్పగలను అన్నారు. ఒకవైపు ఐటి పరిశ్రమ ఉత్పత్తులు, మరోవైపు వ్యవసాయ రంగంలో పంట ఉత్పత్తులు అనేక రెట్లు పెరిగాయన్నారు. ఒకవైపు పల్లె ప్రగతి, మరోవైపు పట్టణ ప్రగతి ద్వారా పల్లెల, పట్టణాలు సైతం దేశంలో ఆదర్శ గ్రామాలు పట్టణాలుగా గుర్తింపు పొందాయన్నారు. గ్రామానికి కావాల్సిన కనీస మౌలిక వసతుల కల్పన, అవసరాలను దృష్టిలో ఉంచుకుని పెద్ద ఎత్తున గ్రామాలను అభివృద్ధి చేసిన ఘనత కెసిఆర్‌కు దక్కుతుందన్నారు.

తెలంగాణ రాష్ట్రానికి భారీగా పెట్టుబడులను రప్పించి లక్షలాదిగా ఉదోగ్యా ఉపాధి అవకాశాలు కల్పన చేసేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. మరోవైపు పర్యావరణ పరిరక్షణ కోసం మున్సిపల్, పంచాయతీరాజ్ చట్టాలు ప్రత్యేకంగా గ్రీన్ బడ్జెట్‌ను ఏర్పాటు చేశామన్నారు. దీంతో పాటు హరితహారం వంటి కార్యక్రమాల ఫలితంగా 7.7శాతం గ్రీన్ కవరేజ్ తెలంగాణలో పెరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ప్రత్యేకంగా ఏర్పడిన రోజే చెప్పిన విభజన వికాసం కోసమే అన్నామన్నారు.. రెండు రాష్ట్రాలు అన్ని రంగాల్లో అభివృద్ధి కావాలని ఆకాంక్షించామన్నారు. స్వపరిపాలన కావాలని, స్వయం పాలన కావాలన్న నినాదంతో ఉద్యమం చేశామని, ఆ మేరకు తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకుంటున్నామన్నారు. 100 లక్షల కోట్లు అప్పుచేసి కేంద్ర ప్రభుత్వం, ప్రధానిగానీ దేశానికి ఉపయోగపడేలా చేసిన పని ఒక్కటైనా ఉందా అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే అనేక రంగాల్లో తన సంపూర్ణ నిబద్దదతో పనిచేస్తున్నప్పటికీ మరింత అభివృద్ధి కోసం పాటుపడాల్సిన అవసరం ఇంకా ఉన్నది. అభివృద్ధి అనేది నిరంతరం జరిగే ప్రక్రియ. ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వంతోన కలిసి రావలంటూ ప్రవాస భారతీయలను విజ్ఞప్తి చేశారు. తెలంగాణనప్రభుత్వం చేపట్టిన అనేక కార్యక్రమాల్లో ప్రవాస భారతీయులు తమ భాగస్వామ్యాన్ని అందించే వీలున్నదన్నారు. తెలంగాణ ప్రభుత్వానికి పెట్టుబడులు వస్తే మరిన్ని ఉద్యోగాలు వచ్చే అవకాశాలు ఉన్నదన్నారు. తెలంగాణ ప్రభుత్వ విధానాలను అక్కడి పరిస్థితులు తమ స్థాయిలలో ప్రచారం చేసే రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చేలా ప్రయత్నం చేయాలని ప్రవాస భారతీను మంత్రి కెటిఆర్ కోరారు.

## సంక్రాంతికి ఆర్టీసిలో 1.21 కోట్ల మంది ప్రయాణం: సజ్జనార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 16:** సంక్రాంతి పండుగ సందర్భంగా ఈనెల 11 నుంచి 14 వరకు 1.21 కోట్ల మంది ప్రయాణికులు ఆర్టీసి బస్సుల్లో ప్రయాణించారని ఆ సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. గతేడాది సంక్రాంతితో పోలిస్తే దాదాపు 5లక్షల మంది ఎక్కువగా బస్సుల్లో ప్రయాణించారని చెప్పారు. ఈ సందర్భంగా ఆర్టీసి సిబ్బందిని సజ్జనార్ అభినందించారు. పండుగ సందర్భంగా ఈనెల 11 నుంచి 14 వరకు 3,203 ప్రత్యేక బస్సును నడిపామని వెల్లడించారు. ముందుగా పండుగ రోజుల్లో 2,384 బస్సులను నడపాలని నిర్ణయించామని, ప్రయాణీకుల రద్దీ దృష్ట్యా అదనంగా మరో 819 బస్సులను నడిపినట్లుగా వివరించారు. సంక్రాంతికి ఆర్టీసి బస్సులో ప్రయాణించిన వారికి ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులోనూ తమ సంస్థను ఇలానే ప్రోత్సహించాలని కోరారు. ఇక పండక్కి సొంతూళ్లకు వెళ్లి తిరుగు ప్రయాణం అయ్యే ప్రయాణికుల కోసం దాదాపు 3వేల ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశామని తెలిపారు. అందులో ఆంధ్రప్రదేశ్ నుంచి 212 ప్రత్యేక బస్సులు ఉన్నాయని, మంగళ,బుధవారాల్లో ఈ బస్సులు నడుస్తాయని చెప్పారు.

## గంగిరెడ్డి బెయిల్ రద్దు పిటిషన్ తెలంగాణ హైకోర్టుకు బదలీ

### సుప్రీంకోర్టు సంచలన నిర్ణయం

**విజయవాడ, జనవరి16, ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఎర్ర గంగిరెడ్డి బెయిల్ రద్దు పిటిషన్‌పై సుప్రీం కోర్టు కీలక తీర్పు వెల్లడించింది. పిటిషన్‌పై విచారణను తెలంగాణా హైకోర్టుకు బదిలీచేస్తూ జస్టిస్ ఎంఆర్‌షా నేతృత్వం లోని ధర్మాసనం నిర్ణయం తీసుకుంది. బెయిల్ రద్దు పిటిషన్ తెలంగాణా హైకోర్టు నిర్ణయం తీసు కుంటుంది. వివేకానంద హత్య కేసు విచారణను ఇప్పటికే సుప్రీంకోర్టు తెలంగాణాకు బదిలీ చేసింది. గంగిరెడ్డి బెయిల్ రద్దుపై కుడా తెలంగాణా హైకోర్టే నిర్ణయిస్తుంది. గతంలో బెయిల్ మంజూరు చేసి నప్పుడు మెరిట్‌ను పరిగణనలోకి తీసుకోలేదు. ఇప్పుడు తెలంగాణా హైకోర్టు అన్ని అంశాలను పరిశీలించి బెయిల్ రద్దుపై నిర్ణయం తీసుకోవాలని ధర్మాసనం స్పష్టం చేసింది. దర్యాప్తులో భాగంగా ఎర్ర గంగిరెడ్డి బెయిల్ రద్దు చేయాలని సుప్రీం కోర్టులో సిబిఐ పిటిషన్ దాఖలు చేసింది.సిబిఐ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ ఎంఆర్ షా నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది.

వివేకా హత్య కేసును ఏపీ పోలీసులు దర్యాప్తు చేస్తున్నప్పుడు, సరైన సమయంలో చార్జ్‌షీట్ దాఖలు చేయకపోవ డంతో గంగిరెడ్డికి బెయిల్ వచ్చింది.దర్యాప్తు సిబిఐ చేతికి వచ్చిన తరువాత అనేక విషయాలు వెలుగు చూసాయి. వాటి ఆధారంగా గంగిరెడ్డికి బెయిల్ రద్దు చేయాలన్న తమ విజ్ఞప్తిని హైకోర్టు తిరస్క రించిందని సీబీఐ తన పిటిషన్‌లో పేర్కొంది. విచారణరకు గంగిరెడ్డి పూర్తిగా సహకరిస్తున్నారని బెయిల్ రద్దు చేయాల్సిన అవసరం లేదని ఆయన తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇరువరి వాదనలు విని తీర్పును వాయిదా వేసిన ధర్మాసనం, పిటిషన్‌పై తాజా విచారణను తెలంగాణ హైకోర్టు బదిలీ చేస్తూ తీర్పును ఇచ్చింది.

# ప్రపంచ వ్యాప్తంగా భారీ వసూళ్లు!



సంక్రాంతి సీజన్‌లో విడుదలైన భారీ చిత్రాల్లో మెగాస్టార్ చిరంజీవి నటించిన వాల్తేరు వీరయ్య కూడ ఉంది.. శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటించిన సంగతి తెలిసిందే.. ఈ చిత్రానికి బాబీ కొల్లి దర్శకత్వం వహించారు. ఈచిత్రం బాక్సాఫీసు వద్ద భారీ వసూళ్లను రాబట్టుకుం టోంది.. తాజా సమాచారం ప్రకారం ఈసినిమా ప్రపంచ వ్యాప్తంగా కేవలం 3 రోజుల్లో రూ.108 కోట్లను వసూలుచేయటం విశేషం.. ఈ విషయాన్నిమేకర్స్ సోషల్‌మీడియా ఖాతాల ద్వారా అధికారికంగా వెల్లడించారు.. రానున్న రోజుల్లో ఈ మెగా చిత్రం మరిన్ని వసూళ్లు రాబట్టుకుంటుందని ట్రేడ్ వర్గాలు అంటున్నాయి.. ఈచిత్రంలో రవితేజ కీలకపాత్రలోనటించారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నిర్మించిన ఈచిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం ప్లస్ పాయింట్ అయ్యింది.

# యూఎస్ బాక్సాఫీసు వద్ద 1 మిలియన్



నందమూరి నటసింహ నందమూరి బాలకృష్ణ హీరోగా, దర్శకుడు గోపీచంద్ మలినేని దర్శకత్వంలో తెర కెక్కిన చిత్రం వీరసింహారెడ్డి.. ఈ చిత్రం సంక్రాంతి కానుకగా థియేటర్లలో విడుదలై సంచలన విజయం అందుకుంది.. ఈచిత్రం యూఎస్ బాక్సాఫీసు వద్ద మంచి వసూళ్లను రాబట్టు కుంది.. ఇప్పటికే 1మిలియన్‌కు పైగా వసూళ్లను అందుకుంది..ఈచిత్రంతో బాలయ్య మరోసారి విజయభేరి మోగిం చారు.. శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటించింది.. థమన్ సంగీతం అందించారు.

## 'పుష్ప' సంక్రాంతి సందడి

దేశ వ్యాప్తంగా సంక్రాంతి సంబరాలు జోరుగా సాగాయి.. ఈ పండుగ కోసం సిటీల్లోని వాసులు అంతా సొంతూళ్లలో ఉన్నారు.. కనుమ రోజున కూ ప్రజటు ఎంజాయ్ చేశారు.. సామాన్యుల తోపాటు స్టార్స్ కూడ సంక్రాంతిని ప్రత్యేకంగా జరుపుకోవటం తెలిసిందే.. టాలీవుడ్ సెలబ్రిటీలు కూడ సంక్రాంతిని ప్రత్యేకంగా జరుపుకున్నారు.. నందమూరి బాలకృష్ణ, ఫ్యామిలీ మాజీ సిఎం,తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు కూడ ఈ ఏడాది ఫ్యామిలీతో కలిసి ఏటా ఏడాది సంక్రాంతి సంబరా



ల కోసం నారావారిపల్లెకు వెళ్లటం,. అక్కడి వారితో కలిసి పండగ చేసుకోవటం విదితమే. జనవరి 15న కనుమ పండుగ రజున పూర్తిచేసుకుని బాలకృష్ణ ఫ్యామిలీ హైదరాబాద్ చేరుకుంది.. ఇక వీరి తరహాలోనే విజయ్ దేవరకొండత పాటు పులవురు టాలీవుడ్ సెలబ్రిటీలు తమఫ్యామిలీస్‌తో ప్రత్యేకంగా ఈసంక్రాంతిని సెలబ్రేట్ చేసుకున్నారు.. అందరిలానే ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్,.. ఈ యన కూడ ఈ సంక్రాంతిని ఫ్యామిలీతో కలిసి సెలబ్రేట్ చేసుకున్నారు. అందరి లాగే ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ కూడ ఈ సంక్రాంతిని ఐఫ్యామిలీతో కలిసి సెలబ్రేట్ చేసుకోవటం విశేషం. అల్లు అర్జున్ తన సతీమణి స్నేహా రెడ్డి తన ఫ్యామిలీతో కలిసి సెలబ్రేట్ చేసుకోవం విశేషం..భార్య పిల్లలతో అత్త గారింటిలో సమావేశమై సందడి చేశారు. ఆ ఫ్యామిలీకి సంబంధించిన వారితో కలిసి పండుగ వేడుకల్లో పాల్గొన్నారు. దీనికి సంబంధించిన ఫొటోలను అల్లుస్నేహారెడ్డి సోషల్‌మీడియా ఇన్‌స్టాగ్రామ్ వేదికగా అభిమానులతో పంచుకున్నారు. ప్రస్తుతం ఈఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నారు.

## పోస్ట్‌ప్రొడక్షన్‌లో కార్తీక్‌రాజు 'అధర్వ'



కెరీర్ ఆరంభం నుంచి విలక్షణ కథలను ఎంచుకుంటూ తనసినీ ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు యంగ్ హీరో కార్తీక్ రాజు . ఇప్పటికే పడే సావే, ఆపరేషన్ గోల్‌షిప్, కౌసల్య కృష్ణ మూర్తి, సినిమాలుచేసి టాలీవుడ్ ఆడియెన్స్ మన్ననలు పొందారు. వెండితెరపై కార్తీక్‌రాజు నటనపై ప్రేక్ష కు లు మక్కువ చూపు తున్నారు. దీంతో కెరీర్ పరంగా బిజీగా మారిన కార్తీక్‌రాజు ఇవాళ తన పుట్టినరోజును జరుపుకుంటు న్నారు.. ఈ సందర్భం గా ఆయన తాజా చిత్రం అధర్వయూనిట్ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపింది.. కార్తీక్ రాజు హీరోగా నటిస్తున్న అధర్వ లో సిమ్రాన్ చౌదరి, ఐరాలు హీరోయిన్లుగా నటిస్తు న్నారు.. ఇప్పటికే ఈసినిమా నుంచి విడుదల చేసిన అప్‌డేట్స్‌కు మంచి స్పందన వచ్చింది.. ప్రస్తుతం పోస్ట్‌ప్రొ డక్షన్ పనులు జరుపు కుంటుంది. . అతి త్వరలో పలు భాషల్లోఈ మూవీని రిలీజ్ చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.. ఈ అధర్వ సినిమాను మహేష్‌రెడ్డి తెరకెక్కిస్తు న్నారు.. సుభా ష్ నూతలపాటి నిర్మిస్తున్నారు. పెగ్గో ఎంటర్‌టైన్ మెంట్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఈ మూవీని నూతలపాటి నరసింహం, అనసూయమ్మ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.. విజయ, ఝాన్సీలు ఈసినిమాకు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్లుగా వ్యవహరిస్తున్నారు.. ఈచిత్రంలో అవరింద్ కృష్ణ ప్రముఖ పాత్రను పోషిం చారు. ఇప్పటి వరకు ఈసినిమా నుంచి కార్తిక్ రాజు, సిమ్రాన్ చౌదరి , ఐరా పాత్రలకు సంబం ధించిన ఫస్ట్‌లుక్‌లను విడుదల చేశారు. ఈ పోస్టర్‌తో పాటుమోషన్ పోస్టర్, గ్లింప్స్‌కు సోషల్‌మీడియా లో మంచి స్పందన వచ్చింది.. దీంతో సినిమాకు మంచి బజ్ ఏర్పడింది.. ఇపుడు ఈమూవీ చివరి దశ పోస్ట్‌ప్రొడక్షన్ పనుల్లో ఉన్న చిత్రంయూనిట్ త్వరలోనే టీజర్, ట్రైలర్ రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తోంది.. క్రైమ్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ మాత్రమే కాకుండా ఈసినిమాలో ఇంకా ఎన్నో ఎమోషన్స్ ఉన్నాయి. లవ్, రొమాన్స్,కామెడీ ఇలా అన్ని జానర్లను టచ్ చేసేలా సినిమా ఉంటుందని మేకర్స్ అంటున్నారు. ఈసినిమా కోసం టాప్ టెక్నీషియన్లుపనిచేశారు.. ఈచిత్రాన్ని తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో రిలీజ్ చేయనున్నారు.

## బాక్సాఫీసు వద్ద బలంగా 'మజిలీ'



జెనీలియా, రితేష్ దేశ్‌ముఖ్ నాగచైతన్య నటించిన మజిలీ మూవీని మరాఠీలో వేద్‌గా రీమేక్ చేశారు.. ఈచిత్రం తాజా గా విడుదలైంది.. మౌత్ టాక్ ద్వారా కూడ బాగానే ఉండటం తో బాక్సా ఫీసు వద్ద మంచి వసూళ్లను రాబడుతోందని అంటున్నారు. ఇప్పటి వరకూ దాదాపు 45 కోట్ల వసూళ్లను రాబట్టిన ఈ మూవీ ఇంకా స్ట్రాంగ్‌గా కొనసాగుతోంది.. ఈచిత్రానికి రితేష్ దేశ్‌ముఖ్ దర్శకత్వం వహించారు.. జెనీలియా నిర్మించారు.. రొమాంటిక్ స్పోర్ట్స్ డ్రామాగా రూపొందిన ఈచిత్రంలో జియా శంకర్, అశోక్ సరాఫ్ , విద్యాధర్ జోషి, తదితరులు కీలకపాత్రల్లో కన్పించారు.



## 'మిల్కీ బ్యూటీ' సోయగం

స్టార్ హీరోయిన్‌గా కెరీర్‌లో దూసుకుపోతోంది అందాల నయనతార.. సినీరంగంలో అడుగుపెట్టి 15ఏళ్లు పూర్తిఅవుతున్న ఆమెకున్న క్రేజ్ ఏమాత్రం తగ్గటం లేదు.. ఓవైపు సినిమాలు చేస్తూనే మరోవైపు వెబ్ సిరీస్‌ల్లో బిజీగా ఉన్నప్పటికీ ఈ అమ్మడు వరుస ఫొటో షూట్లతో అభిమానులతో పంచుకుంది.. తాజాగా మిల్కీబ్యూటీ నీలం రంగు డ్రెస్‌లో మెరిసి పోతూ కన్పించింది.. ప్రస్తుతం తమన్నాతాజా చిత్రం నెట్టింట వైరల్ అవుతున్నాయి.. ఈ ఫొటోల్లో ఈభామఅందాన్ని రెట్టింపు చేసింది.. 15ఏళ్ల కెరీర్‌లో 50కి పైగా సినిమాల్లో నటించింది.. మినియల్ యాక్సెరీస్‌తోనే హై ఓల్టేజ్ అందన్నా ప్రదర్శించింది. కెరీర్ పరంగా చూస్తే తమన్నా ప్రస్తుతం మెహర్ రమేష్ దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి హీరోగా భోళాశంకర్ సినిమాలో నటిస్తోంది..

## 'ఆర్ఆర్ఆర్' మూవీని వీక్షించిన 'అవతార్' డైరెక్టర్

రాజమౌళి తెరకెక్కించిన ప్రతిష్టాత్మక పాన్‌ఇండియా మూవీ ఆర్ఆర్ఆర్.. టాలీవుడ టాప్ స్టార్స్ ఎన్టీఆర్, రామ్‌చరణ్‌ల తొలి కలయికలో అత్యం భారీస్థాయిలో రూపొందిన చిత్రంది.. వరల్ల్ బాక్సాఫీసు వద్ద రూ.1200 కోట్లకుమించి వసూళ్లను రాబటిన ఈ మూవీ నెట్‌ఫ్లెక్స్‌లో విడుదలైన దగ్గర నుంచి యావత్ హాలీవుడ్ దిగ్గజాలనిసైతం అబ్బురపరిచింది.. ఇప్పటికే పలు అంతర్జాతీయ అవార్డులు అందుకున్న ఆర్ఆర్ఆర్ చిత్రాన్నితాజాగా గోల్డెన్ గ్లోబ్ అవార్డును అందుకుంది.. ఇండియా నుంచి ఈ అవార్డును దక్కించుకున్న రెండోసినిమాగా రికార్డును రాసింది.. ఈ చిత్రంయూనిట్‌పై హాలీవుడ్ ప్రముఖులు ప్రత్యేకంగా కలిసి చిత్రం



యూనిట్‌పై దర్శకుడు రాజమౌళిపై ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇందులో భాగంగా హాలీవుడ్‌లో ప్రముఖ దర్శకుడిగా పేరొందిన స్టీవెన్ స్పీల్‌బర్గ్‌ను రాజమౌళి ప్రత్యేకంగా కలిశారు.మరో విష యాన్ని తాజాగా రాజమౌళి సోషల్‌మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నారు. ఆయనతో కలిసి ఉన్న ఫొటోలను షేర్ చేశారు. గ్రేట్ జేమ్స్ కెమెరూన్ ఆర్ఆర్ఆర్ సినిమాను వీక్షించారు. సినిమాను ఆయన ఎంతగానో ఇష్టపడ్డారు. తన భార్య, సంజీకి రికమెండ్ చేసి తనతో కలిసి మరో సారి చూశారు.. నాతో పది నిముషాల పాటు సినిమా గురించి ప్రత్యేకంగా విశ్లేషిస్తూ చర్చిం చటం ఇప్పటికే నమ్మలేకపోతున్నాం ధన్యవాదాలు' అంటూ ఆనందాన్ని రాజమౌళి పంచుకున్నారు.

# బాలకృష్ణ సేవాగుణం


టాలీవుడ్ టాప్‌స్టార్ నందమూరి బాలకృష్ణ యొక్క సేవాగుణం అందరికీ తెలిసిందే.. ఆయన తనవంతుగా ఎంతో మందికి సహాయంచేస్తున్నారు.. తన మాతృమూర్తి నందమూరి బసవ తారకం పేరిట నెలకొల్పిన క్యాన్సర్ హాస్పిటల్ ద్వారా ఎంతో మందికి సేవ చేస్తున్నారు. అంతేకాదు చాలా మందికి డబ్బు లేకుండా ఆపరేషన్లు క్యాన్సర్ చికిత్సలు అందిసుతన్నారు.. డబ్బులు కూడ ఇస్తూ తన గొప్పతనాన్ని, గొప్పమనసును చాటుకుంటున్నారు. తాజాగా క్యాన్సర్ కు లోనైన అమ్మాయికి తన సొంత ఖర్చులతో వైద్యం చేయించారు.. తను హోస్ట్‌గా వ్యవహరిస్తున్న అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బికె టాక్‌షో ప్రభాస్, గోపీచంద్‌ల ఎపిసోడ్‌కు తనని తన ఫ్యామిలీని ఆహ్వానించి వేదిక సాక్షిగా మరికొంత మొత్తాన్నిఅందించిన సహృదయతను చాటుకున్నారు.. తన సహాయం అర్థించికపోయినా ఆపదలో ఉన్న వారి గురించి తెలుసుకుని బాలయ్య స్పందిస్తూ ఉంటారనే సంగతి విదితిమే.. ఆ కుటుంబానికి ఆర్థికంగా అండగా ఉంటున్నారు.. రీసెంట్‌గా మరోసారి బాలయ్యతన గొప్ప మనసుని చాటుకున్నారు.. అనంతపురంకు చెందిన ఓ అమ్మాయి ఇంటర్ చదువుతూ బోన్ క్యాన్సర్‌కు లోనయ్యింది.. ట్రీట్మెంట్ కోసం డాక్రట్లు రూ.10లక్షలు ఖర్చవుతుందని తెలిపారు.. వారి ఆర్థిక స్థోమత అంతంమాత్రంగానే ఉండటంతో చికిత్స చేయించలేపోయారు.. ఈ విషయం తెలుసు కున్న బాలయ్యవెంటనే వారికి ఫోన్‌చేశారని తెలిసింది.. వివరాలు తెలుసుకుని ఆ అమ్మాయి ట్రీట్మెంట్ కోసం వైద్యులతో మాట్లాడి వెంటనే ట్రీట్మెంట్‌ను మొదలు పెట్టించారట ఆయన.. ఈ విషయం తెలుసుకున్న బాలయ్యఅభిమానులు జై బాలయ్య అంటూ సోషల్‌మీడియాలో ట్రెండ్ చేస్తున్నారు.

## సూపర్‌స్టార్ మూవీ రీరిలీజ్ కబుర్లు



సూపర్‌స్టార్ మహేష్‌బాబు, భూమిక జంటగా ప్రముఖ దర్శకుడు గుణశేఖర్ కాంబినేషన్‌లో రూపొందిన సినిమా 'ఒక్కడు' 2003 లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ మూవీమంచి హిట్ అందుకుంది.. ఇపుడు రీరిలీజ్ చేశారు. దీంతో ఈసినిమాకు మంచి కలెక్షన్లు కూడ వచ్చాయి.. ఈచిత్రం మొదటి రెండు రోజులు 2.39 కోట్ల షేర్ వసూలు చేసిన సినిమా రూ.3.71 కోట్ల గ్రాస్ వసూలు చేసిందని తెలిసింది.

## 'బాలుగాడి లవ్ స్టోరీ' టీజర్



ఆకుల భాస్కర్ సమర్పణలో భామ క్రియేషన్స్ పతాకంపై ఆకుల అఖిల్, దర్శక మీనన్, చిత్రం శ్రీను ,జబర్దస్త్ గడ్డం నవీన్, చిట్టిబాబు, రేవతి నటీనటులుగా యల్ శ్రీనివాస్ తేజ్‌ను దర్శకుడిగా పరిచయంచేస్తూ ఆకుల మంజుల నిర్మిస్తున్నచిత్రం బాలుగాడి లవ్‌స్టోరీ.. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా ఒక సాంగ్ మినహా షూటింగ్ మొత్తం పూర్తిచేసుకుంది.. ఈసందర ంగా యూనిట్ మీడియాతో మాట్లాడింది.. ముందుగా వీడియో బైట్ ద్వారా తెలంగాణ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ టీజర్‌ను విడుదల చేశారు.. అనంతరం ముఖ్యఅతిథిగా దర్శకుడు సముద్ర, చిత్రంమోషన్ పోస్టర్‌ను విడుదల చేశారు.. స్థానిక కార్పొరేటర్ హరిగౌడ్, శ్రీహరి గౌడ్, రెవలాన్స్ కాస్మటిక్స్ సౌత్ ఇండియా ఇన్‌చార్జి మహేష్, చిందం మహేందర్ తదితరులు పాల్గొన్నారు. ప్రముఖ దర్శకుడు సముద్ర మాట్లాడుతూ, బాలుగాడి లవ్‌స్టోరీ టీజర్ చాలా బాగుందన్నారు. నటీనటులు కొత్తవారైనా చాలా బాగా నటించారన్నారు. దర్శకుడు కొత్తవాడైనా సినిమా చాలాబాగా తీశారని అన్నారు.మంచి కాన్సెప్ట్‌తో కథను నమ్మి తీసిన నిర్మాతకు ఈసినిమా బిగ్ హిట్ ఇవ్వాలని అన్నారు. త్వరలో ప్రేక్షకుల ముందుకు వస్తున్న ఈసినిమా టీం అందరికీ గొప్ప విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని



అన్నారు. చిత్ర నిర్మాత ఆకుల భాస్కర్ మాట్లాడుతూ, దర్శకుతు ఎల్ శ్రీనివాస్ తేజ్ చెప్పిపన కథ నచ్చుటంతో మా అబ్బా యిని హీరోగా పరిచయం చేస్తూ ఈసినిమాను తీయటం జరిగిందన్నారు. మంచి కంటెంట్‌తో వస్తున్న సినిమా బాగా వచ్చిందన్నారు. మార్చిలో విడుదల అవుతున్న ఈసినిమా ప్రేక్షకులందరికీ కచ్చితంగా నచ్చుతుందనే నమ్మకంతో ఉన్నామన్నారు. కార్యక్రమంలో చిత్ర దర్శకుడు ఎల్.శ్రీనివాస్ తేజ్, చిత్ర హీరో ఆకుల అఖిల్, చిత్రహీరోయిన్ దర్శక మీనన్ తదితరులు మాట్లాడారు.

## డిజిటల్ ప్రీమియర్‌కు ముహూర్తం

యంగ్‌హీరో నిఖిల్ సిద్దార్థ్ హీరోగా, అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటించిన తాజా చిత్రం 18 పేజెస్. .ఈచిత్రం థియేటర్లలో రిలీజ్ అయి ప్రేక్షకుల అభిమానం చూర గొంది.. ఈచిత్రం ఇపుడు డిజిటల్ ప్రీమియర్‌గాప్రేక్షకుల మధ్యకు మరోసారి రాబోతోంది.. ఈచిత్రం డిజిటల్ రైట్స్‌ను ప్రముఖ ఓటిటి నెట్‌ఫ్లిక్స్ సొంతంచేసుకుంది.. ఈచిత్రం నెట్‌ఫ్లిక్స్ లో ఈనెల 27న డిజిటల్ ప్రీమియర్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది.. ఆహా వీడియోలో కూడ అదే డేట్ నుంచి ప్రసారం కానుంది.. ప్రముఖ దర్శకుడు సుకుమార్ స్టోరీ అందించిన సంగతి తెలిసిందే.. ఈచిత్రానికి పల్నాటి సూర్యప్రతాప్ దర్శకత్వం వహించారు. గోపీసుందర్ సంగీతం అందించారు.. జీఏ2 పిక్చర్స్ , సుకుమార్ రైటింగ్స్‌పై సంయుక్తంగా రూపొందింది..





నాన్న నుంచి అలవరుచుకొన్న సేవా భావంతో.. డిగ్రీ చదువుతూనే పేదల కోసం పాఠశాల ప్రారంభించారామె. 26 ఏళ్ల పాటు ఆ విద్యాయజ్ఞాన్ని కొనసాగించారు. అనారోగ్యం పాలై.. కోమాలోకి వెళ్లినా.. కోలుకుని సేవాపథంలోనే కొనసాగుతున్నారు నూకల పద్మావతి. లక్ష మందికి విద్యాదానం చేసిన ఈ స్ఫూర్తిప్రదాత తన సేవా ప్రయాణాన్ని తెలుసుకుందాం.

# లక్ష మంది పేదలకు విద్యాదానం

ప్రస్తుత పల్నాడు జిల్లా వినుకొండ మా సొంతూరు. అప్పట్లో అక్కడ అంతగా పదుపాయాలుండేవి కావు. మేం ఐదుగురు సంతానం. అన్నయ్య తర్వాత నేను. నాన్న అన్నపురెడ్డి కోటేశ్వరావు. కమ్యూనిస్టు భావజాలమున్న వ్యక్తి. విద్యార్థి సంఘాలతో కలిసి పనిచేశారు. ఆర్ఎంపి డాక్టర్‌గా ఎంతో మంది పేదలకు అండగా నిలిచారు. ఆయన ప్రభావం నాపైనా, అన్నయ్యపైనా ఎక్కువ. దీనికి తోడు మిషనరీ స్కూల్లో చదువుకున్నా. వీటన్నింటివల్లా చిన్నతనం నుంచే పేదలకు ఏదో చేయాలన్న తలంపు బలంగా ఉండేది. పదో తరగతి చదువుతున్నప్పుడే. చుట్టుపక్కల పేద ముస్లిం పిల్లలకు ఉచితంగా ట్యూషన్లు చెప్పేదాన్ని. నా సేవాభావం చూసి అక్కడి మసీదులో కొంత జాగా అద్దెకిచ్చి.. పాఠాలు చెప్పుకొమ్మన్నారు. అలా డిగ్రీ కొచ్చేసరికి.. ట్యూషన్లు కాకుండా ఏకంగా శారదా ఎడ్యుకేషనల్ సొసైటీని ప్రారంభించి.. ఉచితంగా చదువునందించడం మొదలుపెట్టా. నాన్న స్నేహితులొకరు ప్రిన్సిపల్‌గా వ్యవహరించేవారు. ఇవన్నీ చేస్తూనే ఎమ్మే పొయెట్రీ. ఎమ్మే తెలుగు పూర్తిచేశా. ఐదో తరగతివరకూ ఉన్న శారదా పాఠశాలలని జూనియర్ కాలేజీగా విస్తరించా. ఆంగ్ల మాధ్యమంలో చదవడం కోసంపిల్లలు దూరాలు వెళ్తుంటే.. చూడలేక శారదా కాన్వెంట్ పేరుతో ఇంగ్లీష్ మీడియం స్కూల్‌నీ ప్రారంభించా. దీనికి నామమాత్రపు ఫీజులు ఉండేవి. వినుకొండ చుట్టుపక్కల గిరిజన గ్రామాలుండేవి. ద్విచక్ర వాహనంపై ఆ ఊళ్లన్నీ తిరిగి అక్కడి పరిస్థితిలు తెలుసుని పిల్లలకోసం ట్రైబల్ రెసిడెన్షియల్ స్కూల్‌ని మొదలుపెట్టా. కొన్నాళ్లు అంగన్‌వాడీల మాదిరిగా శారదా క్రచ్ సెంటర్లనీ నిర్వహించా. చిన్నపిల్లలకు ఉచితంగా పోషకాహారాన్ని అందించేవాళ్లం. ఇవన్నీ చేయడానికి మా అన్నయ్య రవికుమార్, మావారు ఉదయ్‌శంకర్ అన్ని విధాలుగా అండగా ఉన్నారు. ఇద్దరూ న్యాయవాదులు. మా విద్యార్థులు చదువుల్లోనే కాదు క్రీడల్లోనూ రాణించే వారు. ఒకసారి అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు స్పోర్ట్స్ మీట్ జరిగింది. అందులో మా స్కూల్ ప్రతి పోటీలోనూ కప్ గెలుచుకుంది. దీంతో అక్కడికి అతిథిగా వచ్చిన కలెక్టర్ సొసైటీ అభివృద్ధి పనుల కోసం ఐదు ఎకరాలు ఇచ్చారు. ఈ స్థలాన్ని అక్కడే ఉంటున్న పేదలకు నివాస స్థలాలుగా పంచాం. అలాగే నడిచుంటే బాగుండేది. కానీ అన్నయ్య, మావారు నాకు దూరమయ్యారు. ఆ బాధతోనే నాకు బ్రెయిన్‌స్ట్రోక్ వచ్చింది. ఆర్నెల్లు కోమాలో ఉండి బయటకొచ్చా. దాంతో 26 ఏళ్లపాటు సాగించిన విద్యా యజ్ఞంలో లక్ష మందికి పైగా పేద పిల్లలకు చదువు చెప్ప గలిగామన్న తృప్తితో.. బాధ్యతల్ని సిబ్బందికే అప్పగించేసి చికిత్స కోసం హైదరాబాద్ వచ్చా.

**సేవే సాంత్వన....** ఆత్మీయుల మరణాలు నన్ను బాగా కుంగదీశాయి. అది గమనించిన వైద్యులు 'ఇన్నాళ్లూ సేవా మార్గంలోనే ఉన్నారుగా.. ఇకపైనా ఆ దారిలోనే నడవండి త్వరగా కోలుకుంటారన్నారు. అలా 2012లో హైదరాబాద్‌లోని జవహర్‌నగర్‌కు వచ్చా. గమనిస్తే అక్కడ బతుకు దెరువు కోసం ఎక్కడెక్కడ నుంచో వచ్చిన వలసజీవులే కనిపించారు. వాళ్లకు సరైన ఉపాధి దొరకేది కాదు. అందుకే వీళ్లకు నైపుణ్యాలు అందిస్తే బాగుంటుందనిపించింది. వివిధ ప్రభుత్వ సంస్థల సాయంతో అక్కడి మహిళలకు కుట్లు, అల్లికలు, బ్యుటీషియన్, టైలరింగ్, కంప్యూటర్ కోర్సుల్లో శిక్షణ మొదలు పెట్టా. ఈ పదేళ్లలో 8000 మందికి పైగా శిక్షణ పూర్తి చేసుకున్నారు. కొందరు ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగాలు చేస్తుంటే. చాలామంది స్వయం ఉపాధితో రాణిస్తున్నారు. ఎన్నిచేసినా నా దృష్టంతా చదువపైనే ఉంటుంది. అందుకే అమ్మానాన్నల పేరుతో జవహర్ నగర్‌లో కెఎస్ పాఠశాల ప్రారంభించి ఉచితంగా చదువు, పోషకాహారం అందిస్తున్నా. లాక్‌డౌన్‌లోనూ సేవా కార్యక్రమాలు చేశా. ఆ తర్వాత ఫిజియోథెరపీ కేంద్రాన్ని తెరిచి పేదలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నా. ప్రభుత్వం స్థలం కేటాయిస్తే సొంత భవనంలో మరింత మందికి సేవ అందేలా కార్యక్రమాలు సాగించాలనుకుంటున్నా. నేకున్నా ఈ ట్రస్టు నిర్విరామం ఆ కొనసాగాలన్నదే నా ఆకాంక్ష. ❑



# ఆడపడుచుతో స్నేహం..



**నూతనవధువు అత్తారింట అడుగుపెట్టేటప్పుడు లోలోపల భయం సహజం. ఆ ఇంటి వాతావరణం కొత్త అనిపిస్తుంది. త్వరగా అత్తింటిలో అలవాటు పడటానికి ఆడపడుచుతో అయ్యే పరిచయమే చేదోడు అవుతుంది.**

అత్తింటిలో అడుగుపెట్టే కొత్తపెళ్లి కూతురికి ఆందోళనతోపాటు పుట్టింటిపై బెంగ తోడవుతుంది. ఇటువంటి ఒంటరితనంలో మనసుకు దగ్గరగా ఒక స్నేహితురాలుంటే బాగుండు అనిపిస్తుంది. అలాగే ఆయా ప్రాంతాలకు తగినట్లుగా సంస్కృతి, సంప్రదాయాలుంటాయి. భర్త తరఫు కుటుంబానికి సంబంధించిన విషయాలను తెలుసుకోవాలంటే అత్తామామలను అడగడం సబబు కాదు. అదే ఆ ఇంట ఆడపడుచు ఉంటే తెలుసుకోవచ్చు. ఆమెతో చేసే అరమరికల్లేని స్నేహమే. భవిష్యత్తులో అత్తింటితో విడదీయలేని అనుబంధాన్ని పెంచుతుంది. ఆమెను పరిచయం చేసుకొన్నప్పుడే మనసుకు దగ్గరవ్వబోయే స్నేహితురాలిగా భావిస్తే చాలు. అత్తింట అందరి మనసుల్లోనూ మంచి స్థానం సంపాదించొచ్చు.

**ఆ బంధం..** దాదాపు సమవయస్కురాలైన ఆడపడుచతో స్నేహం చేయడం మొదలుపెడితే మంచి స్నేహితురాలు దొరికినట్లే. తన అభిరుచులు, ఆశయాలను తెలుసుకోవాలి. ఆమె అభిప్రాయాలను గౌరవించాలి. అత్తింటిలో ప్రత్యేక సందర్భాలను అడిగి తెలుసుకొని ఈ సారి వాటినెలా ప్లాన్ చేద్దామని చర్చించాలి. మీ మనసులోని వియాలనూ తనతో పంచుకోగలిగితే నెమ్మదిగా ఆమె కూడా తన స్నేహ హస్తాన్ని అందిస్తుంది.

**ప్రేమగా..** తనతో మనస్ఫూర్తిగా చేసే స్నేహం ఇరువురిమధ్య కొత్తబంధాన్ని పెనవేస్తుంది. ఆమె సమస్యలకు మీదైన సలహాలిచ్చి పరిష్కరించొచ్చు. అయితే, తనలో నచ్చనవి కనిపించినప్పుడు వెంటనే వాటిని తక్కువగా మాట్లాడితే బంధం బెడిసికొడుతుంది. కొన్నిసార్లు సహనంగా సర్దుకుపోవాలి. అప్పుడే సంసారమనే కొత్త ప్రయాణం సజావుగా సాగుతుంది. ❑

# పొట్లకాయ కూర

**కావలసిన పదార్థాలు :** పొట్లకాయ-1, కొబ్బరినూనె- ఒక టీ స్పూను, ఉల్లి తరుగు-పావుకప్పు, కారం-ఒకటీ స్పూను, కొత్తిమీర- చిన్న కట్ట, కరివేపాకు-రెండు రెమ్మలు,పాలు - అరకప్పు (మరించాలి), ఉప్పు-తగినంత, తాజా కొబ్బరి తురుము-పావుకప్పు, జీలకర్ర-అరటీస్పూను, తరిగిన పిచ్చిమిర్చి - 2, ఆవాలు-పావు టీస్పూను, ఎండు మిర్చి - 4, పసుపు-పావుటీ స్పూను.



**తయారు చేయు విధానం :** స్టౌ మీద బాణలి ఉంచి వేడయ్యాక కొబ్బరి నూనె వేసి కాగాక ఎండు మిర్చి, ఆవాలు, జీలకర్ర, పసుపు వేసి వేయించాలి.
- ఉల్లితరుగు, పచ్చిమిర్చి తరుగు, కరివేపాకు జతచేసి, ఉల్లి తరుగు బంగారు రంగులోకి మారేవరకు వేయించాలి.
- పొట్లకాయ ముక్కలు జతచేసి, మూత ఉంచాలి
- ముక్కలు బాగా మగ్గాక, ఉప్పు, మిరప కారం వేసి కలపాలి
- కొబ్బరి తురుము, పాలు జతచేసి మరోమారు కలిపి, మైత పెట్టి, రెండు నిమిషాలు ఉడికించాలి.
- కూర బాగా దగ్గర పడిన తరువాత, కొత్తిమీర వేసి కలిపి దింపేయాలి.
- అన్నం, రోటీలలోకి రుచిగా ఉంటుంది. ❑

# జామాకుతో ఈ సమస్యలు దూరం !

**జామకాయలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయన్న విషయం తెలిసిందే. అయితే జామకాయలే కాదు. జామాకుల వల్ల కూడా ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయి. వీటితో కొన్ని రకాల చర్మ సమస్యలకు చెక్ పెట్టవచ్చు.మరి అవేంటో తెలుసుకుందాం..**



**జిడ్డు చర్మతత్వమా? ....** చర్మతత్వం జిడ్డుగా ఉన్నవారు ఈ సమస్యను దూరం చేసుకోవడం కోసం రకరకాల ప్రయోగాలు చేస్తుంటారు. దీనికోసం పెరట్లో ఉండే జామచెట్టు చక్కటి పరిష్కారం చూపుతుందంటున్నారు సౌందర్య నిపుణులు. దీనికోసం గుప్పెడు జామాకులను తీసుకొని పేస్ట్ లాగా చేసుకోవాలి. అందులో రెండు టేబుల్ స్పూన్ల పేస్ట్‌ని తీసుకొని అంతేమొత్తంలో నిమ్మరసాన్ని కలపాలి. కలపగా వచ్చిన మిశ్రమాన్ని శరీరంపై అప్లై చేసుకోవాలి. ఇలా 30 నిమిషాల పాటు ఉంచి తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా ప్రతిరోజూ చేస్తే కొన్ని రోజుల్లో మీరు ఆశించిన ఫలితాన్ని గమనిస్తారు.

**మొటిమల నివారణకు..** ఈ రోజుల్లో చాలామంది అమ్మాయిలు మొటిమల సమస్యతో బాధపడుతున్నారు. అలాంటి వారికి జామాకు చక్కటి పరిష్కారం చూపుతుంది. జామాకులో యాంటీ సెప్టిక్ గుణాలు అధికంగా ఉంటాయి. అవి మొటిమలకు కారణమయ్యే బ్యాక్టీరియాని నశింపజేస్తాయి. దీనికోసం జామాకులతో చేసిన పేస్ట్‌ని మొటిమల దగ్గర అప్లై చేసుకోవాలి. ఇలా ప్రతిరోజూ క్రమం తప్పకుండా చేస్తే చక్కటి ఫలితం ఉంటుంది.

**బ్లాక్‌హెడ్స్ పోవాలంటే...** అమ్మాయిలను ఎక్కువగా ఇబ్బంది పెట్టే మరో సమస్య బ్లాక్‌హెడ్స్. ముఖంపై అక్కడక్కడే ఉండే నల్ల మచ్చలనే బ్లాక్‌హెడ్స్ అంటారు. వీటికి జామాకు, కలబందతో చెక్ పెట్టవచ్చు. దీనికోసం ఒక టేబుల్ స్పూన్ జామాకు పేస్ట్‌ని తీసుకోవాలి. దానికి అంతేమొత్తంలో కలబంద గుజ్జు, చిటికెడు పసుపుని కలపాలి. ఇలా కలపగా వచ్చిన మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసుకోవాలి. అలా 20 నిమిషాల పాటు ఉంచిన తర్వాత చల్లటి నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. వారానికి మూడుసార్లు ఇలా చేస్తే మంచి ఫలితం కనిపిస్తుంది. ఆ సమస్యనూ తగ్గిస్తుంది.. చలికాలంలో చాలామంది దురద సమస్యతో ఇబ్బంది పడుతుంటారు. ఇలాంటివారికి కూడా జామాకు మంచి పరిష్కార మార్గం చూపుతుంది. దీనికోసం గుప్పెడు జామాకులకు కప్పు నీళ్లను జత చేసి 10 నిమిషాల పాటు వేడి చేయాలి. అందులోని ఆకులను తీసేసి ఆ నీళ్లను ఒక స్ప్రే బాటిల్‌లో నింపు కోవాలి. ఈ మిశ్రమాన్ని దురదగా అనిపించిన ప్రాంతంలో అప్లై చేసుకుంటే సరి. ❑





**ఇద్దరు ప్రాణస్నేహితుల మధ్య దూరం పెరుగుతున్నట్లు సహ విద్యార్థులందరికీ తెలుస్తోంది అత్యంత సన్నిహితులుగా ఉండే వారి మధ్య కూడా అప్పుడప్పుడూ ఇలా విభేదాలొస్తాయంటున్నారు మానసిక నిపుణులు. వాటిని దాటి నిజమైన స్నేహాన్ని నెలబెట్టుకోవడానికి కృషి చేయాలని సూచిస్తున్నారు.**

# స్నేహితుల్లో మార్పు కనిపిస్తే..

రక్తబంధంకన్నా స్నేహబంధమే మిన్న అంటారు. అటువంటి బంధం దూరమవుతుందనిపిస్తే కాపాడుకోవడానికి ప్రయత్నించాలి. సమస్య అనిపించినప్పుడు కాసేపు చర్చించుకుంటే చాలు.. పరిష్కారం దొరుకుతుంది. భేదాభిప్రాయాల తెర తొలగిపోతుంది. ఒకరంటే మరొకరికి పూర్తిగా అర్థమవుతుంది. అలాకాకుండా దూరాన్ని పొడిగిస్తూనే ఉంటే అది శాశ్వతమయ్యే ప్రమాదం ఉంది. మనవల్ల అవతలివారికి ఇబ్బంది కలిగిందేమో తెలుసుకోవాలి. నిజంగా వారి మనసు కష్టపడిందని గుర్తిస్తే మాత్రం వెంటనే క్షమాపణలు చెప్పగలగాలి. అప్పుడే ఆ బంధం తిరిగి చిగురిస్తుంది.

**చిన్నదే..** స్నేహితుల మధ్య చాలా చిన్న అంశమే పెరిగి పెద్దదవుతుంటుంది. కొన్ని సార్లు మూడోవ్యక్తి లేనిపోనివి మాట్లాడి, వీరి బంధాన్ని బీటలువారేలా చేసే ప్రమాదాలు కూడా ఉంటాయి. ఆ విషయాన్ని సునిశితంగా గుర్తించగలగాలి. స్నేహితుల గురించి ఎందుటి వారెవరైనా చెడుగా చెప్పినప్పుడు ఒకటికి రెండుసార్లు ఆలోచించాలి. తమ స్నేహితుల గురించి పూర్తిగా తెలుసుకొని ఉంటే ఇటువంటి సమస్యలకు తావుండదు. మూడో వ్యక్తి ప్రవేశానికి ఆస్కారం ఉండదు. స్నేహ బంధం దూరమవకుండానూ.. ఉంటుంది. తమ మధ్య ఏర్పడిన సమస్యచాలా చిన్నదే అనుకొని, దాన్ని దాటే మార్గాన్ని చూసుకుని స్నేహాన్ని నిలబెట్టుకోవాలి.

**అపోహ...** స్నేహంలో మంచి, చెడు అంటూ ఉండదని భావించకూడదు. కొందరి స్నేహంగా ఉంటూనే ఎదుటివారి వద్ద మనల్ని తక్కువచేసి హేళనగా మాట్లాడతారు. ఇటువంటి ఆరిని స్నేహితులుగా భావిస్తే అది అపోహే అవుతుంది. నిజమైన స్నేహితులు తమ తోటివారిని ఏ సందర్భంలోనైనా గౌరవిస్తారు. ఎదుటివారు తక్కువచేసినా ఒప్పుకోరు. అటువంటివారిది నిజమైన స్నేహంగా భావిస్తే మంచి స్నేహతులను పొందొచ్చు. అలాగే ఒకరి నుంచి మరొకరు మంచి విషయాలను నేర్చుకోవడానికి ప్రయత్నిస్తే స్నేహితులు పరస్పరం స్ఫూర్తి ప్రధాతలవుతారు. ఆ స్నేహం అందరికీ ఆదర్శమవుతుంది. ❑

# తాడాట.. ఆడేద్దామా ?

**తాడు అనగానే స్కిప్పింగ్ గుర్తొచ్చింది కదా!** కానీ కాదు.. జిమ్‌లోనో..ఆటగాళ్ల పరిచయ వీడియోల్లో రెండు చేతుల్లో రెండు తాళ్లు పట్టుకొని అలల్లా పైకీ, కిందకీ అంటుంటారు గమనించారా? దాన్ని బాటిల్ రోప్ అంటారు. ఈ వ్యాయామం మనకీ చాలా మంచిది.



**సులువుగా అనిపిస్తోంది కదా..** కానీ కొన్ని సెకన్లకే చెమటలు పట్టించేస్తుంది. శరీరమంతటికీ మంచి వ్యాయామం కాబట్టి.. కొత్తగా ప్రారంభించే వాళ్లకీ ఇది చాలా అనువు అంటారు. నిపుణులు చేతులతో వేగంగా చేస్తుంటాం కదా.. కొద్ది సమయంలోనే ఎక్కు కెలోరీలు కరిగేలా చేస్తుందట. వేగంగా బరువు తగ్గాలనుకునే వారికి ఇది ఉత్తమ ఎంపిక. దీనితో శరీర పైభాగం వేగంగా కదులుతుంది. గుండెకు రక్తప్రసరణ సాఫీగా జరిగేలా చేస్తుంది. పొట్ట దగ్గర పేరుకొన్న కొవ్వు త్వరగా తగ్గాలన్నా. శరీరానికి తీరైన ఆకృతి కావాలన్నా దీన్ని ఎంచుకోవచ్చు. ఈ ఒక్కదానితో పూర్తి శరీరానిక వ్యాయామం అయిపోతుంది. భుజాలు, నడుము, చేతులు, కాళ్లను దృఢంగా చేస్తుంది. అయితే త్వరగా అలసిపోతాం. కొంత సమయం పెట్టుకొని అలసట వస్తున్నా పూర్తి చేయడానికి ప్రయత్నించేయండి ఇదో అలవాటుగా మారితే మనసుపైనా సానుకూల ప్రభావం చూపెడుతుంది. దీన్ని మానసిక దృఢత్వానికి పరీక్షగా చెబుతారు శిక్షకులు. ఇక్కడ సరిగా పూర్తి చేయగలిగితే అదే తీరు ఇతర వాటిపై కొనసాగుతుందన్నమాట. అలా మానసిక ఆరోగ్యానికీ మేలు జరుగుతుంది. ❑



**తీపితిను.. తియ్యగా మాట్లాడు !**

సంక్రాంతి వస్తుందంటే ఓ నెల రోజుల ముందే పల్లెల్లో హడావుడి మొదలయ్యేది. వారం ముందు నుంచే.. అరిసెలు, పాకుండలు, జంతికలు వండే వారు. ఈ పండగని మనమే కాదు దేశవ్యాప్తంగా అందరూ చేసుకొంటారు. మరి వాళ్లేం వండుకుంటారో తెలుసుకుందాం..

# తీపితో శుభాకాంక్షలు ..



**మహారాష్ట్రలో.** నువ్వులు, బెల్లంతో చేసిన లడ్డూలు ఒకరికొకరు తినిపించుకుంటారు. తీపి తిను.. తియ్యగా మాట్లాడు అని శుభాకాంక్షలు చెప్పుకొంటారు.

**అసోంలో..** బియ్యప్పిండితో అట్లు పోసి అందులో బెల్లం, వేయించిన నల్ల నువ్వులని ఉంచిన తిల్ పిటాలు తయారు చేస్తారు. ఇక కొబ్బరి లడ్లు, మరమరాల లడ్లు కూడా ఈ పండగ ప్రత్యేకమే.

**గుజరాత్‌లో:** ఈ పండక్కి 'ఉందియు' అనే వంటకాన్ని ప్రత్యేకంగా చేస్తారు. ఈ కాలంలో దొరికే బీన్స్, వంకాయలు, చిలగడదుంపలు, ఆలుగడ్డలు ఇలా అన్ని రకాల కాయగూరల్నీ కొత్త మట్టికుండలో వండుతారు. ఈ కూరని పూరీతో కలిపి తింటారు. మినప్పిండి, సెనగపిండి కలిపి చోలాఫలీ అనే చిప్స్‌ని కూడా ఇష్టంగా చేసుకుంటారు.

**బిహార్‌లో:** ఈ పండక్కి, మరమరాలు, బెల్లంతో చేసిన లడ్డూలు, చిక్కీలు చేసుకుంటారు. వీటిని లాయ్ పట్టీలంటారు. పల్లీపట్టీలు కూడా ఇష్టంగా తింటారు.

**బంగాల్‌లో:** ఈత బెల్లంతో పాయసాన్ని ప్రత్యేకంగా చేసుకుంటారు. దీనిని నోలెన్ గుర్ పాయస్ అంటారు. చిక్కని పాలు.. బెల్లం కలిసిన రుచితో నోలెన్ గుర్ పాయస్ అద్భుతంగా ఉంటుంది. ❑

ఆధ్యాత్మికం

# భగవదర్పితం

**ఈశ్వరార్పితం నేచ్ఛయా కృతం చిత్త శోధకం ముక్తి సాధకం**

తన కోరికతో సంబంధం లేకుండా కర్మలన్నీ భగవంతుడికి అర్పించడం ముక్తిని సాధించడానికి మార్గం అవుతుందంటారు రమణులు. కర్మ వలన దుఃఖం కలుగుతుందనే భావన పోవాలంటే ఫలితాన్ని అపేక్షించకుండా కర్మను ఆచరించాలి. కర్మలను ప్రసాదంగా స్వీకరిస్తే దుఃఖం అనుభవించే సమస్యే రాదు. దుఃఖం లేకపోవడమే మోక్షప్రాప్తి. కర్మను దైవానికి అర్పితం చేసినప్పుడు ఆ కర్మలకు తగిన ఫలాలను ఇచ్చే విషయంలో ఆయనే జాగ్రత్తపడతాడు. యమునోత్రి వద్ద యమునాదేవి గుడి సమీపంలో యాత్రికలు బియ్యాన్ని వస్త్రంలో మూటకట్టి వేడినీళ్లలో ముంచి ఉడికిస్తారు. అలా వండిన అన్నాన్ని అమ్మవారికి నైవేద్యం పెట్టి యాత్రను వెళ్తారు. పక్షం తర్వాత తిరిగొచ్చి ఆ ప్రసాదాన్ని బంధుమిత్రులకు పంచిపెడతారు. అన్నం వండిన కొన్ని గంటల తర్వాత దాన్ని ముట్టుకోని ఆచారపరాయణులు కూడా భక్తి వల్ల యమునోత్రి నుంచి తెచ్చిన ఆ ప్రసాదాన్ని ఆనందంగా స్వీకరిస్తారు. ఇలా భావించడం వల్ల కర్మలూ, ఫలితాలూ కూడా భతవదార్పితమై మనల్నిక బాధించవు. ఎవరైతే కర్మఫలాలను భగవత్ప్రసాదాలుగా చూడగలరో వారు కర్మలు, వాటి ఫలాలపై సరైన దృక్పథాన్ని అలవరచుకుంటారు. కర్మల పట్ల మమకారం గానీ, వాటి ఫలాల మీద ఇష్టాయిష్టాలు గానీ ఉండవు. ప్రసాదం తనకు ఇష్టమా కాదా, నాణ్యమైందేనా, రుచిగా ఉంటుందా అని విచారించం కదా! కర్మలకు తగిన ఫలాన్నిచ్చే బాధ్యత భగవంతుడిది ఐనప్పుడు వాటి గురించి బాధ పడటం రైల్లో ప్రయాణిస్తూ కూరల గంపను తలపై మోసిన చందమే భక్తిలేని కర్మ బంధ హేతువవుతుంది. కర్మయోగానికి జ్ఞానాన్ని జోడిస్తే మోక్షం ప్రాప్తిస్తుంది ఇదే రమణ మార్గం. ❑



# బ్యాటింగ్ మెరుపుల వెనుక ఈ ముగ్గురి కృషి

## సపోర్టింగ్ స్టాఫ్‌ను అభిమానులకు పరిచయం చేసిన కోహ్లి

**న్యూఢిల్లీ:** మైదానంలో నిప్పులు చేరిగే బంతులను టీమిండియా బ్యాటర్లు అలవోకగా బౌండరీలు దాటించడం వెనుక సపోర్టింగ్ స్టాఫ్ కృషి చాలా ఉందని విరాట్ కోహ్లి పేర్కొన్నాడు. నిన్న శ్రీలంకతో 3వ వన్డే ముగిసిన తర్వాత బిసిసిఐ టివిలో శుభ్‌మన్ గిల్‌తో కలిసి విరాట్ మాట్లాడాడు. ఈ సందర్భంగా వారిద్దరు భారత జట్టు త్రోడౌన్ నిపుణులైన డి.రాఘవేంద్ర, నువాన్ సెనెవిరత్నే, దయానంద గరానీని అభిమానులకు పరిచయం చేశారు. ఈ సందర్భంగా కోహ్లి మాట్లాడుతూ ఈ ముగ్గురు నాకు ప్రతిసారి ప్రపంచస్థాయి శిక్షణను అందిస్తారు.

మరే బౌలర్‌కు సాధ్యం కాని రీతిలో వారు నెట్స్‌లో గంటకు 145, 150 కిలోమీటర్ల వేగంతో బంతులు విసిరి మమ్మల్ని సవాలు చేస్తారు. వారు ఎప్పుడూ మమ్మల్ని ఔట్ చేయడానికి ప్రయత్నిస్తూ మా ప్రతిభను పరీక్షిస్తారు. ఆ సమయంలో అది మాకు కఠినంగా అనిపిస్తుంది. నేను ఇటువంటి ప్రాక్టీస్ లేకుండా క్రికెటర్‌గా కెరీర్ ప్రారంభించినప్పటికీ ఇప్పటికీ చాలా తేడా ఉందని నిజాయితీగా చెబుతున్నాను. దీనిలో చాలా క్రెడిట్ వీరికే దక్కుతుంది. మీరు వీరి పేర్లు, ముఖాలు గుర్తుపెట్టుకోండి. మా విజయాల వెనుక వీరి శ్రమ ఎప్పుడూ దాగి ఉంటుంది అని వివరించారు. శుభ్‌మన్ గిల్ మాట్లాడుతూ ఈ ముగ్గురు సమష్టిగా 1200 నుంచి 1500 వికెట్లు తీసుకుని ఉంటారు. మ్యాచ్‌లో ఎదురయ్యే అన్ని రకాల పరిస్థితులను తట్టుకునేలా మమ్మల్ని సంసిద్ధులను చేస్తారు అని వెల్లడించాడు.

క్రికెట్‌లో బ్యాటింగ్ సాధనకు ఉపయోగించే పరికరాన్ని సైడ్ ఆర్మ్ అంటారు. ఇది పొడవుగా ఉండే ఒక గరిటె వంటటి పరికరం. దీని ముందు భాగంలో బంతిని అమర్చి ఒక వ్యక్తి వేగంగా విసురుతాడు. బ్యాటర్లు దీని సాయంతో వైవిధ్యమైన బంతులను సాధన చేస్తుంటారు. డి.రాఘవేంద్ర రఘుగా భారత జట్టు అభిమానులకు పరిచయం ఉన్న వ్యక్తి. ఇతడిది ఉత్తర కర్ణాటకలోని కుముత ప్రాంతం. 1990లో క్రికెట్‌లో అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి ముంబయి వచ్చాడు. ఆటలో రాణించకపోవడంతో తిరిగి బెంగళూరు వెళిపోయాడు. అక్కడ నేషనల్ క్రికెట్ అకాడమీలో కోచ్‌లు, ఆటగాళ్లకు సహాయకుడిగాపనిచేశాడు. రఘు సైడ్‌ఆర్మ్‌త్రోలు బ్యాటర్లను విపరీతంగా ఆకట్టుకొన్నాయి. సచిన్ , ధోని వంటివారు తమ ట్రైనింగ్ సెషన్లకు రఘును తీసుకెళ్లడానికి ఇష్టపడేవారు. ఇక తన బ్యాటింగ్‌పై రఘు ప్రభావాన్ని కోహ్లి తాజాగా వివరించాడు. పశ్చిమ బెంగాల్‌లోని తూర్పు మిడ్నాపూర్ జిల్లాలోని ఓ గ్రామం నుంచి దయానంద వచ్చాడు. కోల్‌కతా సివిక్ పోలీస్ వాలంటీర్‌గా పనిచేశాడు. ఇతడు మీడియం పేస్ బౌలర్. ఆ తర్వాత త్రోడౌన్ కోర్సు పూర్తి చేశాడు. అనంతరం ఆంధ్రా రంజీ టీమ్‌తో కలిసి పనిచేశాడు. 2020లో పంజాబ్ జట్టు త్రోడౌన్ నిపుణుడిగా కెరీర్‌ను ప్రారంభించాడు. రఘుకు కొవిడ్ పాజిటివ్ రావడంతో తొలిసారి టీమిండియా వెంట ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లాడు. ఆనటటి నుంచి జట్టుతో కొనసాగుతున్నాడు. 42 ఏళ్ల నువాన్ 2018కు ముందు దాదాపు పదేళ్లపాటు శ్రీలంక జట్టు ఫీల్డింగ్ కోచ్‌గా పనిచేశాడు. 2018లో పాకిస్తాన్ లెఫ్టార్మ్ సీమర్లైన మహమ్మద్ అమీర్, జునైద్ ఖాన్‌లను ఎదుర్కొనేందుకు భారత్ జట్టు నువాన్ త్రోడౌన్ సేవలను కోరింది. నాటి నుంచి అతడు జట్టుతోనే కొనసాగుతున్నాడు.

# వచ్చే యేడాది కూడా లేనట్లే?

## పంత్ హెల్త్ విషయంలో షాకింగ్ అప్‌డేట్!



**ముంబయి:** కొత్త యేడాదికి ఇంటికెళుతూ ఘోర రోడ్డు ప్రమాదానికి గుర్రైన టీమిండియా స్టార్ వికెట్ కీపర్ రిషబ్ పంత్ ఆరోగ్యం గురించి షాకింగ్ వార్త తెలిసింది. ఈ ఏడాది ఐపిఎల్‌లో అతను ఆడటం లేదని ఇప్పటికే సౌరవ్‌గంగూలీ వెల్లడించాడు. అయితే తాజాగా ఇప్పుడు అందుతున్న సమాచారం ప్రకారం పంత్ కేవలం ఈ ఐపిఎల్ మాత్రమే కాదు. వన్డే వరల్డ్ కప్ కూడా మిస్ అవుతాడట. వచ్చే యేడాదిలో జరిగే టీ20 వరల్డ్ కప్ కూడా అతను ఆడబోడని తెలుస్తోంది. పంత్ కనీసం 18 నెలల పాటు క్రికెట్‌కు దూరం అవుతాడని కొందరు నిపుణులు చెపుతున్నారు. దీంతో అతను వచ్చే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ, ఐపిఎల్ మాత్రమే కాకుండా వన్డే వరల్డ్ ప్ కూడా ఆడలేడని తెలుస్తోంది. అంతేకాదు ఆ తర్వాత జరిగే సిరీసుల్లో కూడా పంత్ ఆడలేడు. వచ్చే ఏడాది జూన్ నెలలో జరిగే టి20 వరల్డ్ కప్‌లో కూడా పంత్ ఆడటం అనుమానమే. టెస్టుల్లో భారత్‌కు పంత్ చాలా కీలకమైన ఆటగాడు. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ చేరాలంటే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భారత్ ఖచ్చితంగా నెగ్గాలి. ఈ సిరీస్‌లో పంత్ లేని లోటు ఖచ్చితంగా కనిపిస్తుందని మాజీలు అంటున్నారు. పంత్ వికెట్ కీపర్ కాబట్టి అతను చేసే ప్రతి పనీ మోకాళ్లపైనే భారం చూపుతుంది. వికెట్ల వెనుక కూర్చోవాలన్నా పక్కలకు చటుక్కున దూకాలన్నా, మోకాళ్లు పర్‌ఫెక్ట్‌గా ఉండటం అవసరం. వాటికే శస్త్రచికిత్స జరగడం వల్ల తను కోలుకోవడానికి కొంచెం టైం పడుతుంది. అందుకని అతన్ని తొందరపెట్టడం కూడా కరెక్ట్ కాదు. కాబట్టి పంత్ కోలుకోవడానికి చాలా టైం పడుతుంది అని బిసిసిఐ వర్గాలు అంటున్నాయి. మరి పంత్ మళ్లీ జట్టుతో ఎప్పుడు కలుస్తాడో చూడాలి. పంత్ క్రికెట్‌కు దూరం అవడంతో ఐపిఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ మరో కొత్త కెప్టెన్ వేటలో పడిన సంగతి తెలిసిందే. కొత్త ఏడాదిలో తల్లికి సర్‌ప్రైజ్ ఇద్దామని వెళుతుండగా రూర్కీ సమీపంలో పంత్ కారుకు యాక్సిడెంట్‌అయిన సంగతి తెలిసిందే. స్థానికంగా ఉన్న ఆసుపత్రిలో అతనికిప్రాథమిక చికిత్స అందించిన అనంతరం డెహ్రాడూన్‌లోని మ్యాక్స్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ పంత్ కొంత కోలుకున్న తర్వాత అతన్ని ముంబైలోని అంబానీ ఆసుపత్రికి బిసిసిఐ తీసుకొచ్చింది. ఈ ఆసుపత్రిలోనే పంత్‌కు పలు శస్త్రచికిత్సలు జరిగినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా అతని మోకాళ్లకు రెండు ఆపరేషన్లు చేసినట్లు సమాచారం.



# స్టార్ క్రికెటర్ల కుమార్తెలపై వ్యాఖ్యలు చేసిన గుర్తుతెలియని వ్యక్తులపై ఎఫ్‌ఐఆర్ నమోదు

**న్యూఢిల్లీ:** భారత క్రికెట్ దిగ్గజం మహేంద్రసింగ్ ధోనీ కుమార్తె జీవా, స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లి కుమార్తె వామికపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన గుర్తు తెలియని వ్యక్తులపై ఢిల్లీ పోలీసులు ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు. జీవా, వామికలపై సోషల్ మీడియాలో దారుణ రీతిలో వ్యాఖ్యలు చేయడాన్ని ఢిల్లీ మహిళా కమిషన్ తీవ్రంగా పరిగణించింది. చర్యలు తీసుకోవాలంటూ ఢిల్లీ పోలీసులకు నోటీసులు పంపింది. దీనిపై ఢిల్లీ మహిళా కమిషన్ చైర్ పర్సన్ స్వాతి మలివాల్ స్పందించారు. తమ నోటీసుల తర్వాత ఢిల్లీ పోలీసులు ఈ కేసులో ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారని వెల్లడించారు. అతి త్వరలోనే నిందితులను అరెస్ట్ చేసి, జైలుకు పంపడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె ఎఫ్‌ఐఆర్ కాపీని కూడా ట్వీట్ చేశారు.

# హైదరాబాద్ చేరుకున్న న్యూజిలాండ్ క్రికెటర్లు




**ముంబయి:** టీమిండియా, న్యూజిలాండ్ జట్ల మధ్య హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలో తొలి వన్డే జరగనుంది. మ్యాచ్‌కు సంబంధించిన టికెట్లను హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆన్‌లైన్‌లో విక్రయిస్తోంది. ఆన్‌లైన్‌లో టికెట్స్ కొనుగోలు చేసిన వారు ఎల్‌బి స్టేడియం లేదా గచ్చిబౌలి స్టేడియంలలో ఫిజికల్ టికెట్లను తీసుకోవాల్సి ఉంటుంది. మరోవైపు తొలి వన్డే కోసం న్యూజిలాండ్ జట్టు హైదరాబాద్‌కు చేరుకుంది. శంషాబాద్ విమానాశ్రయంలో దిగిన కివీస్ జట్టుకు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులు, క్రికెట్ అభిమానులు ఘన స్వాగతం పలికారు. భారీ ఎస్కార్ట్ మధ్య ఎయిర్‌పోర్టు నుంచి హోటల్‌కు కివీస్ ప్లేయర్లు చేరుకున్నారు. ఈ సాయంత్రం 4 గంటల నుంచి ఉప్పల్ స్టేడియంలో న్యూజిలాండ్ జట్టు ప్రాక్టీస్ చేయనుంది. టీమిండియా ఆటగాళ్లు కాసేపట్లో హైదరాబాద్ చేరుకోనున్నారు.



# ఉప్పల్, వైజాగ్ స్టేడియంలలో త్వరలో అంతర్జాతీయ మ్యాచ్‌లు

**న్యూఢిల్లీ:** తెలుగు రాష్ట్రాల క్రికెట్ ప్రేమికులకు ఇక పండగే. హైదరాబాద్, విశాఖపట్నం వేదికలుగా త్వరలో అంతర్జాతీయ మ్యాచ్‌లు జరగనున్నాయి. గతేడాది ఉభయ తెలుగు రాష్ట్రాల్లో రెండు అంతర్జాతీయ మ్యాచ్‌లు జరగ్గా, రెండింటిలోనూ భారత్ జయకేతనం ఎగరేసింది. ఇప్పుడు మరోసారి మన దగ్గర అంతర్జాతీయ మ్యాచ్‌లు జరగనుండటంతో క్రికెట్ ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. భారత్, న్యూజిలాండ్ తొలి వన్డే మ్యాచ్ హైదరాబాద్‌లోనే జరగనుంది. ఈ నెల 18న ఉప్పల్ మైదానంలో ఈ మ్యాచ్‌ను నిర్వహిస్తారు. దీనికిగాను ఇప్పటికే రెండు జట్లు హైదరాబాద్ చేరుకున్నారు. న్యూజిలాండ్‌తో వన్డే, టి20 సిరీస్‌లు ముగిసిన అనంతరం టీమిండియా స్వదేశంలో ఆస్ట్రేలియాతో నాలుగు టెస్టులు ఆడనుంది. అనంతరం మూడు వన్డేల సిరీస్ జరుగుతుంది. ఈ సిరీస్‌లోని రెండో వన్డేకు వైజాగ్ ఆతిథ్యం ఇవ్వనుంది. మార్చి 19న ఈ మ్యాచ్ నిర్వహిస్తారు. గతేడాది భారత్, దక్షిణాఫ్రికా మధ్య ఐదు టి20ల సిరీస్ జరగ్గా మూడో టి20కి విశాఖ ఆతిథ్యం ఇచ్చింది. అప్పటికే ఈ సిరీస్‌లో భారత్ వరుసగా రెండు మ్యాచ్‌ల్లో ఓడి డీలాపడిన సమయంలో విశాఖలో విజయగర్జన చేసింది. 48 పరుగుల తేడాతో ప్రత్యర్థిని చిత్తుచేసి సత్తా చాటింది. ఇంకో మ్యాచ్ విషయానికొస్తే మూడు టి20ల సిరీస్‌లో భాగంగా భారత్, ఆస్ట్రేలియా మధ్య గతేడాది సెప్టెంబర్ 25న మూడో టి20 జరిగింది. హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో భారత్ ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించింది.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 16:** రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐసిఐసిఐ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి ట్విన్స్ కంపెనీల వంటి దిగ్గజ షేర్లు క్షీణించడంతో దేశీయ మార్కెట్లు సోమవారం నష్టాల్లో ముగిసాయి. ఉదయం సానుకూలంగానే ట్రేడింగ్ ప్రారంభించినప్పటికీ, మధ్యాహ్నం తర్వాత అమ్మకాల ఒత్తిడి పెరిగింది. చివరికి సెన్సెక్స్ 168.21 పాయింట్లు క్షీణించి 60,092.97 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 61.75 పాయింట్ల పెరిగి 17,894.85 పాయింట్ల వద్దస్థిరపడింది. మార్కెట్లు ముగిసే సమయానికి డాలర్‌తో మారకంలో రూపాయి విలువ రూ.81.57 వద్ద స్థిరపడింది. టెక్‌మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఇన్ఫోసిస్, విప్రో, టిసిఎస్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, బజాజ్ ఫైనాన్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటా మోటార్స్, సన్‌ఫార్మా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. యాక్సిస్ బ్యాంకు, ఎన్‌టిపిసి, హెచ్‌డిఎఫ్‌సి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, మహీంద్రాఅండ్‌మహీంద్రా, ఐసిఐసిఐ బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, మారుతీ సుజుకీ, హిందుస్థాన్ యూనిలీవర్, ఎల్‌అండ్‌టి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డిసెంబరుతో ముగిసిన త్రైమాసికంలో జస్ట్ దయల్ లాభాలు మూడింతలకుపైగా పెరగడంతో కంపెనీ షేరు 10శాతానికిపైగా పెరిగి రూ.58.55 వద్ద అప్పర్ సర్క్యూట్‌ని తాకింది. భారత్ బిల్ పేమెంట్ సంస్థ కిందవిద్యుత్తు, డిటిహెచ్, నీరు, గ్యాస్ తదితర బిల్లు చెల్లింపు సేవల్ని అందిస్తున్న భారత్ బిల్ పేమెంట్ ఆపరేటింగ్ యూనిట్‌ను నిర్వహించేందుకు పేటిఎం బ్యాంక్‌కు ఆర్‌బిఐ అనుమతి ఇచ్చింది. సోమవారం ఈ షేరు ధర 1.27శాతం క్షీణించి రూ.553గా నిలిచింది.




# ఈసారి బడ్జెట్ మధ్యతరగతి వారిదే: నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ, జనవరి 16:** కేంద్ర బడ్జెట్‌కు ముందు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ మధ్య తరగతి ప్రజలు ఎదుర్కొన్న ఒత్తిళ్లు తనకు తెలుసునని అన్నారు. అయితే అదే సమయంలో ప్రస్తుత ప్రభుత్వం మధ్య తరగతి ప్రజలపై ఎలాంటి కొత్త పన్ను విధించలేదని కూడా చెప్పారు. ఫిబ్రవరి 1న లోక్‌సభలో నిర్మలా సీతారామన్ 2023-24 సంవత్సరానికి కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ప్రభుత్వం ఆదాయపు పన్ను పరిమితిని పెంచి మధ్య తరగతి పన్ను చెల్లింపు దారులు, ఇతరులకు ఉపశమనం ఇస్తుందని చాలా మంది దేశ ప్రజలు భావిస్తున్నారు. తాను కూడా మధ్యతరగతికి చెందిన కుటుంబం నుంచి వచ్చానని, తాను కూడా ఆ ఒత్తిళ్లను అర్థం చేసుకోగలనని నిర్మాలా సీతారామన్ అన్నారు. మధ్యతరగతి ప్రజల విషయంలో ఇబ్బందులు తనకు తెలుసన్నారు. మోడీ ప్రభుత్వం కొత్తగా మధ్యతరగతి ప్రజలపై ఎలాంటి పన్నులు తీసుకురాలేదని ఆమె వ్యాఖ్యానించారు. అలాగే రూ.5లక్షల వరకు ఆదాయానికి పన్ను మినహాయింపు ఉంటుందని తెలిపారు. 27 నగరాల్లో మెట్రో రైలు నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయడం, జీవన సౌలభ్యాన్ని పెంపొందించేందుకు 100 స్మార్ట్ సిటీలను రూపొందించడం వంటి అనేక చర్యలను ప్రభుత్వం చేపట్టిందన్నారు. మధ్య తరగతి ప్రజలకు ప్రభుత్వం మరింత చేయూతనిస్తుందని ఆర్థిక మంత్రి హామీ ఇచ్చారు. ప్రస్తుతం దేశంలో ఈ కేటగిరీ కింద జనాభా పెరిగిందనిఅన్నారు. ఈ క్రమంలో వారి సమస్యలను తాను బాగా అర్థం చేసుకున్నానని నిర్మలా సీతారామన్ తెలిపారు. 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు ఇదే చివరి పూర్తి బడ్జెట్. దీని తర్వాత దేశంలిన అనేక రాష్ట్రాల్లో సార్వత్రిక ఎన్నికలు రానున్నాయి. అయితే ఇది మధ్యంతర బడ్జెట్ అవుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో ఎన్నికలకు ముందు ప్రభుత్వం ప్రజలకు మరిన్ని రాయితీలు ఇవ్వాలని భావిస్తున్నారు. ఈ బడ్జెట్‌లో పన్ను శ్లాబ్‌లలో కూడా మార్పులు చేయనున్నట్లు రెవెన్యూ కార్యదర్శి తరుణ్ బజాజ్ సూచించారు.




# వాణిజ్యం

## షేర్‌చాట్ ఉద్యోగులకు ఉద్వాసన !

**ముంబై, జనవరి 16:** ప్రముఖ సోషల్ షేరింగ్ యాప్ షేర్‌చాట్ మాతృ సంస్థ మొహల్లా టెక్ భారీ సంఖ్యలో ఉద్యోగులకు ఉద్వాసన పలికింది. ఖర్చులుతగ్గించుకోవడంలో భాగంగా దాదాపు 600 మందిని తొలగించింది. ప్రస్తుతం కంపెనీలో దాదాపు 2,100 మంది పనిచేస్తుండగా, అందులో 20 శాతం మంది ఉద్యోగుల్ని తొలగించింది. గతంలో భారీ సంఖ్యలో ఉద్యోగుల్ని నియమించుకున్న నేపథ్యంలో ఇప్పుడు అధికంగా ఉన్న వారిని తొలగించినట్లు తెలిసింది. తొలగింపు విషయాన్ని ఆ కంపెనీ ఉద్యోగులకు ఇ-మెయిల్ ద్వారా తెలియచేసింది. ప్రభావితం కాని ఉద్యోగులకు కూడా సమాచారం చేరవేసింది. తొలగించిన ఉద్యోగులకు 2022 డిసెంబర్ వరకు నూరు శాతం వేరియబుల్ పేని చెల్లించనున్నట్లు కంపెనీ పేర్కొంది. అలాగే నోటీసు




పీరియడ్ ఉన్న కాలానికి పూర్తి వేతనం చెల్లించనున్నారు. పనిచేసిన కాలానికి గానూ యేడాదికి రెండు వారాలా చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించనున్నారు. 2023 జూన్ వరకు ఆరోగ్య బీమా సదుపాయం కొనసాగుతుందని కంపెనీ తెలిపింది. వాడుకోని సెవలును గరిష్టంగా 45 రోజుల వరకు ఎన్‌క్యాష్ చేసుకోవచ్చు. ఐఐటి పూర్వ విద్యార్థులైన సత్యదేవ, ఫరీద్ అషన్, భాను సింగ్ కలిసి 2015లో షేర్‌చాట్‌యాప్‌ను ప్రారంభించారు. ప్రాంతీయ భాషలో కంటెంట్‌ను అందించడంతో అనతి కాలంలోనే ఈ యాప్ ప్రజాదరణ పొందింది. టిక్‌టాక్ బ్యాన్ తర్వాత ఇదే కంపెనీ మోజ్ పేరిట ఓ విడియో షేరింగ్ యాప్‌ను కూడాతీసుకొచ్చింది. విడియో షేరింగ్, సోషల్ మీడియా విభాగంలో మరింత విస్తరిస్తున్న ఈ కంపెనీలో పెద్ద పెద్ద కంపెనీలు పెట్టుబడి పెట్టాయి. దీంతో షేర్‌చాట్ మాతృ సంస్థ భారీ సంఖ్యలో ఉద్యోగుల్ని నియమించుకుంది. ఫండింగ్ నెమ్మదించడంతో ఇప్పుడు అధికంగా ఉన్న ఉద్యోగుల్ని తొలగించే ప్రక్రియ చేపట్టిందని సంబంధిత వర్గాలు తెలిపాయి. గత డిసెంబర్‌లో కూడా ఇదే కంపెనీ జీత్ 11 ఫాంటసీ స్పోర్ట్స్ ప్లాట్‌ఫామ్‌ను మూసేసింది. అందులో 115 మంది ఉద్యోగులకు ఉద్వాసన పలికింది. నెల రోజులు తిరగకముందే షేర్ చాట్‌లో 20శాతం మందిని తొలగించింది.

# నిరాశపరచిన చమన్ మెటాలిక్స్ లిస్టింగ్




**ముంబై, జనవరి 16:** కొత్త వారం మార్కెట్లోకి కొత్త ఐపిఒ అరంగేట్రం చేసింది. ఇది ఇన్వెస్టర్లకు ఊహించని లాభాలను తెచ్చిపెట్టింది. దీంతో ఇన్వెస్టర్ల ఆనందానికి హద్దులు లేకుండా పోయింది. ఏకంగా 75 శాతం లాభం పొందడంతో మార్కెట్లో ఇప్పుడు ఈ ఐపిఒ గురించే చర్చ జరుగుతోంది. చమన్ మెటాలిక్స్ సోమవారం బ్యాంగ్ ఎంట్రీ ఇచ్చింది. ఊహించిన లాభాలతో ఇన్వెస్టర్లు పట్టలేని సంతోషం తో పొంగిపోతున్నారు. అయితే దీంతో కొద్ది సేపటికే దాని రేటు కొంతమేర పతనమైంది. ఐపిఒలో షేర్లను పొందిన ఇన్వెస్టర్లకు ఒక్కో షేరుపై రూ.30 వరకు లాభాన్ని అందించింది. అయితే ఇప్పటికే ఇన్వెస్టర్లు తమ పెట్టుబడిపై 70శాతం లాభంలోనే ఉన్నారు. చిన్న కంపెనీగా ప్రారంభమైన చమన్‌మెటాలిక్స్ లిమిటెడ్ కంపెనీ ఉక్కు రంగంలో వ్యాపారాన్ని నిర్వహిస్తోంది. ఉక్కు ఉత్పత్తిలో కంపెనీ వేగంగా అభివృద్ధి చెందుతోంది.

కొద్ది సేపటికే భారీలాభాలు ఆవిరయ్యాయి. షేర్ విలువ పతనమైంది. కంపెనీ షేర్ల లిస్టింగ్ సమయంలో రూ.68కి జాబితా చేయబడింది. అంటే చమన్ మెటాలిక్స్ మార్కెట్లోకి వచ్చిన వెంటనే 78శాతానికిపైగా లాభాలను అందించింది. దీంతో చాలా మంది రిటైల్ ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపారు.

# కార్ల ధరలు పెంచిన మారుతి

**న్యూఢిల్లీ, జనవరి 16:** భారతదేశపు అగ్రశ్రేణి కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకీ వినియోగదారులకు షాకిచ్చింది. తమ కార్ల ధరలను పెంచుతున్నట్లు సోమవారం ప్రకటించింది. ప్రతి కారుపై సగటున 1.1 శాతం పెంచుతున్నట్లు మారుతి సుజుకీ సోమవారం తెలిపింది. అన్ని మోడళ్ల కార్లకు ఇది వర్తిస్తుందని తెలిపింది. ధరల పెంపు సోమవారం నుంచే అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు. అధిక ద్రవ్యోల్బణం, పెరిగిన వ్యయం కారణంగా జనవరి నెలలో కార్ల ధరలను పెంచాల్సి ఉంటుందని మారుతి సుజుకీ గత నెలలో




తెలిపింది. ఈ క్రమంలో సోమవారం నుంచి అన్ని మోడళ్ల కార్ల ధరలను పెంచింది. ప్రస్తుతం భారత మార్కెట్‌లో బడ్జెట్ కార్ల విభాగంలో మారుతి ముందంజలో ఉంది. మధ్యస్థాయి ప్రీమియం కార్ల శ్రేణిలోనూ ఇతర సంస్థలకు మారుతి గట్టి పోటీనిస్తోంది. మారుతి కార్ల ధరలు పెరుగుదల మార్కెట్‌పై ప్రభావం చూపనుంది. మారుతి బాటలో ఇతర కంపెనీలు కూడా ధరలను పెంచే అవకాశం కనిపిస్తోంది.

# లార్జ్‌క్యాప్ స్టాక్స్‌కు టిప్లస్1 సెటిల్‌మెంట్: సెబి

**ముంబై, జనవరి 16:** అన్ని లార్జ్ క్యాప్, బ్లూచిప్ స్టాక్స్‌కు జనవరి 27 నుంచి టి ప్లస్1 సెటిల్‌మెంట్ విధానం అమలు కానుంది. ఇప్పటి వరకు కేవలం కొన్ని కంపెనీలే టి ప్లస్1 సెటిల్‌మెంట్‌కు మారడం విశేషం. టి ప్లస్1 సెటిల్‌మెంట్ విధానం వల్ల ఇన్వెస్టర్లు కొనుగోలు చేసిన షేర్లు మనుసటి ట్రేడింగ్ రోజే ఖాతాలో జమ అవుతాయి. విక్రయించిన షేర్లకు నగదు మొత్తం మరుసటి ట్రేడింగ్ రోజు జమ అవుతుంది. ఇప్పటి వరకు అమల్లో ఉన్న మాదిరి రెండు రోజుల పాటు వేచి చూడక్కర్లేదు. టి ప్లస్1 సెటిల్‌మెంట్ విధానానికి మళ్లుతున్నట్లు 2021 నవంబర్ 8న స్టాక్ ఎక్స్ఛేంజీలు, డిపాజిటరీలు, క్లియరింగ్ కార్పొరేషన్లు ప్రకటించడం విశేషం. అంతకుముందు సెప్టెంబర్ 7న సెబి దీనిపై ప్రకటన చేసింది. అతి తక్కువ మార్కెట్ విలువ ఉన్న వాటికి ముందుగా టి ప్లస్1 సెటిల్‌మెంట్ అమలు చేస్తున్నారు. ప్రతీ నెలా చివరి శుక్రవారం అతి తక్కువ మార్కెట్ విలువ కలిగివన 500 స్టాక్స్‌ను టి ప్లస్1 కిందకు మారుస్తున్నారు. 2002 ఏప్రిల్ 1న ఈక్విటీ మార్కెట్లలో టి ప్లస్ 3 విధానం స్థానంలో టి ప్లస్2 విధానం అమలోకి వచ్చింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.